


ఉమ్మడి జిల్లా నేతలపై బాబుకు ప్రత్యేక అభిమానం

ఐదేళ్లుగా సమష్టి పనితీరు, మహానాడు నిర్వహణే కారణం

ఐదుగురు ఎమ్మెల్యేలపై ప్రత్యేక దృష్టి

పరిశీలనలో ముందున్న రవికుమార్, స్వామి పేర్లు

టీడీపీ కూటమి ప్రభుత్వ మంత్రివర్గంలో జిల్లాకు అవకాశం లభిస్తుందా? లేదా? అసలు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తీసుకుంటారా? కొత్త జిల్లాల లెక్కన తీసుకుంటారా? ఈ రెండు అంశాలపై ప్రజల్లోనూ, ప్రధానంగా రాజకీయవర్గాల్లోనూ విస్తృత చర్చ ప్రారంభమైంది. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రాతిపదికన ఒక్కరికైనా అవకాశం దక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఈనెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు ఈనెల 18న జరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారంలో ఉంది. అందులో టీడీపీ చేరి కొన్ని పదవులు తీసుకోనుంది. తదనుగుణంగా రాష్ట్రమంత్రివర్గ కూర్పు ఉండనుంది. ఈ నేపథ్యంలో ఈనెల 12న చంద్రబాబుతో కలిసి రాష్ట్ర కేబినెట్ ప్రమాణ స్వీకారం ఉండకపోవచ్చని తెలుస్తోంది. అందుకు మరో తేదీని నిర్ణయించే అవకాశం ఉందని భావిస్తున్నారు.



మంత్రి పదవి దక్కేనా ?

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశంలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10చోట్ల టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన రెండు స్థానాల్లోనూ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. పైగా ఒంగోలు లోక్‌సభతోపాటు, బాపట్ల లోక్‌సభ స్థానం టీడీపీకి దక్కడంలో కూడా ఉమ్మడి జిల్లాలో ఆపార్టీకి లభించిన ఆధిక్యతలు ప్రధానంగా దోహదపడ్డాయి. వీటికితోడు గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ జిల్లాలో టీడీపీ నాయకత్వం సమష్టిగా పనిచేసింది. అనేక సందర్భాల్లో అందరూ ఒక మాటగా ముందడుగు వేయడం కూడా అధిష్ఠానంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. అనేక సందర్భాల్లో ఆ విషయాన్ని ఆపార్టీ అధినేత చంద్రబాబు పదేపదే ప్రస్తావించారు. క్లిష్టసమయంలో ఒంగోలులో మహానాడును దిగ్విజయం చేయడంలోనూ ఉమ్మడి జిల్లా నేతల కృషి అమోఘం.

కలిసి పనిచేశారు

యువగళం పాదయాత్ర సందర్భంలోనూ ఉమ్మడి జిల్లాలో టీడీపీ నాయకులు కలిసి సాగి దిగ్విజయం చేశారు. ఇక్కడి టీడీపీ నాయకుల పనితీరు చంద్రబాబులో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. అసెంబ్లీలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొండపి ఎమ్మెల్యే స్వామికి గుర్తింపు లభించింది. బాపట్ల జిల్లాలో పార్టీ బాధ్యతలను మోయడంతోపాటు కొత్త జిల్లాలో పార్టీని ముందుకు నడపడంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషిని బాబు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ పట్ల అంకితభావం, కార్యక్రమాల నిర్వహణలో కనిగిరిలో గెలుపొందిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డికి అటు చంద్రబాబు, ఇటు లోకేష్‌లు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో దామచర్ల జనార్దన్ చేసిన కృషిని గౌరవిస్తూ సముచితస్థానం కల్పించారు. వీటికితోడు వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను, ఆర్థికపరమైన నష్టాలను అధిగమించి పార్టీలో కొనసాగటంతోపాటు అందర్నీ సమన్వయం చేయడంలో గొట్టిపాటి రవికుమార్ పాత్రను అటు బాబు, ఇటు లోకేష్ గుర్తించి గౌరవించారు. ఈ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని మరికొన్ని స్థానాల అభ్యర్థుల ఎంపికకు చేయూతనివ్వడంతోపాటు ఆర్థికపరమైన అంశాలను సమకూర్చడంలో రవికుమార్ సముచిత పాత్ర పోషించారు. వీటన్నింటితోపాటు వైసీపీకి కంచుకోటగా భావిస్తున్న గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో ఈ పర్యాయం టీడీపీ అభ్యర్థులు సంచలన విజయం సాధించారు.

అవకాశం ఎవరికి దక్కేను!

జిల్లాలో ఒకరికి అవకాశం ఇచ్చినా అది ఎవరికి దక్కుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. కమ్మ సామాజికవర్గంలో గొట్టిపాటి రవికుమార్, దామచర్ల జనార్దన్, ఏలూరి సాంబశివరావు, ఎస్సీ సామాజికవర్గంలో స్వామి, రెడ్డి సామాజికవర్గంలో డాక్టర్ ఉగ్ర పేర్లు పరిశీలనకు రావచ్చని అంచనా. టీడీపీ అధిష్ఠానంలోని కొందరు ముఖ్య నాయకుల సమాచారం మేరకు ఈ ఐదు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో వివిధ కారణాలతో గొట్టిపాటి రవికుమార్, స్వామి పేర్లను ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఒకరికే అవకాశం ఇస్తే తొలి ప్రాధాన్యం కింద రవికుమార్, మలి ప్రాధాన్యం కింద స్వామి పేర్లను పరిశీలించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆకార్యక్రమానికి ప్రధానితోపాటు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు, నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు ఈనెల 18న కేంద్ర కేబినెట్ ప్రమాణ స్వీకారం చేయనుంది. అందులో టీడీపీ కూడా చేరితే తదనుగుణంగా రాష్ట్ర కేబినెట్ కూర్పు జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈనెల 12న చంద్రబాబుతో కలిసి రాష్ట్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసే అవకాశం కన్పించడం లేదు. కేంద్రమంత్రివర్గం ఏర్పాటు అనంతరం మరోరోజు రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని భావిస్తున్నారు.

కేంద్రంలో మాగుంటకు చాన్స్ లభించేనా?

ఢిల్లీలో బాబుతో ప్రత్యేక భేటీ

కేంద్రంలో మోదీ సారథ్యంలో ఏర్పడే ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ చేరనుంది. తదనుగుణంగా కేంద్ర మంత్రివర్గంలో పదవులు టీడీపీకి ఇవ్వబోతున్నారు. రాష్ట్రంలోని 16 మంది తెలుగుదేశం ఎంపీల్లో ఎవరికి అవకాశం వస్తుందనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. సీనియర్ పార్లమెంట్ సభ్యుడైన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి కూడా అవకాశం దక్కవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. శుక్రవారం ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును మాగుంట ప్రత్యేకంగా కలిసి మాట్లాడినట్లు కూడా తెలుస్తోంది. మాగుంట ఐదోసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కేంద్ర మంత్రివర్గంలో టీడీపీ నుంచి ముగ్గురు లేక నలుగురికి అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు. అందులో భాగంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి ఒకరికి చోటు ఖాయమంటున్నారు. ఈనేపథ్యంలో మాగుంట పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంలో ఇప్పటి వరకు చంద్రబాబు గుంభనంగా వ్యవహరిస్తున్నారు. ఆయన శుక్రవారం రాత్రి ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కానీ, శనివారం కానీ పార్టీలోని ముఖ్యులతో కేంద్ర మంత్రివర్గంలో చేరిక, మంత్రి పదవులు తీసుకునే అంశం, ఎవరికి అవకాశం కల్పించాలన్న విషయంపై అభిప్రాయాలు తెలుసుకోవచ్చని భావిస్తున్నారు. దీంతో మాగుంట కూడా తన వంతు ప్రయత్నాలను ప్రారంభించడమే కాక ఢిల్లీలో చంద్రబాబును కలిసినప్పుడు ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది.

ఒక్కరికైనా అవకాశం

ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో ఒక్కరికైనా మంత్రివర్గంలో అవకాశం కల్పించవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో సీఎం కాకుండా 25 మందితోనే మంత్రివర్గం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం టీడీపీ కూటమిలోనే జనసేన, బీజేపీలకు కూడా కేబినెట్‌లో అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. పైగా జనసేన తరఫున పోటీచేసిన 21మంది గెలుపొంది ఉన్నారు. బీజేపీ తరఫున ఏడుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఆ రెండు పార్టీలకు మంత్రివర్గంలో సముచితస్థానం కల్పించాల్సిన అవసరం ఉంది. దీంతో మంత్రివర్గంలో టీడీపీకి లభించే స్థానాల సంఖ్య తగ్గిపోతుంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయాన్ని కూడా సాధించింది. చివరకు రాయలసీమలో అందునా జగన్ సొంత జిల్లా అయిన వైఎస్సార్ కడపలో కూడా టీడీపీ అభ్యర్థులు సంచలన విజయాలు సాధించారు. దీంతో మంత్రివర్గంలో టీడీపీ సంఖ్య తగ్గటంతోపాటు జిల్లాల వారీ పోటీ కూడా పెరుగుతుంది. మొత్తం పరిస్థితిని పరిశీలిస్తే కనీసం ఉమ్మడి జిల్లా కోటాలో ఒక్కరికైనా చాన్స్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఎన్నికలు ప్రశాంతం

రాష్ట్రంలోనే జిల్లాలో అత్యధిక శాతం ఓటింగ్

ముగిసిన ప్రవర్తనా నియమావళి

అందరికీ కృతజ్ఞతలు

కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కన ఎస్పీ సుమిత్

ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 7 : జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని స్పందన హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఈనెల 4వతేదీ కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయసహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా కౌంటింగ్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. స్వీప్ ద్వారా ఓటు హక్కుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కారణంగా రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో 88.52శాతం పోలింగ్ నమోదైందన్నారు. సీ విజిల్‌కు 1,157 ఫిర్యాదులు రాగా 97శాతం మేర పరిష్కరించామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో రూ.7.22 కోట్ల విలువైన నగదు, వివిధ వస్తువులను సీజ్ చేశామన్నారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగిసిందని చెప్పారు.

నిష్పక్షపాతంగా పని చేశాం : ఎస్పీ సుమిత్

పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ఎస్పీ గరుడ సుమిత్ అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పోలీసు శాఖలో హోంగార్డు నుంచి వివిధ స్థాయిల్లో అధికారుల వరకూ అందరూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

డ్వామా కార్యాలయం వద్ద ఫ్లెక్సీల కలకలం

పీడీ శీనారెడ్డికి స్వాగతం అంటూ వెటకారంగా ఏర్పాటు

వైసీపీ ప్రభుత్వంలో నేతల కన్నా ఆయనే ఎక్కువ పెత్తనం చేసినట్లు ఆరోపణలు

ఇటీవల కేంద్రానికి ఫిర్యాదు చేసిన ఈదర

తాజా వ్యవహారంపై చర్చ

ఒంగోలు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద పూర్వపు పీడీ శీనారెడ్డికి స్వాగతం అంటూ శుక్రవారం వెలిసిన ఫ్లెక్సీలు కలకలం రేపాయి. ఎన్నికల సమయంలో ఇక్కడి నుంచి ఆయన బదిలీ కాగా కోడ్ ఎత్తివేసిన మరుసటి రోజు రాత్రే పీడీగా బాధ్యతలు స్వీకరణకు వస్తున్న శీనారెడ్డికి స్వాగతం అంటూ వ్యంగ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. అందులోనూ శీనారెడ్డి (ప్రకాశం జిల్లా సజ్జల రామకృష్ణారెడ్డి) అంటూ పేర్కొనడం విశేషం. వైసీపీ ప్రభుత్వ కాలంలో దాదాపు నాలుగున్నరేళ్లు డ్వామా పీడీగా పనిచేసిన శీనారెడ్డి ఆపార్టీ ప్రజాప్రతినిధి కన్నా ఎక్కువగా వ్యవహరించారన్న ఆరోపణలు సర్వత్రా ఉన్నాయి. మద్దిపాడు మండలానికి చెందిన శీనారెడ్డి సహకార శాఖ ఉద్యోగి కాగా వైసీపీ అధికారంలోకి వచ్చాక డిప్యుటేషన్‌పై డ్వామా పీడీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో వైసీపీ కీలక నేత అయిన బాలినేని శ్రీనివాసరెడ్డికి అత్యంత సన్నిహితునిగా చెప్పుకొనే శీనారెడ్డి.. డ్వామా అధికారులు, ఉద్యోగులపై కర్ర పెత్తనం చేయడంతోపాటు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. అనతికాలంలో డ్వామాలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్ ఇటీవల కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ), కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదును సీవీసీ విచారణకు కూడా స్వీకరించింది.



డ్వామా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

వైసీపీ నేతగా వ్యవహరించినట్లు ఆరోపణలు

వైసీపీ ప్రభుత్వ కాలంలో శీనారెడ్డి అధికారిగానే కాక, ఆ పార్టీ క్రియాశీలక నేతగా వ్యవహరించారన్న ఆరోపణలు ఇటు అధికారులు, ఉద్యోగులు అటు వైసీపీ నేతల నుంచి కూడా వచ్చాయి. బాలినేని వంటి ముఖ్యనేతలను తప్ప ఇతర ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలను కూడా లెక్క చేయకుండా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. కాగా ఎన్నికల సమయంలో జిల్లాలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై టీడీపీ నేత దామచర్ల జనార్దన్ ఫిర్యాదు నేపథ్యంలో శీనారెడ్డి ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. అయితే తిరిగి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని, నేనే మళ్లీ పీడీగా జూన్ 6న వస్తానని పలువురు డ్వామా ఉద్యోగులతో తాను రిలీవ్ అయి వెళ్లేముందు శీనారెడ్డి అన్నారు. ఆయనకు సన్నిహితులుగా గుర్తింపు ఉన్న కొందరు ఉద్యోగులు పదేపదే ఆ ప్రస్తావన ఇతర ఉద్యోగుల వద్ద చేస్తూ వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం డ్వామా కార్యాలయం వద్ద శీనారెడ్డికి స్వాగతం పేరుతో ఫ్లెక్సీలు వెలియడం చర్చనీయాంశమైంది. వాటిని ఎవరు ఏర్పాటు చేశారన్నది బహిర్గతం కాలేదు. కానీ కొద్దిసేపటికే అన్ని ప్రాంతాల్లోని డ్వామా ఉద్యోగులకు సమాచారం చేరింది. సోషల్ మీడియాలోనూ వైరల్ అయ్యింది. వైసీపీ ఘోర పరాజయంపాలై టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో శీనారెడ్డి వ్యవహార శైలిపై అసంతృప్తితో ఉన్న వారు ఇలా వ్యంగ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉండవచ్చన్న చర్చ సాగుతోంది. అదలా ఉంచితే ఒక అధికారి పేరుతో ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు కావడాన్ని బట్టి చూస్తే వైసీపీ ప్రభుత్వ కాలంలో అధికారులు ఎంత బరితెగించి పనిచేశారన్నది స్పష్టమవుతోంది.

ఖరీఫ్‌కు సానుకూలం

ఈనెల తొలివారంలోనే 32.4 మి.మీ సగటు వర్షపాతం

సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు

పిడుగుపాటుకు చిలంకూరులో ఒకరు మృతి

ఒంగోలు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈఏడాది ఖరీఫ్ సీజన్‌కు సానుకూల వాతావరణం ఏర్పడింది. పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్నిచోట్ల దుక్కులు దున్ని తొలకరి పైర్లను వేస్తుండగా, తాజా వర్షాలతో రానున్న వారం రోజుల్లో ముఖ్యమైన ఖరీఫ్ పంటల సాగును కూడా ప్రారంభించనున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం లక్షా 76వేల హెక్టార్లు కాగా, తొలకరి పైర్లుగా భావించే సజ్జ, నువ్వు, పెసర వంటివి సుమారు 12వేల హెక్టార్లలో వేస్తారు. జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పైర్లతోపాటు పశుగ్రాస పంటలు మరో ఆరేడు వేల హెక్టార్లలో సాగు చేస్తారు. ఖరీఫ్‌లో కంది, పత్తి, వరి ముఖ్యమైన పంటలు కాగా జూన్ రెండో పక్షం నుంచి ఆగస్టు తొలిపక్షం వరకు కంది, పత్తి, ఆ తర్వాత వరిసాగు చేస్తారు. రోహిణికార్తె శుక్రవారంతో ముగిసి మృగశిర ప్రారంభమైంది. ఈనెల తొలివారంలో జిల్లాలో మంచి వర్షాలే పడ్డాయి. జూన్ సాధారణ వర్షపాతం 58.09 మి.మీ కాగా, తొలివారంలోనే సుమారు 32.40 మి.మీ వర్షపాతం నమోదైంది. గరిష్ఠంగా త్రిపురాంతకం మండలంలో 124.49 మి.మీ కురిసింది. పల్లలచెరువు మండలంలో 90.8, తర్లుబాడులో 96.20, హనుమంతునిపాడులో 78.60, కురిచేడులో 78.40, టంగుటూరులో 65.0, పీసీపల్లిలో 51.2, వైపాలెంలో 48.3, వెలిగండ్లలో 45.20 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇతర మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మృగశిర కార్తె వచ్చిన శుక్రవారం కూడా జిల్లాలో జల్లులు పడ్డాయి. తాజా వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకల్లోకి నీరుచేరింది. ఈనెల 22న ఏరువాక పౌర్ణమి కాగా అదే రోజు ఆరుద్రకార్తె కూడా రానుంది. దీంతో ఏరువాక పౌర్ణమి నుంచి విస్తారంగా పంటలు సాగుకానున్నాయి. ఇదిలా ఉండగా పొమూరు మండలం చిలంకూరులో పశువుల పాకపై పిడుగు పడి గంధం థామస్ (55)తోపాటు మూడు గేదెలు మృతిచెందాయి.



తర్లుపాడు మండలం సీతానాగులవరం వద్ద పొలాల్లో చేరిన వర్షపు నీరు



లోకేష్‌ను కలిసిన బీఎన్ విజయ్‌కుమార్



లోకేష్‌కు శుభాకాంక్షలు చెబుతున్న డాక్టర్ ఉగ్ర



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దామచర్ల సత్య

లోకేష్‌ను కలిసిన నేతలు

ఒంగోలు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యేలతోపాటు పలువురు నాయకులు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శుక్రవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో కలిశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చినందుకు లోకేష్‌ను అభినందిస్తూ బొకేను ఇచ్చారు. బీఎన్ వెంట ఆయన సోదరుడు బొమ్మాజీ అనిల్‌కుమార్ ఉన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను సన్మానించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య శుక్రవారం సాయంత్రం ఉండవల్లిలో లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సత్యను అభినందించారు. 'శభాష్. నీ నియోజకవర్గంలోనే కాదు.. మీరు బాధ్యులుగా ఉన్న ఉత్తరాంధ్రలోనూ మంచి ఫలితాలు వచ్చాయి' అంటూ ప్రశంసించారు.

కొండపి చరిత్రను తిరగరాసిన ఎమ్మెల్యే స్వామి !

వరుసగా మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్

నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించిన శాసనసభ్యుడిగానూ ఘనత



స్వామికి అభినందనలు తెలుపుతున్న సింగరాయకొండ మండల నాయకులు

సింగరాయకొండ, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల్లో కొండపి టీడీపీ ఎమ్మెల్యేగా డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి హ్యాట్రిక్ విజయాన్ని సాధించి సరికొత్త రికార్డును సృష్టించారు. నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు గెలుపొంది అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 1955లో కొండపి నియోజవర్గాన్ని ఏర్పాటుచేస్తే ఇప్పటి వరకూ 15సార్లు ఎన్నికలు నిర్వహించారు. ఇప్పటి వరకు ఎవరూ హ్యాట్రిక్ విజయాన్ని అందుకోలేదు. టీడీపీ ఆవిర్భావం తరువాత 1983 ఎన్నికల్లో కొండపి టీడీపీ అభ్యర్థిగా సింగరాయకొండకు చెందిన మోరబోయిన మాలకొండయ్య విజయం సాధించారు. ఆ తరువాత 1985 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మోరబోయిన మాలకొండయ్యపై, 1989 ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థి దివి శంకరయ్యపై కాంగ్రెస్ అభ్యర్థిగా గుండపనేని అచ్యుత్‌కుమార్ వరుసగా రెండు దఫాలు గెలుపొందారు. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా దామచర్ల ఆంజనేయులు కాంగ్రెస్ అభ్యర్థిగా మూడోసారి పోటీలో ఉన్న అచ్యుత్‌కుమార్‌పై విజయబావుట ఎగురవేశారు. 1999 ఎన్నికల్లో దామచర్ల ఆంజనేయులు కాంగ్రెస్ అభ్యర్థి పోతుల రామారావుపై గెలుపొందారు. దీంతో కొండపిలో వరుసగా రెండు సార్లు ఆంజనేయులు విజయకేతనం ఎగురవేశారు. 2004లో మూడోసారి కొండపి టీడీపీ అభ్యర్థిగా ఆంజనేయులు పోటీలో నిలవగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోతుల రామారావు విజయాన్ని అందుకున్నారు. 2009 ఎన్నికల నాటికి కొండపి ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారింది. ఈ ఎన్నికల్లో దామచర్ల కుటుంబ అండదండలతో టీడీపీ అభ్యర్థిగా తొలిసారి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కాంగ్రెస్ అభ్యర్థిగా గుర్రాల వెంకటశేషు తలపడగా శేషును విజయం వరించింది. ఆ తరువాత 2014, 2019, 2024 వరస ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా స్వామి ఎన్నికల బరిలో నిలిచి వైసీపీ అభ్యర్థులైన జూపూడి ప్రభాకర్‌రావును(2014), మాదాసి వెంకయ్య(2019)పై విజయఢంకా మోగించారు. 2024 ఆదిమూలపు సురేష్‌పై విజయబావుట ఎగురవేశారు. దీంతో కొండపి నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు గెలిచిన శాసనసభ్యుడిగా స్వామి సరికొత్త రికార్డును తనఖాతాలో వేసుకున్నారు.

ఆధిక్యతలో నెంబర్‌వన్

సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నియోజవర్గ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి 24,756 భారీ ఆధిక్యతను కట్టబెట్టారు. నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఈ మెజారిటీనే అత్యధిక మెజారిటీ. గతంలో 1994 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గుండపనేని అచ్యుత్‌కుమార్‌పై టీడీపీ అభ్యర్థిగా తలపడ్డ దామచర్ల ఆంజనేయులు 20,955 ఓట్ల భారీ ఆధిక్యతతో గెలుపొందారు. ఇప్పటి ఫలితాల్లో 24,756 ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి ఆదిమూలపు సురేష్‌పై స్వామి తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. తద్వారా ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో కొండపి అత్యధిక మెజారిటీ సాధించిన వ్యక్తిగా మరో అరుదైన రికార్డును స్వామి సొంతం చేసుకున్నారు.

స్వామి విజయంలో రథసారథిగా సత్య

డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మూడుసార్లు శాసనసభ్యుడిగా గెలుపొందడంలో దామచర్ల కుటుంబం పాత్ర కీలకమైంది. ప్రభుత్వ వైద్యుడిగా పనిచేస్తున్న స్వామి దామచర్ల కుటుంబ అండదండలతో రాజకీయ రంగప్రవేశం చేశారు. 2009 ఎన్నికల్లో తొలిసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. ఆ తరువాత 2014, 2019, 2024 ఎన్నికల్లో వరసగా మూడుసార్లు గెలుపొందారు. ఆయన విజయంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, ఆయన తండ్రి, సీనియర్ నేత దామచర్ల పూర్ణచంద్రరావు ముఖ్య భూమిక పోషించారు. ఆర్థికంగా, అన్నివిధాలా వెన్నుదన్నుగా ఉంటూ ఆయన్ను ముందుకు నడిపారు. ప్రత్యేకించి ఈ ఎన్నికల్లో స్వామిని ఎలాగైనా ఓడించాలని ఆర్థికంగా బలవంతుడు, మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్‌ను వైసీపీ కొండపి బరిలో నిలిపింది. దీనిని ఛాలెంజ్‌గా తీసుకొన్న స్వామి, సత్య, పూర్ణచంద్రరావు కలిసికట్టుగా వ్యూహాత్మకంగా ఎన్నికల్లో ముందుకు సాగి ప్రత్యర్థిని చిత్తుచేశారు. ఈ విజయంలో దామచర్ల సత్య రథసారధి పాత్ర పోషించారు. పూర్ణచంద్రరావుకు నియోజకవర్గంలో అన్ని వర్గాలలో ఉన్న విస్తృత పరిచయాలతో వారితో మమేకమయ్యారు. తటస్థంగా ఉన్న కొంతమంది ప్రముఖులను, నాయకులను తన చొరవతో టీడీపీలోకి తీసుకురాడంలో సఫలీకృతులయ్యారు. దీనికి తోడు మాగుంట శ్రీనివాసులరెడ్డి టీడీపీ ఒంగోలు అభ్యర్థిగా పోటీచేయడం, జనసేన పొత్తు కూడా స్వామి భారీ మెజారిటీ సాధించడానికి దోహదం చేశాయి.

ఆరు మండలాల్లో స్వామికి ఆధిక్యం

సంఖ్య	మండలం	ఆధిక్యత(టీడీపీ)
1	సింగరాయకొండ	6332
2	టంగుటూరు	5161
3	జరుగుమల్లి	5059
4	కొండపి	4090
5	పొన్నలూరు	1933
6	మర్రిపూడి	1557
	పోస్టల్ బ్యాలెట్లు	624
	మొత్తం ఓట్లు	**24,756**

అవీ..ఇవీ..

కోడ్ ఉల్లంఘించిన ఉపాధ్యాయుడిపై ఆర్వో నివేదిక

కొండపి, జూన్ 7 : ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ప్రవర్తించిన పెదకండ్లగుంట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భువనగిరి సుబ్బయ్యశాస్త్రిపై గ్రామస్థులు గతంలో కలెక్టర్‌కు, ఆర్వోకు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరుతూ ఈనెల 5వ తేదీ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎ.కుమార్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సుబ్బయ్యశాస్త్రిపై నివేదిక పంపుతున్నామని శుక్రవారం సాయంత్రం ఆంధ్రజ్యోతికి ఆర్వో తెలిపారు. సుబ్బయ్యశాస్త్రి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడంపై అధికారులు చర్యలు తీసుకోలేదంటూ గ్రామస్థులు హైకోర్టులో కేసు కూడా వేశారు. ఆయన ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సింగరాయకొండలోని పార్టీ కార్యాలయంలో పాల్గొనడం, కొండపిలోని వైసీపీ కార్యాలయం ప్రారంభంలో పాల్గొనడం, ప్రచారంలో పాల్గొన్న విషయంపై గ్రామస్థులు చేసిన ఫిర్యాదులు, ఆక్షేపణలపై అదే సందర్భంలో పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి.

ఎమ్మెల్యే జనార్దన్‌కు వీసీ శుభాకాంక్షలు

ఒంగోలు(విద్య), జూన్ 7: ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన దామచర్ల జనార్దన్‌ను ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ మారెడ్డి అంజిరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనార్దన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ హరిబాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్, విజయభారతి బీఈడీ కళాశాల కరస్పాండెంట్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. కాగా ఎన్నికల్లో తెలుగుదేశం విజయాన్ని పురస్కరించుకొని యూనివర్శిటీ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. అధ్యాపకుడు ఎం.హర్షప్రీతమ్ దేవ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో వీసీ ఎం.అంజిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

జిల్లాలో 6.3 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 7: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి మంచి వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 6.3 మి.మీ వర్షపాతం నమోదైంది. టంగుటూరులో 65.0, తర్లుబాడులో 36.2, హనుమంతునిపాడులో 32.4, జరుగుమల్లిలో 22.8, వెలిగండ్లలో 20.0, పీసీపల్లిలో 17.2, ముండ్లమూరులో 14.2, సీఎస్‌పురంలో 10.2 మి.మీ వర్షం కురిసింది. మిగిలిన పలు మండలాల్లో ఒక మోస్తరు జల్లులు పడ్డాయి.

క్విస్‌లో అధ్యాపకులకు అవగాహన సదస్సు

ఒంగోలు(విద్య), జూన్ 7: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ విభాగాల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అనే అంశంపై అధ్యాపకులకు వారం రోజుల పాటు జరిగే అవగాహన సదస్సును కార్యక్రమం ప్రారంభించారు. క్విస్ కళాశాలలోని సీఎస్ఈ, ఐటీ, ఏఐడిపార్ట్‌మెంట్ అధ్యాపకులకు ఇతర కళాశాలల్లోని అధ్యాపకులకు హైబ్రిడ్ విభాగంలో శిక్షణ ఇచ్చారు. వరంగల్ నిట్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, వైస్‌చైర్మన్ డాక్టర్ ఎస్.గాయత్రి, ప్రిన్సిపాల్ వై.హనుమంతరావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

డీబీటీ ద్వారా ఉపకారవేతనం

ఒంగోలు(విద్య), జూన్ 7: జాతీయ ఉపకార వేతన పరీక్ష(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైన విద్యార్థులకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) పద్ధతిలో విద్యార్థి బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు జమ అవుతుందని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2019, 2020, 2021, 2022 సంవత్సరాల్లో ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికై ప్రస్తుతం 9నుంచి ఇంటర్ వరకు చదువుతూ పోర్టర్‌లో రెన్యువల్ చేసుకుని ఇంకా స్కాలర్‌షిప్ మొత్తాలు జమ కాని విద్యార్థులకు వారి మొబైల్ నెంబరును న్యూఢిల్లీలోని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నుంచి మేసేజ్‌లు పంపించారన్నారు. ఆ మేసేజ్‌లు పొందిన విద్యార్థులకు వెంటనే తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ సీడింగ్ చేయించుకొని డీబీటీ ద్వారా నగదు జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకపోతే నగదు జమ కాదని తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల హెచ్ఎంలు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు



కుమారి దంపతులను సన్మానిస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ

నాగులుప్పలపాడు, జూన్ 7: విధుల్లో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ నలమలపు అంజమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేసిన ఈవోఆర్డీ ఏవీవీ.కుమారికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కుమారి ఈవోఆర్డీగా అధికారులు, ప్రజలను, ప్రజాప్రతినిదులను సమన్వయం చేసుకొని గ్రామాలభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రజలకు మంచి చేసే ఉద్యోగులను చిరకాలం గుర్తించుకుంటారని చెప్పారు. అనంతరం కుమారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, డీటీ జయలక్ష్మి, నాయకులు నలమలపు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు నగరం, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెల్పర్ ఎలక్ట్రిషియన్, సీవింగ్ మిషన్ ఆపరేటర్ కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం న్యాక్ ట్రైనింగ్ సెంటర్, స్కిల్ హబ్ సెంటర్‌లో జరుగుతుందని తెలిపారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అంతకన్నా ఎక్కువ చదివిన వారు ఈ శిక్షణకు పొందేందుకు అర్హులని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ఈ నెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9652282636 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.


వ్యక్తిపై కేసు నమోదు

చీమకుర్తి, జూన్7 : పల్లామల్లి సచివాలయంలో వీఆర్వోగా పనిచేస్తున్న సతీష్‌ను శుక్రవారం దూషించి, కొట్టబోయినందుకు గ్రామానికి చెందిన ఎం.వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

చీమకుర్తి సొసైటీ ఛైర్మన్ రాజీనామా

చీమకుర్తి, జూన్7 : చీమకుర్తి విశాలపరపతి సహకారసంఘం ఛైర్మన్ పదవికి గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి రాజీనామా చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో వైసీపీ పరాజయం నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం



ఒరిగిన విద్యుత్‌స్తంభం, శిథిలమైన అడుగుభాగం

చీమకుర్తి, జూన్7 : చీమకుర్తి పట్టణంలోని పాతసినిమాహాల్ వెనుకవైపు ఉన్న వీధిలో ప్రమాదం పొంచి ఉంది. ఈ వీధిలో ఉన్న విద్యుత్‌స్తంభం అడుగుభాగం శిథిలస్థితికి చేరుకొని ఒకవైపునకు ఒరిగి పడిపోవటానికి సిద్ధంగా ఉంది. కరెంటు స్తంభాన్ని మార్చాలని ఈ ప్రాంతవాసులు పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందికి వినతిపత్రాలు అందించినా స్పందన కరవయిందని వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టి ప్రమాదం జరగకుండా నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

నేషనల్ అడ్వంచర్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలునగరం, జూన్ 7: సాహస కార్యక్రమాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారి నుంచి టెన్జింగ్ నార్కే నేషనల్ అడ్వంచర్ అవార్డులకు జిల్లాలోని యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి శ్రీమన్నారయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. భారత యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ ఈ దరఖాస్తులను 2023 సంవత్సరానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలలో సాహస కార్యక్రమాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారు ఈ దరఖాస్తులను పంపుకోవాలన్నారు. ఈ అవార్డును ప్రతి ఏటా ఆగస్టు 29న రాష్ట్రపతి చేతుల మీదుగా బహూకరిస్తారని తెలిపారు. అవార్డు గ్రహీతలకు టెన్జింగ్ నార్కే కాంశ్య విగ్రహంతో పాటు ప్రశంశాపత్రం, రూ.15లక్షల నగదు బహుమతి ని అందజేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తులను ఈనెల 14వ తేదీలోగా పంపుకోవాలని కోరారు. తాము చేసిన సాహస కార్యక్రమాల వివరాలతో హెచ్‌టీటీ.అవార్డ్స్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, నిర్దేశిత దరఖాస్తు ఫాం, తాము చేసిన సాహసకృత్యాల వివరాలతో ఈ నెల14వ తేదీలోగా దరఖాస్తును ఒంగోలులోని యువజనసంక్షేమశాఖ, స్టెప్ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 9182891095 సెల్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

శభాష్ సత్య..!

• ఉత్తరాంధ్ర ఫలితాలపై లోకేష్ అభినందన

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర (జోన్-1)ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం సాయంత్రం ఉండవల్లిలో లోకేష్‌ను సత్య కలవగా 'శభాష్.. నీ నియోజకవర్గంలోనే కాదు.. మీరు బాధ్యులుగా ఉన్న ఉత్తరాంధ్రలోనూ మంచి ఫలితాలు వచ్చాయి' అంటూ అభినందించారు. సందర్శకులతో బిజీగా ఉన్నప్పటికీ సత్యతో సుమారు 20 నిమిషాలకుపైగా సమావేశమై మాట్లాడారు. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు ఇన్‌చార్జిగా ఉన్న సత్య గత రెండున్నర సంవత్సరాల నుంచి ఆ ప్రాంతంలో విస్తృతంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని నాయకులను సమన్వయం చేయడంలో సఫలీకృతులయ్యారు. అభ్యర్థుల ఎంపిక నుంచి పోలింగ్ వరకు అనేక అంశాల్లో పాలుపంచుకున్నారు. ఆ ప్రాంతంలో 34 అసెంబ్లీ స్థానాలకు గాను 32 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. అలాగే తన సొంత నియోజకవర్గమైన కొండపిలో స్వామి భారీ విజయం సాధించడంలోనూ సత్య తనవంతు పాత్ర పోషించారు. ఈ అన్ని అంశాలకు సంబంధించి లోకేష్ సత్యతో మాట్లాడి తనకు కావాల్సిన సమాచారం కూడా తీసుకొని అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలానే విజయవంతగా ముందుకు సాగాలని, అందుకు పార్టీ పూర్తిగా సహకరిస్తుందని చెప్పినట్లు తెలిసింది.

ఎన్‌డీఏ సమావేశానికి మాగుంట హాజరు



చంద్రబాబు, ఇతర ఎంపీలతో మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 7: ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఎన్‌డీఏ సమావేశానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతో కలిసి ఒంగోలు లోక్‌సభసభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు అక్కడ రాష్ట్రంలోని పార్లమెంట్‌సభ్యులతో కలిసి మాగుంట ఫొటోలు దిగారు. అనంతరం చంద్రబాబుతో కలిసి ఎంపీలు అందరూ సమావేశానికి హాజరయ్యారు. కాగా ఎన్నికల్లో విజయం సాధించిన పార్లమెంట్ సభ్యులందరూ ఒకే చోటకు చేరి అభినందించుకున్నారు.

సోమరాజుపల్లి సమస్యలపై వినతి



డీఎల్పీవో పద్మకు సమస్యలు చెబుతున్న గ్రామస్థులు

సింగరాయకొండ, జూన్ 7 : మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీలో కొన్ని నెలల నుంచి వీధిదీపాలు వెలగడం లేదని, శానిటైజేష్‌ను పట్టించుకున్న దిక్కు లేదని, తాగునీరు సక్రమంగా ఇవ్వడం లేదని, సైడుకాలువలోని ఎక్కడ మురుగు అక్కడే ఉందని, రోడ్లు అధ్వానంగా ఉన్నా పంచాయతీ అధికారులుగాని, సర్పంచ్‌గాని పట్టించుకోవడం లేదని ఒంగోలు డీఎల్పీవో పద్మ ఎదుట గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం సాధారణ తనిఖీల్లో భాగంగా డీఎల్పీవో పద్మ సోమరాజుపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. సమాచారం తెలుసుకొన్న గ్రామస్థులు అక్కడికి చేరుకొని గ్రామ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె పంచాయతీ కార్యదర్శిని వివరణ అడగగా సర్పంచ్ తనయుడు జోక్యంతో పంచాయతీలో పనులు ఆగిపోయాయని తెలిపారు. ప్రతిపనికీ అడ్డుతగులుతున్నారని, ఏపని చేయలేకపోతున్నానని నిస్సహాయతను వెలిబుచ్చారు. అంతేకాకుండా అగౌరవంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డీఎల్పీవో మాట్లాడుతూ వెంటనే శానిటైజేషన్, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు



పొర్లుదండాలు పెడుతున్న రామక్రిష్ణ

సంతనూతలపాడు, జూన్ 7: ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించాలని మొక్కుకున్న నియోజకవర్గ టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షుడు మన్నం రామక్రిష్ణ శుక్రవారం మండలంలోని ఎనికపాడుగ్రామంలో గల సీతారాములగుడి, ఆంజనేయస్వామి, సీతాలాంబదేవాలయంలో పొర్లు దండాలతో మొక్కు తీర్చుకున్నాడు. అనంతరం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. తన అభిమాన పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరు ప్రాంతంలో భారీ వర్షం

టంగుటూరు, జూన్ 7 : టంగుటూరులో శుక్రవారం కూడా భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4గంటలకు ప్రారంభమైన వాన ఒకటిన్నర గంటల పాటు కొనసాగింది. కొంత సమయం ఆగిన వాన తిరిగి చిరుజల్లు ల రూపంలో రాత్రి 7.30 వరకు కూడా కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కూడా గురువారం లాగే 6సెంమీ లకు పైగా వర్షపాతం నమోదై ఉంటుందని అంచనా. నువ్వు సాగుకు సిద్ధపడిన రైతులకు వానలు అడ్డంకిగా మారాయి.

కొండపి ప్రాంతంలో ఓ మోస్తరు వర్షం

కొండపి: కొండపి ప్రాంతంలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం పొలాల్లో పైర్లు ఏమీ లేవు. ఉక్కపోతలతో ఉన్న వాతావరణం వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది. వర్షానికి పశువులకు పచ్చిగడ్డి దొరుకుతుందని రైతులు అంటున్నారు.

రేషన్ సరుకులు గోల్‌మాల్..!

పొన్నలూరు మండలంలో వెలుగులోకి.. • చౌటపాలెం డీలర్ సరుకును పట్టుకున్న పోలీసులు

మొన్నటివరకు ఎన్నికల విధుల్లో అధికారులు • ఇదే అదనుగా యథేచ్ఛగా దాటవేత • జిల్లా అధికారుల ఆదేశాలతో తనిఖీలు



కొండపిలోని బియ్యం ఇచ్చే వాహనం వద్ద పంపిణీని పరిశీలిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

కొండపి, జూన్ 7 : సందట్లో సడేమియాలా రేషన్ డీలర్లు సరకును గోల్‌మాల్ చేస్తున్నారు. మళ్లీ వైసీపీనే వస్తుందన్న ధీమాతో గత నెలతోపాటు ఈ నెలలో కూడా పేదలకు సరుకు ఇవ్వడం తగ్గించారు. ఎన్నికల ఫలితాలు తారుమారైనప్పటికీ కొందరు డీలర్లు ఇదే అదునుగా భావించి గుట్టుగా బియ్యాన్ని అమ్ముకుంటున్నారు. శుక్రవారం కొండపి నియోజకవర్గంలో ఈ అక్రమ వ్యవహారం బయట పడింది. వివరాల్లోకెళ్తే...

కొండపి నియోజకవర్గంలో ఈనెల రేషన్ సరుకులను డీలర్లు యథేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. రెండు నెలల నుంచి ఎన్నికల విధుల్లో రెవెన్యూ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తలమునకలై ఉన్నారు. ఈ వ్యవహారాన్ని పసిగట్టిన రేషన్ డీలర్లు సరుకులు సరఫరా చేసే వాహనాలు మరమ్మతులకు గురయ్యాయంటూ, కొంత సరుకును కార్డుదారులకు ఇచ్చి మిగతాది తమ వద్దే ఉంచుకున్నారు. సందట్లో సడేమియాలా ఆ సరుకును బ్లాక్ మార్కెట్‌కు తరలించే కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా ఈనెలలో నియోజకవర్గంలోని పలు మండలాల్లోని గ్రామాల్లో సరుకులను నెమ్మదిగా ఇస్తూ బియ్యాన్ని భారీగా బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధమయ్యారు. వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని, రేషన్ సరుకులు ఇవ్వకపోయినా ఏమీ కాదన్న ధీమాతో రేషన్ డీలర్లు వ్యవహరించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి యథేచ్ఛగా బియ్యాన్ని అమ్ముకుంటున్నా.. కౌంటింగ్ ఫలితాల అనంతరం గ్రామాల్లోని టీడీపీ నాయకులు అప్రమత్తమయ్యారు. గ్రామాల్లో సరుకుల పంపిణీ కార్యక్రమాలపై ఆరా తీయడం ప్రారంభించారు. ఈ విషయం జిల్లా అధికారులకు తెలియడంతో వారి సూచన మేరకు స్థానిక అధికారులు అప్రమత్తమై సరుకుల పంపిణీని పరిశీలిస్తున్నారు.

పలు షాపులు, వాహనం తనిఖీ...

తహసీల్దార్ శుక్రవారం మధ్యాహ్నం కొండపి-1 రేషన్ షాపునకు సంబంధించిన సరుకులు ఇచ్చే వాహనాన్ని, సరుకుల పంపిణీని తనిఖీ చేశారు. అదేవిధంగా ఇలవర, నెన్నూరుపాడు గ్రామాల్లో రేషన్ పంపిణీని ఆయన సిబ్బందితో పరిశీలించారు. రేషన్ సరుకులు ఇప్పటికీ పంపిణీ చేయని పలు గ్రామాల్లో వీఆర్వోలతో సరుకులు పంపిణీ చేయిస్తామని తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు.

65 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

పొన్నలూరు మండలంలోని పెదవెంకన్నపాలెం వద్ద అక్రమంగా వాహనంలో తరలిస్తున్న చౌటపాలెంలోని రేషన్ షాపునకు చెందిన 65 బస్తాల రేషన్ బియ్యాన్ని పొన్నలూరు ఎస్సై ఎం.రాజేష్ తన సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో అప్రమత్తమై పట్టుకున్నామని ఆయన తెలిపారు. బియ్యం చౌటపాలెం రేషన్ దుకాణానికి చెందినవన్నారు. ఈకేసులో కావలికి చెందిన వ్యాపారితోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆయన చెప్పారు.

రామతీర్థం-మర్రిచెట్లపాలెం రహదారి అధ్వానం

చిన్నపాటి వర్షానికే చెరువులా మారిన కర్నూల్‌రోడ్డు • వాహనదారులకు నరకప్రాయంగా మారిన రాష్ట్ర రహదారి



భారీ గోతుల్లో నిలిచిన వర్షపునీరు, బురదలో వాహనదారులు అవస్థలు, చెరువును తలపిస్తున్న రోడ్డు

చీమకుర్తి, జూన్7 : రాష్ట్రంలోనే అత్యంత రద్దీ రహదారుల్లో ఒంగోలు-కర్నూల్‌రోడ్ రహదారి ఒకటిగా ఉంది. రాష్ట్ర రహదారి అయిన ఈ రోడ్డులోని రామతీర్థం-మర్రిచెట్లపాలెం మధ్య ప్రయాణం వాహనదారులకు నరకప్రాయంగా మారింది. యల్లయ్యనగర్ సమీపాన రోడ్డు అధ్వానస్థితికి చేరుకుంది. గుంతలమయమై చిన్నపాటి వర్షానికే ఇక్కడ రోడ్డు చెరువును తలపిస్తుంది. ఈ రహదారి మరమ్మతుల గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్ల అసోసియేషన్ స్పందించి ఈప్రాంతంలో తాత్కాలిక మరమ్మతులను నిర్వహించారు. అయితే ఒకటి, రెండు సార్లు వర్షం కురియగానే పరిస్థితి యథాతథంగా మారింది. ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా గ్రానైట్ పరిశ్రమ విస్తరించి ఉంది. దీంతో ఈప్రాంతంలో భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండి రహదారి గుంతల మయమైంది. వర్షపునీరు ఈగుంతల్లో నిలిచి తటాకాన్ని తలపిస్తుంది. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు, ఆటోలో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దాడుల సంస్కృతి వైసీపీదే : టీడీపీ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 7: భౌతిక దాడులు, అరాచకాలు, అక్రమ కేసులు కక్ష సాధింపు చర్యలు ప్రారంభించిందే వైసీపీ అని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఒంగోలులో టీడీపీ హింసకు పాల్పడుతుందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ శ్రేణులను అనేకరకాలుగా ఇబ్బందులకు గురి చేసి, అన్యాయంగా కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కూడా భౌతిక దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. ఇవన్నీ వైసీపీ నేత బాలినేని దాచిపెట్టి అమాయకుడిలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అయితే ఒంగోలు నియోజకవర్గంలో బాలినేని చేసిన అరాచకాలు, ఆక్రమణలు, దందాలు, దౌర్జన్యాలు అన్నీ ప్రజలు గమనించారన్నారు. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా ఊహించని మెజారిటీని దామచర్ల జనార్దన్‌కు అందించి తగిన గుణపాఠం బాలినేనికి చెప్పినా ఇంకా బుద్ధి మారలేదన్నారు. ఇకనైనా అబద్ధాలు, టీడీపీపై నిందలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, బండారు మదన్, షేక్ కపిల్‌బాషా, కాకర్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో బీఎన్‌కు 11,580 ఓట్ల మెజారిటీ



ఉప్పుగుండూరులో కేక్ కట్ చేస్తున్న తెలుగు మహిళలు

నాగులుప్పలపాడు, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్‌కు నాగులుప్పలపాడు మండల ఓటర్లు ఊహించని విజయాన్ని అందించారు. బీఎన్ గెలుపులో నాగులుప్పలపాడు మండలం కీలకంగా మారింది. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో 74 పోలింగ్ కేంద్రాలలో 56,138 మంది ఓటర్లు ఉన్నారు. 82 శాతం పోలింగ్ నమోదు కాగా ఓట్ల లెక్కింపులో బీఎన్‌కు 30,385 మెజారిటీ రాగా, అందులో నాగులుప్పలపాడు మండలంలో 11,580 ఓట్ల మెజారిటీని ఇక్కడి ఓటర్లు అందించినట్లు ఎన్నికల అధికారులు నివేదిక ద్వారా తెలుస్తోంది. దీంతో మండలంలో పసుపు జెండా రెపరెపలాడింది. కాగా బీఎన్ భారీ విజయంతో తెలుగుదేశం, జనసేన, శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలను నిర్వహించారు. నాగులుప్పలపాడులో టీడీపీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓబన్నపాలెం సొసైటీ అధ్యక్షులు మారెళ్ళ కిరణ్ కుమార్, జనసేన నాయకులు పల్లపోతు సాయి, కొంజేటి ధనుష్ పాల్గొన్నారు. ఉప్పుగుండూరులో గ్రామ టీడీపీ అధ్యక్షులు కాట్రగడ్డ చంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగు మహిళలతో కలిసి విజయోత్సవాలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఐటీడీపీ మండలాధ్యక్షుడు బెల్లం వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు బాలిశెట్టి నాగేశ్వరరావు, మక్కెన రాంబాబు, బెల్లం నమ్మయ్య, గోగినేని గౌతమ్, గోగినేని శేషగిరి, మువ్వా సూరిబాబు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కూటమి శ్రేణులు విజయోత్సవాలు జరుపుకున్నారు.


ఎమ్మెల్యేను అభినందిస్తున్న జమ్ములపాలెం నాయకులు


స్వామికి బొకేలు అందజేస్తున్న వెన్నూరు యువకులు


స్వామిని సన్మానిస్తున్న ముప్పవరం నాయకులు

ఎమ్మెల్యే స్వామికి అభినందనల వెల్లువ

● తూర్పునాయుడుపాలెంలో టీడీపీ శ్రేణుల కోలాహలం

టంగుటూరు, జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామికి శుభాకాంక్షలు తెలిపేందుకు తూర్పునాయుడుపాలెంలోని ఆయన గృహం వద్ద కోలాహలం కొనసాగుతూనే ఉంది. శుక్రవారం ఎమ్మెల్యే గృహానికి వచ్చి ఆయన్ని అభినందించిన వారిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బెల్లం కోటయ్య, జమ్ములపాలెం టీడీపీ నాయకులు మక్కెన వెంకట్రావు, గుణ, రామారావు, అనంతవరంలో కసుకుర్తి భాస్కరరావు, కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప్పలపాటి రవీంద్రరాజు ఎమ్మెల్యేను అభినందించారు. అలాగే జమ్ములపాలెం టీడీపీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. కొన్ని దశాబ్దాల తరువాత జమ్ములపాలెంలో తొలిసారిగా టీడీపీ 260 ఓట్ల మెజార్టీ సాధించింది. ఇందుకు ఎమ్మెల్యే టీడీపీ నాయకులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, గ్రామాన్ని అభివృద్ధి పరుచుకుందామని సూచించారు.

కొండపి మండలం నుంచి..

కొండపి: హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొండపి మండలంలో భారీ మెజార్టీలు సాధించిన వెన్నూరు, ముప్పవరం గ్రామ యువకులు దాదాపు 40 మంది స్వామిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పార్టీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల నారాయణస్వామి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 20 మంది పార్టీ కార్యకర్తలు స్వామిని కలిశారు. ఈ కార్యక్రమంలో వెన్నూరు యువకులు రామారావు, సుబ్బారెడ్డి, ముప్పవరం యువకులు ఆముదాల పల్లి గంగాధర్, అంజయ్య, యల్లమంద, రాఘవ పాల్గొన్నారు.

ఎస్ఎన్‌పాడు నుంచి..

సంతనూతలపాడు: కొండపి ఎమ్మెల్యేగా మరోసారి ఎన్నికైన స్వామిని శుక్రవారం సంతనూతలపాడు టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, రాష్ట్ర సెక్రటరీ అడకాస్వాములు, ఆర్.సురేష్‌లు కలిశారు. ఈ సందర్భంగా పూలమాలవేసి సత్కరించారు.

జాళ్లపాలెంలో మొక్కులు తీర్చుకున్న సత్య


ప్రభపై మాట్లాడుతున్న సత్య

కొండపి, జూన్ 7 : ఎమ్మెల్యే స్వామి హ్యాట్రిక్ విజయం సాధిస్తే మండలంలోని జాళ్లపాలెం వీరబ్రహ్మేంద్రస్వామికి గ్రామస్థులు మొక్కుకబడిగా ప్రభకట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభపై నుంచి ఆయన మాట్లాడారు. పార్టీ గ్రామస్థులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం గుర్రపడియ గ్రామంలో గ్రామస్థులు నిర్వహించిన సమావేశంలో సత్య పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు సూరారెడ్డిపాలెం రామకృష్ణ, నేతి రవికుమార్, బెల్లం రామకృష్ణ, పెదకండ్లగుంట్ల మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో టీడీపీకి 5,341 ఓట్ల మెజారిటీ

మేదరమెట్ల , జూన్ 7 : మే 13న జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు గతంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీ వచ్చింది. కొరిశపాడు మండలంలో కొరిశపాడు, అనమనమూరు గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డికి మెజారిటీ వచ్చింది. మిగిలిన 13 పంచాయతీలలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు ఆధిక్యత లభించింది. ఎప్పుడూ లేని విధంగా మేదరమెట్లపై వైసీపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. అయినా మేదరమెట్లలో 843 ఓట్లు తెలుగుదేశం పార్టీకి అధిక్యత లభించింది. పమిడిపాడులో 1,154 ఓట్లు, రావినూతలలో 1,035, కుర్రవానిపాలెంలో 467, ద్రైవాలరావూరు 613, తిమ్మనపాలెంలో 335, రాచపూడిలో 310, బొల్లవరప్పాడులో 250, ఎర్రబాలెంలో 214, బొడ్డువానిపాలెంలో 156, ప్రాసంగులపాడులో 177, తమ్మవరంలో 41 ఓట్లు తెలుగుదేశం పార్టీ మెజార్టీ సాధించింది. వైసీపీకి గతంలో వచ్చిన 850 ఓట్ల మెజారిటీకి స్వల్ప తేడాలు ఉంటాయని భావించినా స్థానిక పరిస్థితుల కారణంగా అది 350 ఓట్లకు పరిమితం అయింది. అనమనమూరులో 62 ఓట్లు వైసీపీకి వచ్చాయి. మండలం మొత్తం తెలుగుదేశం పార్టీకి 5,341 ఓట్లు మెజారిటీ వచ్చింది. గత ఎన్నికలలో 2,850 మెజారిటీ రాగా ఈ సారి 5వేలకు పైగా రావడంతో మండలంలోని తెలుగుదేశం నాయకులు అందరూ సంబరాలలో మునిగిపోయారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే దామచర్ల


ఎమ్మెల్యే జనార్దన్‌కు అభినందనలు తెలియజేస్తున్న హోటల్స్ యజమానులు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 7: "ప్రజలు టీడీపీ కూటమికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలపై దృష్టించాలి" అని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ముఖ్యులతో దామచర్ల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ప్రగతిపై దృష్టి సారించాలని, గతంలో జరిగిన కొన్ని అనుభవాలపై పట్టింపులు, కక్ష సాధింపులు వదిలేసి, ప్రగతే లక్ష్యంగా పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టి, అక్రమంగా, అన్యాయంగా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన వైసీపీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని, టీడీపీ తరుపున ప్రజలే వారిని తిరస్కరించారన్నారు. ఎలాంటి రాగద్వేషాలకు తావు లేకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రగతి కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. తన గెలుపు కోసం కష్టపడి పనిచేసి, అహర్నిశలు కృషి చేసి, ఊహించని మెజారిటీ రావడంలో పార్టీ శ్రేణుల కష్టం తనకు తెలుసన్నారు. అందరికీ అన్ని వేళలా అండగా ఉంటానని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు చెప్పారు.

దామచర్లకు అభినందనల వెల్లువ

ఎమ్మెల్యేగా ఎన్నికైన దామచర్ల జనార్దన్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో ఎమ్మెల్యే జనార్దన్‌ను కలిసి అభినందనలు చెప్పారు. కార్యక్రమంలో వై. కొండయ్యనాయుడు, నారాయణ, పలువురు హోటల్స్ యజమానులు పాల్గొన్నారు. అలాగే ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో దామచర్లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు శరత్‌బాబు, నాయకులు శశికుమార్, సహాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏడుకొండలు, రాష్ట్ర మహిళా కన్వీనర్ మాధవి, పట్టణ అధ్యక్షులు మంజేష్, కార్యదర్శి షరీఫ్, కోటేశ్వరమ్మ, తోట శ్రీను, సునీల్, నాగరాజు, విజయ్. తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్యులు దామచర్లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు, కపిల్ బాషా, బండారు మదన్, పోలవరపు వెంకట్రామ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో సైకిల్ జోరు

టీడీపీ అభ్యర్థి స్వామికి 1,557 ఓట్ల ఆధిక్యం ● వైసీపీ ముఖ్యనేతల గ్రామాల్లోనూ మెజారిటీ

మద్దిపూడి, జూన్ 7 : మండలంలో టీడీపీ పట్టు నిరూపించుకుంది. శాసన సభ ఎన్నికల ఫలితాల్లో మద్దిపూడి మండల నాయకులు సత్తా చాటారు. గత నాలుగు ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా టీడీపీ తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో టీడీపీ అభ్యర్థి స్వామికి 1,557 ఓట్ల ఆధిక్యం లభించింది. మొత్తం 21 పంచాయతీలు ఉండగా, 14 చోట్ల టీడీపీ ఆధిక్యం ప్రదర్శించింది. వైసీపీ కేవలం 6 పంచాయతీల్లోనే మెజారిటీని నిలబెట్టుకుంది. కీలక వైసీపీ నేతల స్వగ్రామాల్లో సైతం టీడీపీ ఆధిక్యం సాధించింది. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి స్వగ్రామం గుళ్లసముద్రంలో టీడీపీ 345 ఓట్ల మెజారిటీని దక్కించుకుంది. జడ్పీటీసీ సభ్యుడు మాకినేని సుధా వెంకట్రావ్ స్వగ్రామం చిలంకూరులో టీడీపీ 46ఓట్ల ఆధిక్యాన్ని ప్రదర్శించింది. వైసీపీ మండల అధ్యక్షుడు దద్దాల మల్లికార్జున స్వగ్రామంలో టీడీపీకి 105 ఓట్ల మెజారిటీ వచ్చింది. మండల వైసీపీలో కీలక నేతగా గుర్తింపు పొందిన బోదా రమణారెడ్డి స్వగ్రామంలో టీడీపీ 66ఓట్ల మెజారిటీ సాధించడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. మండల కేంద్రమైన మద్దిపూడిలో సైతం టీడీపీ 70ఓట్ల ఆధిక్యతను సాధించింది. మండలంలో కీలక గ్రామమైన కెల్లంపల్లిలో 402 ఓట్ల మెజారిటీతో తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. టీడీపీ కంచుకోటగా ఉన్న రామాయపాలెంలో వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా 451 భారీ మెజారిటీని ఆపార్టీ నిలబెట్టుకుంది. వైసీపీ కంచుకోట రేగలగడ్డలో కేవలం 170ఓట్ల మెజారిటీకే వైసీపీ పరిమితమైంది. పన్నూరులో వైసీపీ మరోమారు తనపట్టు నిలబెట్టుకుంది. ఆపార్టీకి 160 ఓట్ల మెజారిటీ లభించింది. వైసీపీ భారీగా ఆశలు పెట్టుకున్న కాకర్ల పంచాయతీలో కేవలం 89ఓట్లు మాత్రమే మెజారిటీకే పరిమితం కాగా చిమటలో 166, ధర్మవరంలో 133 ఓట్లకే పరిమితం కావడంతో ఆపార్టీ అంచనాలు తలకిందులయ్యాయి. వల్లాయపాలెంలో 42ఓట్ల స్వల్ప ఆధిక్యతను వైసీపీ దక్కించుకుంది. వేమవరంలో టీడీపీ 172 ఓట్ల మెజారిటీని సాధించడం, గార్లపేటలో 72, రావెళ్ళవారిపాలెంలో 34 ఓట్ల మెజారిటీని పొందింది. వెంకటకృష్ణాపురంలో 114, తంగెళ్లలో 150, అయ్యప్పరాజుపాలెంలో 230 మెజారిటీని టీడీపీ దక్కించుకుంది. టీడీపీ, వైసీపీ భారీగా ఆశలు పెట్టుకున్న జువ్విగుంటలో ఇరుపార్టీలకు సమంగా ఓట్లు లభించడం విశేషం.

అంబరాన్నంటిన సంబరాలు

ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అపూర్వ విజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామ గ్రామాన టీడీపీ శ్రేణులు గులాములు చల్లుకుంటూ బాణసంచాకాలుస్తూ విజయోత్సవాలను జరుపుకున్నారు. మద్దిపూడిలో గౌడకాలనీ, బస్టాండ్, బజార్లలో మహిళలు, వృద్ధులు, పిల్లలుసైతం రోడ్లపైకి వచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీధులన్నీ పసుపుమయంగా మారాయి. ఇదిలా ఉండగా లక్షలాదిరూపాయలు బెట్టింగుల ద్వారా లబ్ధి పొందడంతో ఆపార్టీ బెట్టింగ్ రాయుళ్లలో సంబరాలు అంబరాన్ని అంటాయి. మొత్తం మీద సైకిల్ జోరుకు ఫ్యాన్ బేజారైంది. బెట్టింగ్ కాసిన పందెపురాయుళ్ళ నోళ్లు మూగబోయాయి. బెట్టింగ్‌ల్లో లక్షలాది రూపాయలు కోల్పోయిన కార్యకర్తలు డీలాపడ్డారు.


నగరంలో కురుస్తున్న వర్షం


రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

పిడుగుపాటుకు వ్యక్తి, 3 గేదెలు మృతి

పామూరు జూన్ 7: మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీవర్షం కురిసింది. ఈక్రమలో చిలంకూరు గ్రామంలో గంధం థామస్ (55) ఇంటి పక్కన పాకలో గేదెలను కట్టేస్తుండగా పిడుగు పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు పాకలో ఉన్న మూడు గేదెలు కూడా మృత్యువాత పడ్డాయి. థామస్‌ను కుటుంబసభ్యులు పామూరు వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఉక్కపోతల నుంచి ఉపశమనం


ఆకాశంలో కారుమబ్బులతో ఆహ్లాదంగా మారిన శివారుప్రాంతం

● నగరంలో మోస్తరు వాన

నెలన్నరపాటు మండుటెండలు..ఉక్కపోతలతో అల్లాడిన నగర ప్రజలకు ఉపశమనం లభించింది. శుక్రవారం ఒంగోలులో కొద్దిసేపు కురిసిన ఓ మోస్తరు వానకు ప్రజలు ఊపిరి పీల్చుకోగా, ఇటు నగర వీధులు తడిసి ముద్దయ్యాయి. అయితే డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కురిసిన వానకు మురుగునీరుతోడై రోడ్లపై ప్రవహించి మురుగు తటాకాలుగా మారాయి. దీంతో నగర ప్రజలకు కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికీ చల్లని వాతావరణంతో ఊరటచెందారు. ఇదిలా ఉండగా చాలా రోజుల తర్వాత కురిసిన వానకు ప్రజలు సేదతీరారు.

- ఒంగోలు (కార్పొరేషన్)

కుమార్తైను చూసేందుకు వెళుతూ మృత్యువాత

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి
తల్లి, చెల్లికి గాయాలు
మరో ఐదుగురికి కూడా...

కావలిరూరల్, జూన్ 7: కావలిలో ఉన్న కుమార్తెను చూసేందుకు బస్సులో బయలుదేరిన తండ్రి, తల్లి, చెల్లెలు మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో తండ్రి దుర్మరణం చెందగా తల్లి, చెల్లికి తీవ్ర గాయాలయ్యాయి. వీరితో పాటు మరో ఐదుగురు గాయపడ్డారు. రూరల్ పోలీసుల కథనం మేరకు.. ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామానికి చెందిన రజక సామాజిక వర్గానికి చెందిన తూంపాటి చెన్నయ్య(45) కుల వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 9నెలల క్రితం తన పెద్ద కుమార్తె గౌరీలక్ష్మిని కావలి పాతూరుకు చెందిన కుమార్‌తో వివాహం జరిపించారు. ఈ క్రమంలో చెన్నయ్య కావలిలోని తన పెద్ద కుమార్తెను చూసేందుకు గురువారం రాత్రి మార్కాపురం నుంచి చెన్నైకి వెళుతున్న గిద్దలూరు డిపోకు చెందిన ఏపీ 27 జెడ్ 0254 నెంబరు గల సూపర్ లగ్జరీ బస్సులో భార్య వెంకటలక్ష్మి, చిన్నకుమార్తె కోటేశ్వరి, మేనల్లుడు బాలకాశితో కలసి బయలుదేరారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మార్గమధ్యంలోని కావలి మండలం రుద్రకోట వద్ద కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటైనర్ లారీ సడన్‌గా ఆగడంతో దాని వెనుక వేగంగా వెళుతున్న బస్సు కంటైనర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముందు సీటులో కూర్చున్న చెన్నయ్య బస్సులో నుంచి కింద పడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య వెంకటలక్ష్మి, కుమార్తె కోటేశ్వరి, బస్సు డ్రైవర్ పెద్దపల్లి కిషోర్ బాబుతో పాటు మరో నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ కిషోర్‌బాబుకు తీవ్రగాయాలు కావడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. మరో 10 నిమిషాల్లో కుమార్తె వద్దకు చేరుకుంటామనుకునే సమయంలో దుర్మరణం చెందిన చెన్నయ్య మృతదేహాన్ని చూసిన భార్య, కుమారైల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. సమాచారం అందుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ కాటూరి శ్రీనివాసరావు చెన్నయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అద్దంకిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

అద్దంకిటౌన్, జూన్ 7: అద్దంకిలో మరో చోరీ వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం పట్టణంలోని పలు ఇళ్లలో దొంగతనం జరిగిన రోజే మరో ఇంటిలో దొంగతనం జరిగింది. అయితే ఆ కుటుంబ సభ్యులు ఊటి వెళ్లి తిరిగి వచ్చి చూడడంతో ఇంటిలో జరిగిన దొంగతనం వెలుగు చూసింది. అందిన వివరాల మేరకు అద్దంకి పట్టణంలోని ఆయిల్‌మిల్ రోడ్డులో నివాసం ఉండే బెల్లం రాజేష్‌బాబు తన కుటుంట సభ్యులతో కలిసి 15 రోజుల క్రితం ఊటి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఇంటిలో ఉంచిన రూ.2.25లక్షల నగదుతో పాటు వజ్రాలు, బంగారు ఆభరణాలు మొత్తం కలిపి 4 లక్షల రూపాయలు విలువైన ఆభరణాలు అపహరణకు గురయినట్లు గుర్తించారు. ఈ దొంగతనం కూడా రెండు రోజుల క్రితం పట్టణంలో జరిగిన రోజే జరిగి ఉంటుందని గుర్తించారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. రాజేష్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

కూటమి నేతల సంబరాలు

● కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి రావడంపై హర్షం ● బాణసంచా కాల్చి వేడుకలు



మార్కాపురంలో కూటమి నేతల విజయోత్సవ ర్యాలీ

మార్కాపురం రూరల్, జూన్ 7: మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో ఎన్‌డీఏ కూటమి పార్టీల కార్యకర్తలు శుక్రవారం ఉత్సాహంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎడ్లబండిని పార్టీ జెండాలతో అలంకరించి, గ్రామంలోని వీధులలో తీన్మార్ డప్పులతో హుషారుగా యువత విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయోత్సవ ర్యాలీతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో బీజేపీని కలుపుకొని రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించారన్నారు. మన రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందన్నారు. ప్రజలు ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ విజయోత్సవ ర్యాలీ

బేస్తవారపేట : గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ నుంచి ముత్తముల అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శుక్రవారం బేస్తవారపేటలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బేస్తవారపేట ప్రధాన రహదారి నుంచి ర్యాలీ నిర్వహించారు. బాణసంచాలు పేల్చుతూ, ప్రజలు భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూనూరు భూపాల్‌రెడ్డి, సోరెడ్డి మోహన్ రెడ్డి, దూదెకుల సైదులు, మూప్పూరి రాము, రోషన్‌బాబు, నరశింహయాదవ్, దూదెకుల ఆదాం, తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, బి.ప్రేమానందం, సత్యేలి కృష్ణ, బీసు అరుణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, అనిత పాల్గొన్నారు.



విజయోత్సాహంలో బీజేపీ, కూటమి నాయకులు

బీజేపీ విజయోత్సవాలు

గిద్దలూరు : మూడవ పర్యాయం ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో ఎన్‌డీఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి రానుండడంతో బీజేపీ నాయకులు గిద్దలూరులో విజయోత్సవాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టి ఆనందం పంచుకు న్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, జిల్లాశాఖ ఉపాధ్యక్షులు బీవీ.రామాంజనేయులు, ఎస్సీమోర్చ ఇన్‌చార్జ్ ఎం.పుల్లయ్య, నియోజకవర్గ కో-కన్వీనర్ గుమ్మా రాములు, మేథోకమిటీ సభ్యులు రెడ్డి మల్లారెడ్డి, బీజేపీ నాయకులు ముప్పూరి శ్రీనివాసులు, ఆలపాటి సాయి, పాల్గొన్నారు.



బేస్తవారపేటలో టీడీపీ నాయకుల విజయోత్సవ ర్యాలీ

అవీ..ఇవీ..

ప్రభుత్వ వైద్యశాల పరిశీలన



వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎస్ఎన్.మూర్తి

పెద్ద దోర్నాల, జూన్ 7:స్థానిక ప్రభుత్వ వైద్యశాలను జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి ఎస్ఎన్.మూర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశాలలోని వసతులు, అవసరమైన మందులు, రోగులకు అందించే వైద్యసేవలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సంజీవ్, అరుణ్, లావణ్య, కళాసంధ్య శ్రీనివాసరెడ్డి, ఆరోగ్యమిత్ర చంద్రశేఖర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రాచర్లలో మెజారిటీ వివరాలు

గిద్దలూరు, జూన్ 7 : రాచర్ల మండలంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పంచాయతీల వారీగా టీడీపీ అభ్యర్థి ముత్తముల అశోక్‌రెడ్డి, వైసీపీ అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డిలకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి. టీడీపీ అభ్యర్థి ముత్తముల అశోక్‌రెడ్డికి చోళ్లవీడు పంచాయతీలో 125 ఓట్లు, అనుమలపల్లిలో 290 , గౌతవరంలో 164 , రాచర్లలో 27, సత్యవోలులో 47 ఓట్ల మెజారిటీ లభించింది. వైసీపీ అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డికి ఆకవీడు పంచాయతీలో 555 ఓట్లు, చినగానిపల్లెలో 184 , కాలువపల్లిలో 29 , పాలకవీడులో 216 , సోమిదేవిపల్లిలో 134, గుడిమెట్టలో 313, ఒద్దులవాగుపల్లిలో 136 , యడవల్లిలో 151 , జేపీచెరువులో 104 ఓట్ల మెజారిటీ వైసీపీకి లభించింది.

అనారోగ్యంతో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మృతి

● కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు



మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, జూన్ 7: అనారోగ్యంతో ఎంపీటీసీ మాజీ సభ్యుడు మృతి చెందిన ఘటన మండలంలోని రాజుపాలెంలో చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు తేలుకుట్ల బొర్రయ్య శుక్రవారం మృతి చెందాడు. ఆయన గతంలో టీడీపీ నుంచి గెలుపొందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు గ్రామానికి చేరుకుని బొర్రయ్య మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కోడ్ ఉల్లంఘించిన ఉపాధ్యాయుడిపై ఆర్వో నివేదిక

కొండపి, జూన్ 7 : ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ప్రవర్తించిన పెదకండ్లగుంట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భువనగిరి సుబ్బయ్యశాస్త్రిపై గ్రామస్థులు గతంలో కలెక్టర్‌కు, ఆర్వోకు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరుతూ ఈనెల 5వ తేదీ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎ.కుమార్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సుబ్బయ్యశాస్త్రిపై నివేదిక పంపుతున్నామని శుక్రవారం సాయంత్రం ఆంధ్రజ్యోతికి ఆర్వో తెలిపారు. సుబ్బయ్యశాస్త్రి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడంపై అ ధికారులు చర్యలు తీసుకోలేదంటూ గ్రామస్థులు హైకోర్టులో కేసు కూడా వేశారు. ఆయన ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సింగరాయకొండలోని పార్టీ కార్యాలయంలో పాల్గొనడం, కొండపిలోని వైసీపీ కార్యాలయం ప్రారంభంలో పాల్గొనడం, ప్రచారంలో పాల్గొన్న విషయంపై గ్రామస్థులు చేసిన ఫిర్యాదులు, ఆక్షేపణలపై అదే సందర్భంలో పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి.

భారీ వర్షం.. పొంగిన వాగులు

తర్లుపాడు, జూన్ 7: నైరుతి రుతుపవనాల ప్రభావంతో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు చిన్నపాటి వాగులు పొంగి పొర్లాయి. తర్లుపాడు నుంచి మార్కాపురం వెళ్లే రహదారిలో ఉన్న కొండవాగు, సీతానాగులవరం చప్టా వద్ద ఉన్న వాగులు పొంగి పొర్లాయి. గంటపాటు వాగులు ఉధృతంగా ప్రవహించడంతో మార్కాపురం, తర్లుపాడు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షానికి సీతానాగులవరం పొలాల్లో నీరు నిలిచింది. భూగర్భ జలాలు పెరిగి బోర్లకు నీరు వచ్చే పరిస్థితి ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. పంటలు వేసుకునేందుకు ఈ వర్షాలు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు వర్షాలు లేక పశువులు, ప్రజలు నీరు లేక అలమటించారు. ప్రస్తుతం ఈ వర్షాలతో కుంటలకు నీరు రావడంతో పశువులకు కూడా నీటి సమస్య తీరిందని పశుపోషకులు పేర్కొన్నా రు. ఇంకొంచెం వర్షాలు కురిస్తే చెరువులకు కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న కొండవాగు

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా: ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం, జూన్ 7 : రాష్ట్రంలో టీడీపీ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని గ్రామాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడం కార్యకర్తల విజయమన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు. అయితే ఫలితం ఒకింత నిరాశపరిచిందన్నారు. అయితే గత ఎన్నికల కన్నా వ్యత్యాసం చాలా వరకు తగ్గించామ న్నారు. రాష్ట్రంలో మన అభిమాన నాయకుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఈ నెల 12న ప్రమా ణ స్వీకారం చేస్తున్నారని అన్నారు. ఇక్కడ ఓడినా ప్రభుత్వం వచ్చిందని నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో మంచి పనులు చేసి, సమష్టి నాయకత్వంలో గ్రామాల్లో టీడీపీ ప్రగతిని పెంచాలన్నారు. ఐదు మండలాల్లో నాయకులు, కార్యకర్తలు బాగా పనిచేశారని నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఈ పర్యాయం టీడీపీ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. తాను తప్పు చేసిన మీరు అందరు ప్రశ్నించవచ్చునని అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ బలం పెరిగిందన్నారు. నియోజకవర్గంలో టీడీపీ జెండా మోసిన కార్యకర్తల అభివృద్ధికి సహకారం ఉంటుందన్నారు. ఈ నెల 12 తర్వాత అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఎందుకు ఓట్లు తగ్గినాయనే దానిపై కార్యకర్తల ద్వారా తెలుసుకుంటానని అన్నారు. ఐదు మండలాలపార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు



హాజరైన కార్యకర్తలు

టీడీపీ వైపే పట్టణ ఓటర్ల మొగ్గు

మార్కాపురం జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం పట్టణ ఓటర్లు టీడీపీకే మద్దతు తెలిపారు. రెండు బూత్‌లు మినహా మిగిలిన అన్నింటిలోనూ టీడీపీకి మెజారిటీ వచ్చింది. ఈ మెజారిటీనే టీడీపీ అభ్యర్థి గెలుపునకు కీలకం అయ్యింది. దీంతో పట్టణంలో టీడీపీ పట్టునిలుపుకున్నట్లు అయ్యింది.

బూత్‌ల వారీగా పోలైన ఓట్లు, మెజార్టీ

పోలింగ్ బూత్ నెంబర్	టీడీపీకి ఓట్లు	వైసీపీకి ఓట్లు	మెజార్టీ
24	462	413	49 (టీడీపీ)
25	463	391	72 (టీడీపీ)
26	266	261	5 (టీడీపీ)
27	411	328	83 (టీడీపీ)
28	330	319	11 (టీడీపీ)
29	576	363	213 (టీడీపీ)
30	512	424	88 (టీడీపీ)
31	252	280	28 (వైసీపీ)
32	285	201	84 (టీడీపీ)
33	360	354	4 (టీడీపీ)
34	303	217	86 (టీడీపీ)
35	314	186	128 (టీడీపీ)
36	417	157	260 (టీడీపీ)
37	284	204	80 (టీడీపీ)
38	313	305	8 (టీడీపీ)
39	417	258	159 (టీడీపీ)
40	399	193	206 (టీడీపీ)
41	510	310	200 (టీడీపీ)
42	500	419	81 (టీడీపీ)
43	370	308	62 (టీడీపీ)
44	353	299	54 (టీడీపీ)
45	337	311	26 (టీడీపీ)
46	225	205	20 (టీడీపీ)
47	600	359	241 (టీడీపీ)
48	377	283	94 (టీడీపీ)
49	560	396	164 (టీడీపీ)
50	382	451	69 (వైసీపీ)
51	521	357	164 (టీడీపీ)
52	269	224	27 (టీడీపీ)
53	412	315	97 (టీడీపీ)
54	364	234	130 (టీడీపీ)
55	441	294	147 (టీడీపీ)
56	373	260	119 (టీడీపీ)
57	398	363	35 (టీడీపీ)
58	478	312	166 (టీడీపీ)
59	404	301	103 (టీడీపీ)
60	423	338	85 (టీడీపీ)
61	536	231	305 (టీడీపీ)
62	578	413	165 (టీడీపీ)
63	700	358	342 (టీడీపీ)
64	617	339	278 (టీడీపీ)
65	653	321	332 (టీడీపీ)
66	402	236	156 (టీడీపీ)
67	581	333	248 (టీడీపీ)
68	587	327	260 (టీడీపీ)
69	287	157	130 (టీడీపీ)
70	554	281	273 (టీడీపీ)
71	454	324	130 (టీడీపీ)
72	518	357	161 (టీడీపీ)
73	442	266	176 (టీడీపీ)
74	455	243	212 (టీడీపీ)
75	540	309	231 (టీడీపీ)
76	630	327	303 (టీడీపీ)
77	572	204	368 (టీడీపీ)
78	396	323	73 (టీడీపీ)
79	448	366	82 (టీడీపీ)
80	469	289	180 (టీడీపీ)
81	676	367	309 (టీడీపీ)

తెలుగుదేశం పార్టీకి 56 కేంద్రాల్లో 8,362 ఓట్లు వచ్చాయి. వైసీపీకి 2 కేంద్రాల్లో 97 ఓట్ల మెజార్టీ వచ్చింది. అంతిమంగా తెలుగుదేశం పార్టీకి పట్టణంలో 8,265 ఓట్ల మెజార్టీ వచ్చింది.

వి త్తనాల విక్రయానికి అనుమతులు తప్పనిసరి

● దర్శి ఏడీఏ బాలాజీనాయక్



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

పెద్ద దోర్నాల, జూన్ 7:విత్తనాల వ్యాపారులు ప్రభుత్వ అనుమతులతో విత్తనాలను విక్రయిం చాలని, దర్శి ఏడీఏ కే.బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని విత్తనాల దుకాణాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో న్యూచెన్నారెడ్డి సీడ్స్, మీనాక్షి ట్రేడర్స్, శ్రీగురు సాయి ట్రేడర్స్, ఏ.గోవర్ధిని ఏజన్సీస్, మన గ్రోమోర్‌సెంటరులో తనిఖీలు చేశారు. మన గ్రోమోర్ షాపులో రూ.51,840లు విలువైన పత్తి విత్తనాలను గుర్తించారు. వాటిని అమ్మకం చేయకుండా సీజ్ చేశారు. రైతులకు విత్తనాలు విక్రయించినప్పుడు అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ పాల్గొన్నారు.

ఎన్‌డీఏ సమావేశానికి మాగుంట హాజరు



చంద్రబాబు, ఇతర ఎంపీలతో మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 7: ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఎన్‌డీఏ సమావేశానికి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుతో కలిసి ఒంగోలు లోక్‌సభసభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముందు అక్కడ రాష్ట్రంలోని పార్లమెంట్‌సభ్యులతో కలిసి మాగుంట ఫొటోలు దిగారు. అనంతరం చంద్రబాబుతో కలిసి ఎంపీలు అందరూ సమావేశానికి హాజరయ్యారు. కాగా ఎన్నికల్లో విజయం సాధించిన పార్లమెంట్ సభ్యులందరూ ఒకే చోటకు చేరి అభినందించుకున్నారు.

జగదాంబకు ప్రత్యేక పూజలు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 7: స్థానిక శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో జగదాంబకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రెంటచింతల వరుణ్‌తేజ శర్మ, ఏలూరి ఆంజనేయశర్మల ఆధ్వర్యంలో మార్కండేశ్వరుడు, జగదాంబలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. జగదాంబ మాతకు కుంకుమ పూజ, వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు

త్రిపురాంతకం, జూన్ 7: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, తీగలు ప్రమాదభరితంగా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత అధికారులు ఆదిశగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లకు పక్కనే నడిచి వెళ్లే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని బ్రహ్మంగారి కాలనీ, ఉత్తర వీధి, పోలీసు క్వార్టర్స్ వెనుక హైస్కూల్ రోడ్డు, ఎస్సెస్సీ కాలనీ ప్రధాన వీధితో పాటు చాలా చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణ కంచెలు లేవు. ఆయా వీధులలో నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు గ్రామస్థులు నడుస్తూ ఉంటారు. పైగా ఇవి తక్కువ ఎత్తులో ఉండడంతో చిన్న పిల్లలకు కూడా అందుతాయి. దీంతో పశువులకు కూడా ఇబ్బందికరంగా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికితోడు బ్రహ్మంగారి కాలనీలో నివాసాలపై నుంచి తక్కువ ఎత్తులో హెచ్‌టీ లైను తీగలు వేళాడుతూ దర్శనమిస్తున్నాయి. దీంతో ఇళ్లపైకి వెళ్లాలనుకునే వారికి ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటుగా మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో విద్యుత్ లైన్లను సుమారు 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేయడంతో అవి కూడా చాలా చోట్ల కిందకు వేళాడుతూ ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు కూడా శిథిలావస్థకు చేరి విరిపోవడం, లోపల ఉన్న ఇసుప చువ్వలు బయటకు కనిపించడం, పలు చోట్ల రోడ్డు వెంట ఉన్న స్తంభాలకు వాహనాలు తగలడంతో స్వల్పంగా విరిగడంతో అవి ఎప్పుడు పడిపోతాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, నూతన స్తంభాలు, విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని, ఇళ్లపై ఉండే హెచ్‌టీ లైన్లను మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



పంచాయతీ కార్యాలయం వద్ద రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్





హైస్కూల్ రోడ్డులో రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, ఇళ్లపైనే ఉన్న విద్యుత్ తీగలు

అద్దంకిలో మరో చోరీ

● నగదు, బంగారు ఆభరణాల అపహరణ
● ఊటీ వెళ్లి తిరిగి వచ్చి చూడడంతో వెలుగులోకి..

అద్దంకిటౌన్, జూన్ 7: అద్దంకిలో మరో చోరీ వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం అద్దంకిలో పలు ఇళ్లలో దొంగతనం జరిగిన రోజే మరో ఇంటిలో దొంగతనం జరిగింది. అయితే ఆ కుటుంబ సభ్యులు ఊటి వెళ్లి తిరిగి వచ్చి చూడడంతో ఇంటిలో జరిగిన దొంగతనం వెలుగు చూసింది. అందిన వివరాల మేరకు అద్దంకి పట్టణంలోని ఆయిల్ మిల్ రోడ్డులో నివాసం ఉండే బెల్లం రాజేష్‌బాబు తన కుటుంట సభ్యులతో కలిసి 15 రోజుల క్రితం ఊటి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఇంటిలో ఉంచిన రూ. 2.25 లక్షల నగదుతో పాటు వజ్రాలు, బంగారు ఆభరణాలు మొత్తం కలిపి 4 లక్షల రూపాయలు విలువైన ఆభరణాలు అపహరణకు గురయినట్లు గుర్తించారు. ఈ దొంగతనం కూడా రెండు రోజుల క్రితం పట్టణంలో జరిగిన రోజే జరిగి ఉంటుందని గుర్తించారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. రాజేష్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

కుమార్తెను చూసేందుకు వస్తూ తిరిగిరాని లోకానికి..

● రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి, తల్లి, చెల్లికి గాయాలు
● మరో ఐదుగురికి కూడా...

కావలిరూరల్, జూన్ 7: కావలిలో ఉన్న కుమార్తెను చూసేందుకు బస్సులో బయలుదేరిన తండ్రి, తల్లి, చెల్లెలు మార్గమధ్యంలో రోడ్డు ప్రమానికి గురయ్యారు. ఈ ఘటనలో తండ్రి దుర్మరణం చెందగా తల్లి, చెల్లికి తీవ్ర గాయాలయ్యాయి. వీరితో పాటు మరో ఐదుగురు గాయపడ్డారు. రూరల్ పోలీసుల కథనం మేరకు.. ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం సీతానాగులవరంకు చెందిన రజక సామాజిక వర్గానికి చెందిన తూంపాటి చెన్నయ్య(45) కుల వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 9నెలల క్రితం తన పెద్ద కుమార్తె గౌరీలక్ష్మిని కావలి పాతూరుకు చెందిన కుమార్‌తో వివాహం జరిపించారు. ఈ క్రమంలో చెన్నయ్య కావలిలోని తన పెద్ద కుమార్తెను చూసేందుకు గురువారం రాత్రి మార్కాపురం నుంచి చెన్నైకి వెళుతున్న గిద్దలూరు డిపోకు చెందిన ఏపీ 27 జెడ్ 0254 నెంబరు గల సూపర్ లగ్జరీ బస్సులో భార్య వెంకటలక్ష్మి, చిన్నకుమార్తె కోటేశ్వరి, మేనల్లుడు బాలకాశితో కలసి బయలుదేరారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మార్గమధ్యంలోని కావలి మండలం రుద్రకోట వద్ద కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటైనర్ లారీ షడన్‌గా ఆగడంతో దాని వెనుక వేగంగా వెళుతున్న బస్సు కంటైనర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ముందు సీటులో కూర్చున్న చెన్నయ్య బస్సులో నుంచి కింద పడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య వెంకటలక్ష్మి, కుమార్తె కోటేశ్వరి, బస్సు డ్రైవర్ పెద్దపల్లి కిషోర్ బాబుతో పాటు మరో నలుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ కిషోర్‌బాబుకు తీవ్రగాయాలు కావడంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. మరో 10 నిమిషాల్లో కుమార్తె వద్దకు చేరుకుంటామనుకునే సమయంలో దుర్మరణం చెందిన చెన్నయ్య మృతదేహాన్ని చూసిన భార్య, కుమార్తెల రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. సమాచారం అందుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ కాటూరి శ్రీనివాసరావు చెన్నయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు









చికిత్స పొందుతున్న చెన్నయ్య భార్య వెంకటలక్ష్మి, గాయపడిన కుమార్తె కోటేశ్వరి, చెన్నయ్య (ఫైల్), చికిత్స పొందుతున్న డ్రైవర్ కిషోర్‌బాబు

ఓటమి చెందినచోటే విజయం సాధించి తీరుతా!

- దర్శిలోనే నివాసం ఉండి సేవలందిస్తా
- కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదు..
- టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



మాట్లాడుతున్న టీడీపీ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మి, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు


దర్శి, జూన్ 7: ఓటమి చెందిన చోటనే ప్రజలకు నిస్వార్థ సేవలందించి విజయం సాధించి తీరుతానని దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు. దర్శిలో ఆమె నివాసం వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసినప్పటికీ స్వల్పతేడాతో ఓడిపోయినట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం కూటమి రికార్డుస్థాయిలో ఘన విజయం సాధించటం ఆనందంగా ఉందన్నారు. దర్శిలో ఎవరూలేని సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు తనను గుర్తించి ఇక్కడ పోటీచేసే అవకాశం కల్పించారన్నారు. వైసీపీ రూ.25 వేలతో గెలుస్తామని చెప్పుకున్న తరుణంలో 40 రోజుల్లో గెలిచేస్థాయితో టీడీపీ చేరుకున్న విషయాన్ని చంద్రబాబు గుర్తించి అభినందించారని చెప్పారు. కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. దర్శి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటూ సేవలందిస్తామన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సహకారంతో దర్శి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.

జూలై 1న ఉచిత మెగా మెడికల్ క్యాంప్

అంతర్జాతీయ డాక్టర్ డే సందర్భంగా దర్శిలో జూలై 1వ తేదీన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసి ఈప్రాంత ప్రజలకు వైద్యసేవలందిస్తామని దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రాజకీయాలకు అతీతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. మెడికల్ క్యాంపులో అధికసంఖ్యలో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, తాళ్ళూరు ఎంపీపీ శ్రీనివాసరావు, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బీజేపీ నియోజకవర్గ అధ్యక్షుడు మాడపాకుల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి లక్ష్మిని కలిసేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలిసేందుకు శుక్రవారం నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం మొట్టమొదటిసారిగా ఆమె కుటుంబసభ్యులతో శుక్రవారం దర్శికి వచ్చారు. అన్నీ మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గుంపులు గుంపులుగా వచ్చి ఆమెను కలిశారు. ప్రత్యేకించి అనేకగ్రామాల నుంచి వందలాదిమంది మహిళలు ఆమెను కలిశారు. ఓటమి చెందటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తామని భరోసా ఇచ్చారు. టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. లక్ష్మి తీసుకున్న నిర్ణయం పట్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



భైరవకోనలో పూజలు నిర్వహిస్తున్న రాఘవరెడ్డి

భైరవకోనలో ప్రత్యేక పూజలు

సీఎస్‌పురం(పామూరు), జూన్ 7: సీఎస్‌పురం మండలం భైరవకోనలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి శుక్రవారం త్రిముఖ దుర్గాంబ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో మొక్కలు నాటారు. జలపాతాన్ని పరిశీలించారు. కార్యక్రమాల్లో దేవస్థాన ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్‌లు జి.వెంకట్రామరాజు, ముప్పళ్ల నరసరాజు, టీడీపీ నాయకులు వెంకట్రారాజు, విక్రం, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము విజయభాస్కరరెడ్డి, బ్రహ్మంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చందవరంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటుకు పరిశీలన



రీజనల్ మేనేజర్‌ను సన్మానిస్తున్న చందవరం గ్రామస్థులు

దొనకొండ, జూన్ 7: మండలంలోని చందవరంలో గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటుకు ఒంగోలు రీజనల్ మేనేజర్ రవి కుమార్ బృందం శుక్రవారం గ్రామానికి విచ్చేశారు. బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటుచేయాలంటూ గ్రామస్థులు ఒంగోలు వెళ్లి రీజనల్ మేనేజర్‌కు రెండుసార్లు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు రీజనల్ మేనేజర్ చందవరం గ్రామానికి చేరుకొని చుట్టుపక్కల ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎంతమేరకు వ్యాపారం జరుగుతుంది, తదితర సమాచారాన్ని సేకరించారు. పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామని ఆర్‌ఎం రవికుమార్ తెలిపారు. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రీజనల్ మేనేజర్‌ను సన్మానించారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి

తాళ్లూరు, జూన్ 7: టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా ఉంటూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తాళ్లూరు హరిజనవాడకు చెందిన దోమతోటి రావుకోటయ్య కుటుంబానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం ఆర్థికసాయం చేశారు. మృతుని భార్య మహాలక్ష్మమ్మకు రూ10వేల ఆర్థికసాయం చేయగా, గ్రామ టీడీపీ నేత ఐ.శ్రీనివాసరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనపర్తి సుబ్బారావు, నాదెండ్ల శ్రీను, శరాబంది, బాదం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెండు మేకలు మృతి

పీసీపల్లి, జూన్ 7: పశుగ్రాసం కోసం వెళ్లిన మేకలు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన మండలంలోని మారెళ్లలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయపాటి వెంకటేశ్వర్లు మేకలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పశుగ్రాసం కోసం మేకలను దొడ్డి నుండి బయటకు తోలారు. గ్రామంలోని ఖాశిం చిల్లరదుకాణం సమీపంలో పశుగ్రాసం మేస్తుండగా పక్కనే ఉన్న సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎర్త్ అయిన విద్యుత్ మేకలకు షాక్ కొట్టింది. షాక్‌కు గురైన రెండు మేకలు అక్కడికక్కడే మృతిచెందాయి. జీవనాధారమైన మేకలు మృతిచెందడంతో మేకలకాపరి అయిన వెంకటేశ్వర్లు బోరున విలపించాడు. మృతిచెందిన మేకల విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

వైఎస్ విగ్రహాన్ని ధ్వంసంచేసే యత్నం

దర్శి, జూన్ 7: మండలంలోని రాజంపల్లిలోని దర్శి-పొదిలి ప్రధాన రహదారి పక్కన ఉన్న వైఎస్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసే యత్నం చేశారు. అందిన సమాచారం మేరకు.. గురువారం రాత్రి విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పంటించటంతో నల్లగా మారిపోయింది. గ్రామాల్లో అల్లర్లు సృష్టించేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్టశక్తులు కుట్రపన్నీ ఈ ఘటనకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఈనెపాన్ని టీడీపీపై నెట్టేందుకు ఎవరో కుట్రచేసి గ్రామంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించారని అనుమానిస్తున్నారు.

మారని దర్శి పోలీసుల తీరు..!

- దాడిచేసిన వైసీపీ వారిపై చర్యలు నిల్
- గట్టిగా ప్రశ్నిస్తున్న టీడీపీ నాయకులు
- సెలవు పెట్టి వెళ్లేందుకు యత్నిస్తున్న పలువురు అధికారులు

దర్శి, జూన్ 7: వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆపార్టీ నాయకులతో అంటకాగుతూ బంట్రోతులుగా పనిచేసిన దర్శి పోలీసుల తీరు ఇప్పటికీ మారలేదు. ఆక్రమార్కులను ఇంకా కొమ్ము కాస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి చెంది టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పోలీసులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించటం పట్ల టీడీపీ క్యాడర్ భగ్గుమంటుంది. ఎన్నికల సమయంలో టీడీపీ కార్యకర్తలపై దాడిచేసి గాయపర్చిన గూండాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కారుపై రాళ్లతో దాడిచేసి, దుర్భాషలాడిన వారి గురించి పట్టించుకోలేదు. పోలీసులు బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్న విషయాన్ని టీడీపీ క్యాడర్ సహించలేక పోతున్నారు.

రాష్ట్రంలో అఖండ మెజార్టీతో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అన్నీ శాఖల అధికారులను ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు. దర్శి పట్టణంలో ఎన్నికల సందర్భంగా ఆరోజు రాత్రి గొట్టిపాటి లక్ష్మి కారుపై వైసీపీ కార్యకర్తలు రాళ్లతో దాడిచేస్తున్న సమయంలో సబ్ డివిజనల్ పోలీసు అధికారితో పాటు మిగిలిన అధికారులు అక్కడే ఉన్నారు. కారుపై అనేకమంది రాళ్లు విసురుతున్నప్పటికీ నివారించే ప్రయత్నం చేయలేదు. ఆమెను రక్షించుకునేందుకు టీడీపీ కార్యకర్తలు ఎదురు తిరగటంతో పోలీసులు అప్పుడు హడావుడి చేసి టీడీపీ కార్యకర్తలపైనే లాఠీచార్జ్ చేశారు. బొట్లపాలెంలో టీడీపీ కార్యకర్తలపై దాడిచేసి గాయపర్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా న్యాయం కోసం శాంతియుతంగా ధర్నా చేసిన అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, తదితరులపై అక్రమంగా కేసు పెట్టారు. ఆ తర్వాత పలు సంఘటనలు జరిగినప్పటికీ కేసుల్లో కూడా వైసీపీకి అనుకూలంగానే వ్యవహరించారు.

దర్శి సర్వేనెంబర్ 1071లో ఉన్న కుంట భూమి విషయంలో రాజంపల్లికి చెందిన ఎస్టీలపై ఎంపీపీ భర్త, వైసీపీ నాయకుడు దాడిచేసి ఇరువురిని గాయపర్చాడు. ఆ కేసులో ఇప్పటివరకు చర్యలు లేవు. ఈ కేసుల పురోగతి గురించి టీడీపీ నాయకులు పలుసార్లు పోలీసు అధికారులను న్యాయం చేయాలని అడిగి నప్పటికీ ఫలితం లేదు. తాము ఇంతకంటే ఏమీ చేయలేమని ఇక్కడనుంచి బదిలీ చేయించుకొని వెళ్తామని చెప్పినట్లు తెలిసింది.

సబ్ డివిజనల్ పోలీసు అధికారి సెలవుపై వెళ్లాలనే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఆ విషయాన్ని టీడీపీ నాయకులకు చేరవేసినట్లు తెలిసింది. సక్రమంగా పనిచేయలేని అధికారులను ఉపేక్షించే ప్రసక్తే లేదని టీడీపీ నాయకులు స్పష్టం చేయటంతో ఇంతకాలం వైసీపీ నాయకులకు బంట్రోతులుగా వ్యవహరించిన పోలీసులు మూటముళ్లె సర్దుకొని వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉగ్ర

కనిగిరి, జూన్ 7: టీడీపీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన ఆపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అమరావతిలో లోకేష్‌ను డాక్టర్ ఉగ్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్రను నిర్వహించి పార్టీకి మరింత జవసత్వాలు తెచ్చారని లోకేష్‌ను డాక్టర్ ఉగ్ర కొనియాడారు. యువగళం పాదయాత్ర టీడీపీ నాయకులు, శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపిందని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రావటంలో పాదయాత్ర ఎంతో కీలకంగా మారిందని చెప్పారు. ఆతర్వాత చోటు చేసుకున్న పరిణామాలను లోకేష్‌కు డాక్టర్ ఉగ్ర వివరించారు.

లోకేష్‌ను కలిసేందుకు వెళ్ళిన డాక్టర్ ఉగ్రను సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యేగా గెలిచినందుకు ఉగ్రను లోకేష్ అభినందించారు. కనిగిరిలో చవిచూసిన ఎన్నికల ఫలితాల గురించి చర్చించుకున్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని లోకేష్ సూచించారు. కనిగిరి అభివృద్ధికి తాను సంకల్పించిన కార్యక్రమాలను పూర్తిచేసేలా సహకారం అందించాలని డాక్టర్ ఉగ్ర కోరారు. తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ హామీ ఇచ్చినట్లు ఉగ్ర తెలిపారు.

పామూరులో భారీ వర్షం



పామూరులో కురుస్తున్న వర్షం

పామూరు, జూన్ 7: పామూరు మండలంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. సాయంత్రం ఆకాశంలో మేఘాలు దట్టంగా కమ్ముకొని భారీ ఈదురగాలులతో వర్షం కురిసింది. దీంతో గత కొన్నిరోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వర్షం కురవడంతో ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. ఈ వర్షంతో పంట పొలాలు పదునెక్కాయని రైతులు తెలిపారు.

పిడుగుపాటుకు వ్యక్తి, గేదెలు మృతి



మృతి చెందిన థామస్



మృతి చెందిన గేదెలు

పామూరు జూన్ 7: మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారి వర్షం కురిసింది. ఉరుములు, మెరుపుల ధాటికి మండలంలోని చిలంకూరు గ్రామంలో గంధం థామస్ (55) ఇంటి పక్కన పశువుల పాకలో గేదెలను కట్టిస్తుండగా పిడుగు పడటంతో థామస్ మృతి చెందాడు. అతనుతో పాటు పాకలో ఉన్న మూడు గేదెలు కూడా మృతి చెందాయి. థామస్‌ను కుటుంబసభ్యులు పామూరు వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

మృతి చెందిన గేదెల విలువ సుమారు రూ.లక్షా యాభైవేలు ఉంటుందని బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.

ఇంటిపన్నుల బకాయిలు చెల్లించాలని ఫ్లెక్సీల ఏర్పాటు



మున్సిపల్ అధికారులు వేసిన బకాయిదారుల పేర్లతో ఉన్న ఫ్లెక్సీ

కనిగిరి, జూన్ 7: మున్సిపాల్టీ నష్టాలబాట పట్టే పరిస్థితికి వచ్చిందని, ఇంటి పన్నుల బకాయిలు చెల్లించాలని ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు శుక్రవారం పట్టణంలో పలుచోట్ల మొండి బకాయిదారుల పేర్లతో ఉన్న ఫ్లెక్సీలు వేయించారు. ప్రతిరోజూ దండోరా వేయించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంటిపన్నులు రూ.లక్షల్లో ఉన్న వారు ఆర్థికంగా స్థితిమంతులైనప్పటికీ పన్నులు చెల్లించకుండా అలక్ష్యం చేయటం సరైన విధానం కాదని కమిషనర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత యజమానులు స్పందించి ఇంటిపన్నుల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

పార్టీల అధ్యక్షుల గ్రామాల్లో ప్రత్యర్థులకు మెజార్టీలు

తాళ్లూరు, జూన్ 7: టీడీపీ, వైసీపీ మండల అధ్యక్షుల సొంత గ్రామాల్లో ఆయాపార్టీలకు కాకుండా ప్రత్యర్థులకు మెజారిటీలు రావటం చర్చనీయాంశమైంది. టీడీపీ మండల అధ్యక్షుడు తురకపాలెంకు చెందిన బి.ఓబుల్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ లక్కవరంకు చెందిన తూము వెంకటసుబ్బారెడ్డిలు కీలక నేతలుగా ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆయాగ్రామాల్లో ప్రత్యర్థిపార్టీలకు మెజార్టీ వచ్చింది. ఆయా గ్రామాల్లో ఇరుపార్టీలకు చెందిన పార్టీశ్రేణుల్లో గ్రూపువిభేదాలున్నాయి. ఆదినుంచి తురకపాలెంలో టీడీపీకి మెజారిటీ ఉంది. ప్రస్తుత సర్పంచ్ కూడా ఆపార్టీ మద్దతు దారుడు. అయినప్పటికీ తురకపాలెంలో టీడీపీకి మెజారిటీ రావాల్సి ఉండగా, వైసీపీకి 86 ఓట్ల మెజారిటీ వచ్చింది. అలాగే, లక్కవరం వైసీపీకి ఆధిక్యతగల గ్రామం. సర్పంచ్ వైసీపీ మద్దతుదారుడు, అయినప్పటికీ గ్రామంలో వైసీపీకి మెజారిటీ రావాల్సి ఉండగా, టీడీపీకి 231 ఓట్ల మెజారిటీ లభించింది.

మోదీతోనే దేశాభివృద్ధి



సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

కనిగిరి, జూన్ 7: మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. మూడో ప్రధానిగా మోదీ ఎన్నిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పట్టణంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ తిరిగి మూడోసారి ప్రధానిగా ఎంపిక కావటం భారత ప్రజల అదృష్టమన్నారు. కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసం నిమ్జ్, ట్రిపుల్‌ఐటీ, రైల్వేమార్గం పూర్తవుతాయన్నారు. ఆ దిశగా కనిగిరి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి నడుస్తామన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిప్పలూరి శ్రీనివాసులు, ఓలేటి రాధాకృష్ణమూర్తి, వెంకటేశ్వరరెడ్డి, వద్దిపాటి వెంకటేశ్, నరసింహులు, కొలిపర్తి మోహన్, కేశవ, మాలకొండయ్య, ఈశ్వరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీని అడ్డుకున్న వైసీపీ శ్రేణులు

పీసీపల్లి, జూన్ 7: ఓటమి పాలైనా ఇంకా మేమే అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్న కొంతమంది వైసీపీ శ్రేణులు టీడీపీ శ్రేణులపై ఘర్షణలకు దిగుతున్నారు. మీరు గెలిచినా మా ప్రాంతంలో సంబరాలు చేయకూడదంటూ వాగ్వాదాలకు దిగుతున్నారు. గురువారం రాత్రి మండలంలో మిట్టమీదపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో ఆ పార్టీశ్రేణులు వెంగళాయపల్లి పంచాయతీలో విజయోత్సవర్యాలీ నిర్వహించారు.

దివాకరపల్లి, వెంగళాయపల్లిలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు మిట్టమీదపల్లికి వెళ్తూ కాలనీలో విజయోత్సవ సంబరాలు చేసేందుకు ప్రయత్నించారు. అయితే, అక్కడ ఉన్న కొంతమంది వైసీపీ కార్యకర్తలు ఇక్కడ సంబరాలు నిర్వహించకూడదంటూ టీడీపీ శ్రేణులతో వాగ్వాదానికి దిగారు. దీంతో గొడవలు వద్దని భావించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడి నుంచి వెనుదిరిగారు.

నేషనల్ అడ్వంచర్ అవార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలునగరం, జూన్ 7: సాహస కార్యక్రమాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారి నుంచి టెన్జింగ్ నార్కే నేషనల్ అడ్వంచర్ అవార్డులకు జిల్లాలోని యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి శ్రీమన్నారయణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. భారత యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ ఈ దరఖాస్తులను 2023 సంవత్సరానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలలో భూమి, సముద్రం, ఆకాశంలో సాహస కార్యక్రమాల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన వారు ఈ దరఖాస్తులను పంపుకోవాలన్నారు.

సాహస క్రీడల్లో తమకు తాము అంకితం చేసుకుని నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యంకింద ఈ అవార్డును ప్రతి ఏటా ఆగస్టు 29న రాష్ట్రపతి చేతుల మీదుగా బహూకరిస్తారని తెలిపారు. అవార్డు గ్రహీతలకు టెన్జింగ్ నార్కే కాంస్య విగ్రహంతో పాటు ప్రశంసాపత్రం, రూ.15లక్షల నగదు బహుమతిని అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను ఈనెల 14వ తేదీలోగా పంపుకోవాలని కోరారు. 2021,2022,2023 సంవత్సరాలలో తాము చేసిన సాహస కార్యక్రమాల వివరాలతో హెచ్‌టీటీ.అవార్డ్సుఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత దరఖాస్తు ఫాం, తాము చేసిన సాహసకృత్యాల వివరాలతో ఈ నెల14వ తేదీలోగా దరఖాస్తును ఒంగోలులోని యువజన సంక్షేమశాఖ, స్టెప్ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలని ఆయన కోరారు.

ఇతర వివరాలకు 9182891095 సెల్ నంబర్‌లో సంప్రదించాలని జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి శ్రీమన్నారయణ కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు నగరం, జూన్ 7: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుంచి ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జె.రవితేజయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెల్పర్ ఎలక్ట్రిషియన్, సీవింగ్ మిషన్ ఆపరేటర్ కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం న్యాక్ ట్రైనింగ్ సెంటర్, స్కిల్‌హబ్ సెంటర్‌లో జరుగుతుందని తెలిపారు.

పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అంతకన్నా ఎక్కువ చదివిన వారు ఈ శిక్షణకు పొందేందుకు అర్హులని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9652282636 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

క్విస్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ఒంగోలు(విద్య), జూన్ 7: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగాల్లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కంప్యూటర్ సైన్స్ అనే అంశంపై అధ్యాపకులకు వారం రోజుల పాటు జరిగే అవగాహన సదస్సును కార్యక్రమం ప్రారంభించారు. క్విస్ కళాశాలలోని సీఎస్‌సీ, ఐటీ, ఏఐడిపార్ట్‌మెంట్ అధ్యాపకులకు ఇతర కళాశాలల్లోని అధ్యాపకులకు హైబ్రిడ్ విభాగంలో శిక్షణ ఇచ్చారు. వరంగల్ నిట్ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ ఉపన్యాసకులుగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి, వైస్‌ఛైర్మన్ డాక్టర్ ఎస్.గాయత్రి, ప్రిన్సిపాల్ వై.హనుమంతరావు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

డీబీటీ ద్వారా ఉపకారవేతనం

ఒంగోలు(విద్య), జూన్ 7: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైన విద్యార్థులకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో విద్యార్థి బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు జమ అవుతుందని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2019, 2020, 2021, 2022 సంవత్సరాల్లో ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికై ప్రస్తుతం 9నుంచి ఇంటర్ వరకు చదువుతూ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో రెన్యువల్ చేసుకుని ఇంకా స్కాలర్‌షిప్ మొత్తాలు జమ కాని విద్యార్థులకు వారి మొబైల్ నెంబరును న్యూఢిల్లీలోని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నుంచి మేసేజ్‌లు పంపించారన్నారు. ఆ మేసేజ్‌లు పొందిన విద్యార్థులకు వెంటనే తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ సీడింగ్ చేయించుకొని డీబీటీ ద్వారా నగదు జమయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకపోతే నగదు జమ కాదని తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల హెచ్‌ఎంలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాలో 6.3 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 7: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి మంచి వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 6.3మి.మీ వర్షపాతం నమోదైంది. టంగుటూరులో 65.0, తర్లుబాడులో 36.2, హనుమంతునిపాడులో 32.4, జరుగుమల్లిలో 22.8, వెలిగండ్లలో 20.0, పీసీపల్లిలో 17.2, ముండ్లమూరులో 14.2, సీఎస్‌పురంలో 10.2 మి.మీ వర్షం కురిసింది. మిగిలిన పలు మండలాల్లో మోస్తరు జల్లులు పడ్డాయి.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
శనివారం 8 జూన్ 2024



కిట్లలో.. కిరికిరి



జడ్పీస్కూల్లో గోతాలు పగిలి.. కిటీల్లోంచి బయటపడిన జగనన్న కిట్లలో భాగమైన బూట్లు సాక్సులు (పాత చిత్రం)

- విద్యా కిట్ల పంపిణీలో భారీ కుంభకోణం
- విద్యార్థులు లేకున్నా అదనంగా కొనుగోలు
- రెండేళ్లుగా పాఠశాలల్లో పెద్దసంఖ్యలో నిల్వలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

గుంటూరు(విద్య), జూన్ 7: జగనన్న విద్యా కిట్లు.. ట్యాబులు.. ఆంగ్ల మాధ్యమం తదితరాలతో పేదలు ఊహించనిరీతిలో వారి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో విద్య అందిస్తున్నామన్నారు. అయితే ఆ పేరుతో పాలకులు, అధికారులు కుంభకోణాలకు తెరతీశారన్న విషయం గురించి మాత్రం నోరుమెదపడంలేదు. విద్యా సంస్కరణలు విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల బాగుకంటే పాలకులకు జేబు నింపేందుకే అన్న విమర్శలు ఉన్నాయి. ఈ కోవలోకి విద్యా కిట్ల పరిస్థితి చేరింది. సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థులు తగ్గిపోతున్నారు. అయితే ఇందుకు అనుగుణంగా విద్యార్థులకు పంపిణీ చేసే కిట్లు కూడా తగ్గించాలి. కానీ అదనపు కిట్లు కొనుగోలు చేసి భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పాఠశాలల్లో పంపిణీ చేయకుండా నిల్వ ఉన్న విద్యాకిట్లే ఇందుకు నిదర్శనం. గతంలో ఇక్కడ పనిచేసిన సమగ్రశిక్ష అధికారి నిర్వాకం కారణంగా లక్షలు విలువ చేసే విద్యాకిట్లు ఇప్పటికీ పంపిణీకి నోచకుండా అనేక పాఠశాలల్లో మగ్గుతున్నాయి. ఇది ఎక్కడో మారుమూల జిల్లాలో అనుకుంటే పొరబడినట్లే. గుంటూరు నగరంలోని అనేక పాఠశాలల్లో విద్యా కిట్లు నిల్వ ఉన్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. అధికారి నిర్వాకంపై అప్పట్లో ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకువచ్చినా చర్యలు మాత్రం శూన్యం. తాజాగా నూతన విద్యాసంవత్సరంలో పంపిణీ చేసే కిట్లు ఇప్పటికే మండల స్థాయి స్టాక్ పాయింట్లకు చేరాయి. అయితే వీటి పంపిణీ నిలిపివేయాలని కొత్త ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏటా సగటున 4.71 లక్షల నుంచి 5 లక్షల వరకు విద్యాకిట్లు అవసరం అవుతాయి. అయితే ఏటా ఈ ఇండెంట్‌కు అదనంగా కిట్లు కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగానే ఇప్పటికీ కిట్లు నిల్వ ఉన్నట్లు చెబుతున్నారు. 2021లో కోవిడ్ రెండో దశ విస్తృతంగా ఉన్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలు దాదాపు మూతపడ్డాయి. ఈ సమయంలో జగనన్న విద్యాకిట్లను ప్రభుత్వం సరఫరా చేసింది. వాటిని పాఠశాలల వారీగా పంపిణీ చేయడానికి జిల్లా కేంద్రంలో కొన్ని పాఠశాలల్లో నిల్వ చేశారు. కోవిడ్ తగ్గి పాఠశాలలు క్రమంగా తెరుచుకున్న తర్వాత పంపిణీ చేపట్టారు. అయితే కొన్ని పాఠశాలల్లో ఉన్న పాత కిట్లు మాత్రం ఇప్పటికి పంపిణీ చేయకుండా మూలన పడేశారు. కొత్తగా వచ్చిన కిట్లు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు.



పాఠశాల గుదుల్లో గుట్టలుగా నిల్వ చేసిన జగనన్న విద్యాకిట్లు

ఫలితంగా రూ.లక్షల ప్రజాధనం బూడిదలోపోసిన పన్నీరులా మారుతోంది. రెండేళ్ల క్రితం గుంటూరుకి సమీపంలో ఉన్న ఏటుకూరు జడ్పీ పాఠశాలలోని మూడు గదుల్లో విద్యాకిట్లు నిల్వచేసి ఉంచారు. వాటిని ఇప్పటికీ పంపిణీ చేయకపోవడంతో బూజు దుమ్ముపట్టి పాడైపోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు పాఠశాలకు ఉన్న కిటికీల్లో నుంచి ఎలుకలు దూరి బూట్లు కొరికి వేస్తున్నాయని విద్యార్థులు చెబు తున్నారు. వర్షపునీరుచేరి కిట్లు తడిసిపోయాయి. కొన్ని బూట్లు, సాక్సులు అపహరణకు గురవుతు న్నాయి. జగనన్న విద్యాకిట్లు పంపిణీ చేసే బాధ్యత తీసుకున్న సమగ్ర శిక్ష యంత్రాగం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలున్నాయి.



నివేదికలతో సరి..

అవసరం లేకున్నా అదనపు ఇండెంట్ పెట్టి జగనన్న విద్యా కిట్లు కొనుగోలు చేయించిన అధికారులపై ఇప్పట వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో ఇక్కడ పనిచేసిన సమగ్ర శిక్ష పీవో మేకతోటి వెంకటప్పయ్య అదనపు కిట్లను భారీగా కొనుగోలు చేసి ఏటుకూరు జడ్పీస్కూల్‌లో నిల్వ ఉంచాడు. వీటిపై గుంటూరు కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి విద్యాశాఖ నివేదిక ఇచ్చినా చర్యలు లేవు. ఈ కిట్లు ఇంకా పంపిణీ చేయకుండా గుంటూరులోని ఉర్దూబాలుర ఉన్నత పాఠశాల (పాత బస్టాండ్), స్టాల్‌స్కూల్(నగరంపాలెం), పాతగుంటూరు లోని యాదవ స్కూల్ తదితర ప్రాంతాల్లోని గదుల్లో నిల్వలు ఉన్నట్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక పాఠశాలల్లో విద్యా కిట్లు నిల్వ ఉన్నాయని ఉపాధ్యాయ సంఘా ల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అవసాన దశలో మూడో వంతు

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 13, బాపట్ల జిల్లాలో కలిసిన చీరాల, అద్దంకి డిపోలతో కలిసి మూడు జిల్లాల్లో మొత్తం 15 డిపోలు ఉన్నాయి. వీటి పరిధిలో 1100 ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. వీటిలో దాదాపు 300 అద్దె బస్సులు కాగా మిగిలిన 800 బస్సుల్లో 300 కాలం తీరినవే ఉన్నాయి. నిబంధనల మేరకు 12 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన బస్సులను కాలం తీరినవిగా పరిగణిస్తారు. వాటిని నడపడం డ్రైవర్లకు కష్టం, ఆర్థికంగా నష్టమే కాక ప్రయాణికులకు ప్రాణాంతకం. అయినా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 13 నుంచి 15 లక్షల కిలోమీటర్లకు మించి నడిచిన 250 బస్సులను అధికారులు రోడ్ల మీద తిప్పుతున్నారు. ఫలితంగా ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. డొక్కు బస్సులు నడపలేక డ్రైవర్లు, సరైన సమయానికి రాక, ఎక్కడంటే అక్కడ ఆగిపోయి ఇళ్లకు చేరుకోలేక ప్రయాణికులు నరకం చూస్తున్నారు.

- కాలంతీరిన ఆర్టీసీ బస్సులతో అగచాట్లు
- షెడ్డులో ఉండాల్సిన బస్సులు రోడ్లపైన..
- ఇప్పటికే మూలకు చేరిన మూడో వంతు సర్వీసులు
- ఐదేళ్లుగా మరమ్మతులు మరిచి ఉన్నవాటితో నెట్టుకొస్తున్న వైనం
- కొత్త ప్రభుత్వంపైనే ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగుల ఆశలు



ఆర్టీసీ బస్సు దుస్థితి

ప్రయాణం.. ప్రాణాంతకం

మొరాయిస్తూ.. ఎప్పుడు ఎక్కడ ఆగుతాయో తెలియని డొక్కు బస్సులు.. ఫిట్‌నెస్ లోపించిన సర్వీసులు.. గుంతల రోడ్లలోపడి టైర్లు ఊడిపోయే రథ చక్రాలతో ఆర్టీసీ ప్రయాణం ప్రాణాంతకంగా మారింది. ఒకప్పుడు సురక్షిత ప్రయాణం అంటే ఆర్టీసీ. అయితే ప్రస్తుతం దానికి భిన్నంగా ఆర్టీసీ ప్రయాణమంటేనే ప్రయాణికులు వణికి పోతున్నారు. అసలే అంతంత మాత్రంగా ఏపీఎస్‌ఆర్టీసీ ఉండగా.. ప్రభుత్వంలో విలీ నం తర్వాత పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. చార్జీలను విపరీతంగా పెం చేసినా సరైన బస్సులు లేక ప్రయాణికులు తప్పనిసరి పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. గతంలో ఎప్పటికప్పుడు బస్సులకు మరమ్మతులు చేయడం.. కొత్తవాటిని కొనుగోలు చేసి ప్రయాణికుల ఆదరణ పొందేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నించేవారు. అయితే విలీనం తర్వాత మరమ్మతులు, కొత్త సర్వీసుల విషయమే మరిచిపోయారు. దీంతో ఆర్టీసీ ప్రయాణం అంటే గాలిలో దీపంలా మారింది. కనీస వసతులు లేని, కాలం తీరిన బస్సులతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. గమ్యం చేరే వరకూ గడగడలాడుతున్నారు. గమ్యం చేరితే హమ్మయ్య.. అనుకుంటున్నారు.

గుంటూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): 'ఆర్టీసీ ప్రయాణం సురక్షితం.. సుఖవంతం' అనేది ఒకప్పటి మాట! నేడది నీటి మూటగా మారిపోయింది. కాలం చెల్లిన బస్సులు, గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. గమ్యం చేరడం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారిపోయే దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని అతిపెద్ద ఆర్టీసీ డివిజన్లలో గుంటూరు డివిజన్ ఒకటి. ఇక్కడ నుంచి రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, కుప్పం, మదనపల్లె, అనంతపురం, శ్రీశైలం, రాజమండ్రి సహా రాష్ట్రం నలుమూలలకు బస్సులు నడుస్తుంటాయి. హైదరాబాదు, బెంగళూరుకు కూడా బస్సులు నడుస్తుంటాయి. గుంటూరు రీజనల్ కార్యాలయం పరిధిలో ప్రతి రోజూ నాలుగున్నర లక్షల కిలో మీటర్ల మేర బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి.

గుంతల రోడ్లతో దెబ్బతిన్న బస్సులు

గడిచిన ఐదేళ్లలో ఆర్టీసీ బస్సుల పరి స్థితి మరింత అధ్వానంగా తయా రైంది. రహదారులను ప్రభు త్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రోడ్లన్నీ గుంత లమయంగా మారిపోయాయి. కొన్ని చోట్ల రోడ్డు ఆనవాలు కూడా లేనంతగా ధ్వంసమైపోయాయి. ఆ రోడ్లపై ప్రయాణించడంతో బస్సులన్నీ షెడ్డు దారి పట్టాయి. తాత్కాలిక మరమ్మతులతో వాటిని తిరిగి రోడ్ల మీదకు తెచ్చి అధికారులు సరిపెడు తున్నారు. దీనికి తోడు గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ, అధికార వైసీపీ కార్యకలాపాలకు ఆర్టీసీ బస్సు లను ఇష్టారాజ్యంగా వాడుకున్నారు. ముఖ్యమంత్రి మీటింగుల సందర్భంగా ఫిట్‌నెస్ లేని బస్సులనే వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలకు కూడా తరలించుకుపోయారు. ఆ క్రమంలో బస్సులు మరింత ఘోరంగా దెబ్బతిన్నాయి. పట్టుమని పది కిలో మీటర్లు కూడా ఏ ఆటంకం లేకుండా బస్సులు నడుస్తాయన్న నమ్మకం కూడా లేని పరిస్థితి ఏర్పడింది.



అద్దాలు కూడా లేని బస్సు

విలీనంతోనే చిక్కు?

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నారు అనగానే అందరూ ఎంతో సంతోషించారు. ఆర్టీసీ తలరాత మారుతుందని అటు ప్రయాణికులతో పాటు ఇటు ఉద్యోగులు ఆశించారు. కానీ పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఆర్టీసీ కార్పొరేషన్‌గా ఉన్న సమయంలో అధికారులకు కొంత స్వతంత్రత ఉండేది. బస్సుల పరిస్థితి, ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రతి ఏటా అవసరాన్ని బట్టి కొత్త బస్సులు కొనడమో, అద్దెకు తీసుకోవడమో జరుగుతుండేది. విలీనం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మూడేళ్లుగా ప్రభుత్వం కొత్త బస్సుల ఊసే ఎత్తలేదు. పరిస్థితి మరీ దిగజారిపోయి ప్రయాణికుల నుంచి ఒత్తిడి పెరగడంతో కిందటేడాది ఉమ్మడి జిల్లాలో 100 అద్దె బస్సులు ఏర్పాటు చేసేందుకు అధికారులు పూనుకున్నారు. అది టెండర్ దశను దాటలేకపోయింది. డిపోకు ఒకటి రెండు బస్సులు రీ ప్లేస్‌మెంటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. కొత్త బస్సుల ఊసేలేకపోవడంతో అటు ఉద్యోగులకు తిప్పలు, ఇటు ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు.

● స్పేర్ పార్టులకూ తప్పని తిప్పలు

కార్పొరేషన్‌గా ఉన్న సమయంలో స్పేర్‌పార్టులు, పనిముట్లు ఆర్టీసీ సిద్ధంగా ఉంచుకునేది. మెకానికల్ అవసరాల కోసం కొంత నిధిని కార్పొరేషన్ ముందుగానే కేటాయించేది. విలీనం తర్వాత ప్రతి చిన్న అవసరానికి అధికారులు ప్రభుత్వం వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్లు, స్ప్రింగులు ఇతర స్పేర్‌పార్టులు కూడా లేని పరిస్థితి చాలా డిపోల్లో కనిపిస్తోంది. దీంతో పాత బస్సుల నుంచి స్పేర్‌పార్టులు వేరు చేయడం, రెండు బస్సులు షెడ్డుకు వస్తే ఒకదానివి తీసి ఇంకోదానికి వేసి బస్సును సిద్ధం చేస్తున్నారు. ఫలితంగా సర్వీసుల సంఖ్య కూడా తగ్గుతోందని ఉద్యోగులు చెబుతున్నారు. దీనికి తోడు డొక్కు బస్సులన్న విషయాన్ని పక్కకుపెట్టి అధికారులు మైలేజీ పెంచాలని ఉద్యోగులపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నట్లు వారు వాపోతున్నారు. తక్షణం బస్సుల సంఖ్య పెంచకపోతే పరిస్థితి దిగజారుతుందని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. కాగా ప్రభుత్వం మార డంతో ఆర్టీసీ కష్టాలు కొంతైనా తీరకపోతాయా అని ఉద్యోగులు, అధికారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

రూ. 3.69 కోట్లు స్వాహా

- మున్సిపాల్టీ సొమ్ము మింగేశారు
- 41 మంది పేర్లతో అడ్డగోలుగా దోచేశారు
- ఐదేళ్లుగా కాంట్రాక్టరు.. కాంట్రాక్ట్ ఉద్యోగి ఒకరే
- కాంట్రాక్టు ఉద్యోగుల పేరిట వైసీపీ కార్యకర్తలకు జీతాలు



నరసరావుపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో అక్రమాలకు అంతే లేకుండా పోయాయి. అధికార పార్టీ నాయకులు, అధికారులు కలిసి అందినకాడికి దోచుకున్నారు. నరసరావుపేట మున్సిపాల్టీలో చోటు చేసుకున్న ఆర్థిక అక్రమాలు ఒక్కోటి వెలుగులోకి వస్తున్నాయి. వైసీపీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్ట్ ఉద్యోగుల అవతారమెత్తి ప్రజాధనాన్ని జేబులో వేసుకున్నారు. ఇంజనీరింగ్, పారిశుధ్య, ప్రణాళికా విభాగంలో వైసీపీ నేతలు, కార్యకర్తలను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పేర్లు నమోదు చేశారు. అయితే వారెవ్వరూ విధులకు రారు. కొందరు పార్టీ కార్యక్రమాలు, మరికొందరు సొంత పనులు చేసుకుంటారు. అయితే వీరంతా విధులకు హాజరు అవుతున్నట్లు హాజరు నమోదు చేస్తారు. నెల తిరిగే సరికి ఠంచన్‌గా వారికి జీతాలు చెల్లిస్తారు. ఇలా 41 మంది వైసీపీ శ్రేణులు పని చేయకుండానే మున్సిపాల్టీ నుంచి అప్పనంగా జీతాలు తీసుకుంటూ జల్సా చేశారు. వీరికి అధికారులు కొమ్ముకాశారు. ఈ స్కాంలో ఓ అధికారి చక్రం తిప్పారని సమాచారం. తాజాగా ప్రభుత్వం మారడంతో కాంట్రాక్ట్ ఉద్యోగుల పేరుతో జరిగిన నిధుల స్వాహా వెలుగుచూసింది. సదరు వ్యక్తుల జాబితా మున్సిపల్ కార్యాలయం నుంచి బయటకు వచ్చింది. 41 మంది పేరుతో రూ.3.69 కోట్లు స్వాహా చేసిన వైనం వెలుగు చూడటంతో అక్రమార్కులు ఖంగుతిన్నారు. జాబితా బయటకు ఎలా వచ్చిందని, ఏ ఉద్యోగి ఇచ్చాడని వారు విచారిస్తున్నారు. ఓ ఉద్యోగిపై సుదీర్ఘ కాలం ఇక్కడ పని చేసిన ఓ అధికారి మండిపడ్డట్టు సమాచారం.

● ప్రశ్నించిన అధికారులపై వేటు

నాటి అధికార పార్టీ నేతలు సాగించిన ఈ దందాను ప్రశ్నించిన కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్లను బదిలీ చేశారు. తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో అధికార పార్టీ నేతలు జేబు సంస్థగా మున్సిపాల్టీని వాడుకున్నారు. పని చేయకుండా జీతాలు ఎలా చెల్లిస్తామని ప్రశ్నించిన కమిషనర్, ఇంజనీర్లు 12 మందిని బదిలీ చేయించిన అధికార పార్టీ నేతలు అక్రమాలను అప్రతిహతంగా కొనసాగించారు. ఐదేళ్లలో ఆరుగురు కమిషనర్లను బదిలీ చేయించి వైసీపీ నేతలు అరుదైన రికార్డును సృష్టించారు. నేతల అక్రమాలకు ఊతం ఇచ్చిన ఓ అధికారికి మాత్రం పూర్తి కాలం పనిచేసే అవకాశం కల్పించారు.

జీతం మున్సిపాల్టీలో.. పని అధికారుల ఇళ్లలో

వైసీపీ నేతలు మున్సిపాల్టీని జేబు సంస్థగా వాడుకుని ప్రజాధనాన్ని దోచుకోగా.. పలువురు ఉన్నతాధికారులు యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడ్డారు. పల్నాడు జిల్లా ఏర్పాటు చేసిన నాటి నుంచి ఉన్నతాధికారులు మున్సిపల్ కార్మికుల చేత వారి ఇళ్లలో ఊడిగం చేయించుకుంటున్నారు. ఇలా 40 మంది కార్మికులు మున్సిపాల్టీలో హాజరు వేయించుకుని పారిశుధ్య పనులను గాలికి వదిలేసి ఉన్నతాధికారులు ఇళ్లలో పనులకు వెళుతున్నారు. ఓ ఉన్నతాధికారి ఇంట్లో దాదాపు 15 మంది కార్మికులు పని చేస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. మరో జిల్లా స్థాయి ఉన్నతాధికారి ఇంట్లో ఐదుగురు.. ఇక్కడి నుంచి బదిలీ అయిన డివిజన్ స్థాయి అధికారి ఇంట్లో ఇద్దరు, మరో డివిజన్ స్థాయి అధికారి ఇంట్లో నలుగురు, జిల్లా కార్యాలయంలో ఐదు గురు కార్మికులు, ఓ రాజకీయ నేత ఇంట్లో ఐదుగురు ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారు. మున్సిపల్ అధికా రుల ఇళ్లలో మరి కొందరు పనిచేస్తు న్నారు. ఉన్నవారి లో 40 మంది వరకు విధులకు గైర్హాజరుతో పారిశుధ్య పనులు కుంటుపడు తుండటంతో పట్టణంలో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఉన్నతాధికారులు వారిళ్లలో వారు జీతాలు చెల్లించి పనులకు నియమించు కోవాలి. లేదా ప్రభుత్వం చెల్లించే సొమ్ముతో పనులకు కార్మికులను నియమించు కోవాలి. ఈ రెండింటిని వదిలేసి మున్సిపల్ కార్మికులను అక్రమంగా వినియోగించుకోవడం దారుణమన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తీసుకోవాల్సిన అధికా రులే అక్రమాలకు పాల్పడు తుండటం గమనార్హం. అధికారుల ఇళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు మున్సిపాల్టీ రూ.8.40 లక్షలు వేతనం చెల్లిస్తోంది. అంటే దాదాపు ఏడాదికి రూ.కోటి వరకు అధికారుల ఇళ్లల్లో పనులు చేసే కార్మికుల కు చెల్లిస్తుం డటం గమనార్హం.



రహదారిపై పేరుకుపోయిన వ్యర్థాలు

సాధించారు.. జవాబుదారీగా ఉందాం

చీరాల ఎమ్మెల్యే కొండయ్యతో లోకేశ్

చీరాల, జూన్ 7: 'రాష్ట్ర ప్రజలు మనపై నమ్మకం పెట్టుకున్నారు. మీరు చీరాల నియోజకవర్గంలో ప్రతిష్ఠాత్మక విజయం సాధించారు. ప్రజలకు జవాబుదారీగా ఉందాం..' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్యతో అన్నారు. శుక్రవారం కొండయ్య, మేనల్లుడు సినీ హీరో నిఖిల్ సిద్ధార్థతో కలిసి ఉండవల్లిలో లోకేశ్‌ను కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



అనుమానంతో.. అంతమొందించాడు

భార్యను కత్తితో నరికి చంపిన భర్త

చినగంజాం, జూన్ 7: అనుమానంతో భార్యను కత్తితో నరికి చంపిన భర్త ఉదంతం చినగంజాం పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. చినగంజాం పంచాయతీ మహాలక్ష్మి కాలనీకి చెందిన కత్తి దుర్గ(30)ను భర్త శ్రీను కత్తితో మెడపై నరికి హత్య చేశాడు. అదేకాలనీకి చెందిన మల్లవరపు అంజయ్య, రాఘవమ్మలకు ముగ్గురు కుమార్తెలు. వీరిలో రెండో కుమార్తె దుర్గను అదే కాలనీకి చెందిన కత్తి శ్రీనుకు ఇచ్చి 15 ఏళ్ల క్రితం వివాహం చేశారు. వారు కూడా ఇదే కాలనీలో ఉంటున్నారు. దుర్గకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రెండు నెలల నుంచి అనుమానంతో మద్యానికి బానిసై భార్యతో గొడవలు పడుతూ వేధిస్తున్నాడు. దీంతో ఆమె తన రెండో కుమార్తె దివ్యను తీసుకుని నెల క్రితం పుట్టింటికి వచ్చింది. శుక్రవారం వేకువజామున తల్లిదండ్రులు చేపల వేటకు వెళ్లగా ఇంట్లో దుర్గ ఉంది. అదే సమయంలో వచ్చిన శ్రీను భార్యతో గొడవ పెట్టుకుని కత్తితో పొడిచి హత్య చేశాడు. కుమార్తె దివ్య ఈ సంఘటన చూసి పెద్దగా కేకలు వేయడంతో శ్రీను పరారయ్యాడు. దుర్గ తల్లి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



మృతి చెందిన దుర్గ (పాత చిత్రం)

బాలాజీ నాయక్ మృతిపై వస్తున్న ప్రచారాలు అవాస్తవం



మాట్లాడుతున్న డీఎస్పీ మురళీకృష్ణ , సీఐ రాజశేఖర్ రెడ్డి

మార్టూరు, జూన్ 7: మార్టూరులో గురువారం కూరగాయల మార్కెట్ సమీపంలో మృతి చెందిన సుగాలికాలనీ వాసి ముదావత్ బాలాజీ నాయక్ మృతిపై కొన్ని సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలు అవాస్తవాలని డీఎస్పీ మురళీ కృష్ణ తెలిపారు.శుక్రవారం రాత్రి మార్టూరు స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మార్టూరులోని సుగాలికాలనీకి చెందిన బాలాజీనాయక్ గురువారం ఉదయం రోడ్డు పక్కన చనిపోయిఉన్నాడని పోలీసులకు సమాచారం అందించారన్నారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి బాలాజీ నాయక్ మృతదేహాన్ని పూర్తిగా పరిశీలించారన్నారు. అతని ఒంటిపై ఎలాంటి గాయాలు లేవన్నారు.

మృతుడు బుధవారం సాయంత్రం సుగాలికాలనీ నుంచి బాలాజీ నాయక్ వారికాలనీకి చెందిన నాగరాజు అనే వ్యక్తి ఆటోలో మార్టూరు కూరగాయల మార్కెట్‌కు వచ్చాడన్నారు.అతను మద్యం సేవించి ఉండటం వలన నడుచుకుంటూ వెళుతూ రోడ్డు మార్జిన్‌లో పడి మృతిచెంది ఉంటాడని డీఎస్పీ తెలిపారు.ప్రమాదవశాత్తూ జరిగిన మృతిగా కేసు నమోదు చేశామన్నారు. అయితే బాలాజీ నాయక్ మృతిపై కొందరు సామాజిక మాధ్యమాలలో, మీడియా గ్రూపులలో అసంబంధమైన సమాచారం ప్రచారం చేస్తున్నారని, అవి వాస్తవాలు కాదన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించేవిధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మృతునికి సంబంధిదించి పూర్తిస్థాయి దర్యాప్తు చేసి బంధువులకు త్వరలోనే వివరాలను వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్య కారణాలతో సెలవులో వైసీపీ సర్పంచ్


ఈవోఆర్డీకి సెలవు పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ మహాలక్ష్మమ్మ

బల్లికురవ, జూన్ 7: మండలంలోని ఉప్పుమాగులూరు వైసీపీ మద్దతు దారు అయిన పసుమర్తి మహాలక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యం కారణాలతో విధులకు ఏడాది వరకు సెలవు పెట్టారు. శుక్రవారం సర్పంచ్ మహాలక్ష్మమ్మ బల్లికురవ మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వచ్చి ఈవోఆర్డీ సుమతికి సెలవు పత్రాన్ని అందజేశారు. అనంతరం బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్‌ను కూడా కలిసి తన సెలవు పత్రాన్ని అందజేశారు. ఉప్పుమాగులూరు పంచాయతీ ఎన్నికల సందర్భంగా టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య మూడేళ్ల క్రితం ఒప్పందం కుదిరింది. అప్పట్లో ముందుగా వైసీపీ తరఫున పోటీలో ఉన్న పసుమర్తి మహాలక్ష్మమ్మకు రెండున్నరేళ్లు, టీడీపీ మద్దతు దారు అయిన ఉప్పుమాగులూరు శాంతికి రెండున్నరేళ్లు సర్పంచ్‌గా ఉండేలా ఒప్పందం పెద్దల సమక్షంలో కుదిరింది. అప్పట్లో టీడీపీ మద్దతుదారుకు ఉప సర్పంచ్ పదవి ఇచ్చారు. అనుకున్న ప్రకారం గత ఆగస్టులో వైసీపీ మద్దతు సర్పంచ్ మహాలక్ష్మమ్మ పదవి నుంచి తప్పుకోవాల్సి ఉండగా అందుకు వైసీపీ నేతల ఒత్తిడితో ససేమిరా అన్నారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావటంతో గత ఒప్పందం అమలుకు వైసీపీ నేతలే ముందుకు వచ్చి సర్పంచ్ మహాలక్ష్మమ్మతో సెలవు పెట్టించారు. టీడీపీమద్దతు దారు అయిన ఉపసర్పంచ్ ఉప్పుమాగులూరు శాంతికి సర్పంచ్ బాధ్యతలు త్వరలో అప్పగించనున్నారు.

భైరవకోనలో ప్రత్యేక పూజలు

సీఎస్‌పురం(పామూరు), జూన్ 7: సీఎస్‌పురం మండలం భైరవకోనలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి శుక్రవారం త్రిముఖ దుర్గాంబ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చ కులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో మొక్కలు నాటారు. జలపాతాన్ని పరిశీలించారు. కార్యక్రమాల్లో దేవస్థాన ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్‌లు జి.వెంకట్రామరాజు, ముప్పాళ్ల నరసరాజు, టీడీపీ నాయకులు వెంకట్రారాజు, విక్రం, రాచమళ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పదవి దక్కేనా?

» ఉమ్మడి జిల్లా నేతలపై బాబుకు ప్రత్యేక అభిమానం » ఐదేళ్లుగా సమష్టి పనితీరు, మహానాడు నిర్వహణ కారణం
» ఐదుగురు ఎమ్మెల్యేలపై ప్రత్యేక దృష్టి » పరిశీలనలో ముందున్న రవికుమార్, స్వామి పేర్లు

టీడీపీ కూటమి ప్రభుత్వ మంత్రివర్గంలో జిల్లాకు అవకాశం లభిస్తుందా? లేదా? అసలు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన తీసుకుంటారా? కొత్త జిల్లాల లెక్కన తీసుకుంటారా? ఈ రెండు అంశాలపై ప్రజల్లోనూ, ప్రధానంగా రాజకీయవర్గాల్లోనూ విస్తృత చర్చ ప్రారంభమైంది. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రాతిపదికన ఒక్కరికైనా అవకాశం దక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించనున్నారు. కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు ఈ నెల 18న జరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారంలో ఉంది. అందులో టీడీపీ చేరి కొన్ని మంత్రి పదవులు తీసుకోనుంది. తదనుగుణంగా రాష్ట్రమంత్రివర్గ కూర్పు ఉండనుంది. ఈనేపథ్యంలో ఈనెల 12న చంద్రబాబుతో కలిసి రాష్ట్ర కేబినెట్ ప్రమాణ స్వీకారం ఉండకపోవచ్చని తెలుస్తోంది. అందుకు మరో తేదీని నిర్ణయించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10చోట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన రెండు స్థానాల్లోనూ స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. పైగా ఒంగోలు లోక్‌సభతోపాటు, బాపట్ల లోక్‌సభ స్థానం టీడీపీకి దక్కడంలో కూడా ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి లభించిన ఆధిక్యతలు ప్రధానంగా దోహదపడ్డాయి. వీటికితోడు గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ జిల్లాలో టీడీపీ నాయకత్వం సమష్టిగా పనిచేసింది. అనేక సందర్భాల్లో అందరూ ఒక మాటగా ముందడుగు వేయడం కూడా అధిష్ఠానంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. అనేక సందర్భాల్లో ఆ విషయాన్ని ఆపార్టీ అధినేత చంద్రబాబు పదేపదే ప్రస్తావించారు. క్లిష్టసమయంలో ఒంగోలులో మహానాడును దిగ్విజయం చేయడంలోనూ ఉమ్మడి జిల్లా నేతల కృషి అమోఘం.

కలిసి పనిచేశారు..

యువగళం పాదయాత్ర సందర్భంలోనూ ఉమ్మడి జిల్లాలో టీడీపీ నాయకులు కలిసి సాగి దిగ్విజయం చేశారు. ఇక్కడి టీడీపీ నాయకుల పనితీరు చంద్రబాబులో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. అసెంబ్లీలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొండపి ఎమ్మెల్యే స్వామికి గుర్తింపు లభించింది. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో పార్టీ బాధ్యతలను మోయడంతోపాటు కొత్త జిల్లాలో పార్టీని ముందుకు నడపడంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషిని బాబు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ పట్ల అంకితభావం, కార్యక్రమాల నిర్వహణలో కనిగిరిలో గెలుపొందిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి పాత్రకు అటు చంద్రబాబు ఇటు లోకేష్‌లు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో దామచర్ల జనార్దన్ చేసిన కృషిని గౌరవిస్తూ పార్టీలో సముచితస్థానం కల్పించారు. వీటికితోడు వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను, ఆర్థికపరమైన నష్టాలను అధిగమించి పార్టీలో కొనసాగటంతోపాటు అందర్నీ సమన్వయం చేయడంలో గొట్టిపాటి రవికుమార్ పాత్రను అటు బాబు, ఇటు లోకేష్ గుర్తించి గౌరవించారు. ఈ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని మరికొన్ని స్థానాల అభ్యర్థుల ఎంపికకు చేయూతనివ్వడంతోపాటు ఆర్థికపరమైన అంశాలను సమకూర్చడంలో రవికుమార్ సముచిత పాత్ర పోషించారు. వీటన్నింటితోపాటు వైసీపీకి కంచుకోటగా భావిస్తున్న గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో ఈ పర్యాయం టీడీపీ అభ్యర్థులు సంచలన విజయం సాధించారు.

ఒక్కరికైనా అవకాశం

ఈ పరిస్థితులన్నీ పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో ఒక్కరికైనా మంత్రివర్గంలో అవకాశం కల్పించవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో సీఎం కాకుండా 25 మందితోనే మంత్రివర్గం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం టీడీపీ కూటమిలోనే జనసేన, బీజేపీలకు కూడా కేబినెట్‌లో అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. పైగా జనసేన తరఫున పోటీచేసిన 21మంది గెలుపొంది ఉన్నారు. బీజేపీ తరఫున ఏడుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఆ రెండు పార్టీలకు మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉంది. దీంతో మంత్రివర్గంలో టీడీపీకి లభించే స్థానాల సంఖ్య తగ్గిపోతుంది. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయాన్ని కూడా సాధించింది. చివరకు రాయలసీమలో అందునా జగన్ సొంత జిల్లా అయిన వైఎస్సార్ కడపలో కూడా టీడీపీ అభ్యర్థులు సంచలన విజయాలు సాధించారు. దీంతో మంత్రివర్గంలో టీడీపీ సంఖ్య తగ్గటంతోపాటు జిల్లాల వారీ పోటీ కూడా పెరుగుతుంది. మొత్తం పరిస్థితిని పరిశీలిస్తే కనీసం ఉమ్మడి జిల్లా కోటాలో ఒక్కరికైనా చాన్స్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

అవకాశం ఎవరికి దక్కేను!

జిల్లాలో ఒకరికి అవకాశం ఇచ్చినా అది ఎవరికి దక్కుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. కమ్మ సామాజికవర్గంలో గొట్టిపాటి రవికుమార్, దామచర్ల జనార్దన్, ఏలూరి సాంబశివరావు, ఎస్సీ సామాజికవర్గంలో స్వామి, రెడ్డి సామాజిక వర్గంలో డాక్టర్ ఉగ్ర పేర్లు పరిశీలనకు రావచ్చని అంచనా. టీడీపీ అధిష్ఠానంలోని కొందరు ముఖ్య నాయకుల సమాచారం మేరకు ఈ ఐదు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో వివిధ కారణాలతో గొట్టిపాటి రవికుమార్, స్వామి పేర్లను ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కింద ఒకరికే అవకాశం ఇస్తే తొలి ప్రాధాన్యం కింద రవికుమార్, మలి ప్రాధాన్యం కింద స్వామి పేర్లను పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆకార్యక్రమానికి ప్రధానితోపాటు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు, నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు ఈనెల 18న కేంద్ర కేబినెట్ ప్రమాణ స్వీకారం చేయనుంది. అందులో టీడీపీ కూడా చేరితే తదనుగుణంగా రాష్ట్ర కేబినెట్ కూర్పు జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈనెల 12న చంద్రబాబుతో కలిసి రాష్ట్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసే అవకాశం కన్పించడం లేదు. కేంద్రమంత్రివర్గం ఏర్పాటు అనంతరం మరోరోజు రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని భావిస్తున్నారు.

కేంద్రంలో మాగుంటకు చాన్స్ దక్కేనా?

కేంద్రంలో మోదీ సారథ్యంలో ఏర్పడే ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ చేరనుంది. తదనుగుణంగా కేంద్ర మంత్రివర్గంలో మంత్రి పదవులు టీడీపీకి ఇవ్వబోతున్నారు. రాష్ట్రంలోని 16 మంది తెలుగుదేశం ఎంపీల్లో ఎవరికి అవకాశం వస్తుందనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. సీనియర్ పార్లమెంట్ సభ్యుడైన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి కూడా అవకాశం దక్కవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. శుక్రవారం ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మాగుంట ప్రత్యేకంగా కలిసి మాట్లాడినట్లు కూడా తెలుస్తోంది. మాగుంట ఐదోసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

కేంద్ర మంత్రివర్గంలో టీడీపీ నుంచి ముగ్గురు లేక నలుగురికి అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారు. అందులో బాగంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి ఒకరికి చోటు ఖాయమంటున్నారు. ఈనేపథ్యంలో మాగుంట పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంలో ఇప్పటి వరకు చంద్రబాబు గుంభనంగా వ్యవహరిస్తున్నారు. ఆయన శుక్రవారం రాత్రి ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కానీ, శనివారం కానీ పార్టీలోని ముఖ్యులతో కేంద్ర మంత్రివర్గంలో చేరిక, మంత్రి పదవులు తీసుకునే అంశం, ఎవరికి అవకాశం కల్పించాలన్న విషయంపై అభిప్రాయాలు తెలుసుకోవచ్చని భావిస్తున్నారు. దీంతో మాగుంట కూడా తనవంతు ప్రయత్నాలను ప్రారంభించడమే కాక ఢిల్లీలో చంద్రబాబును కలిసినప్పుడు ఇదే అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది.

ఖరీఫ్‌కు సానుకూలం

» తాజా వర్షాలతో పరిస్థితి ఆశాజనకం
» ఈనెల తొలివారంలోనే 32.4 మి.మీ సగటు వర్షపాతం
» సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు
» పిడుగుపాటుకు చిలంకూరులో ఒకరు మృతి

ఒంగోలు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈఏడాది ఖరీఫ్ సీజన్‌కు సానుకూల వాతావరణం ఏర్పడింది. పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే కొన్నిచోట్ల దుక్కులు దున్ని తొలకరి పైర్లను వేస్తుండగా, తాజా వర్షాలతో రానున్న వారం రోజుల్లో ముఖ్యమైన ఖరీఫ్ పంటల సాగును కూడా ప్రారంభించనున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం లక్షా 76వేల హెక్టార్లు కాగా, తొలకరి పైర్లుగా భావించే సజ్జ, నువ్వు, పెసర వంటివి సుమారు 12వేల హెక్టార్లలో వేస్తారు. జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పైర్లతోపాటు పశుగ్రాస పంటలు మరో ఆరేడు వేల హెక్టార్లలో సాగు చేస్తారు. వీటి సాగు మే రెండో పక్షంలో కురిసే వర్షాలపై ఆధారపడి ఉంటుంది.

ఈ ఏడాది మేలో ఒక మోస్తరు వర్షాలు పడటంతో పలుచోట్ల తొలకరి పైర్లను రైతులు సాగు చేశారు. ఇక ఖరీఫ్‌లో కంది, పత్తి, వరి ముఖ్యమైన పంటలు కాగా జూన్ రెండో పక్షం నుంచి ఆగస్టు తొలిపక్షం వరకు కంది, పత్తి, ఆ తర్వాత వరిసాగు చేస్తారు. జిల్లాలో అత్యధికంగా 86వేల హెక్టార్లలో కంది, 33వేల హెక్టార్లలో పత్తి సాగువుతుంది. మరో 15వేల హెక్టార్లలో వరి, పదివేల హెక్టార్లలో జొన్న, మొక్కజొన్న, రాగి వంటి ఆహార పంటలు, దాదాపు ఆరు వేల హెక్టార్లలో నూనెగింజలు, మరో నాలుగువేల హెక్టార్లలో అపరాల సాగు జరుగుతుంది. వరి మినహా ఇతర ఖరీఫ్ పంటల సాగు జూన్ ఆరంభం నుంచి కురిసే వర్షాలపై ఆధారపడి ఉంటుంది. తీవ్రమైన ఎండ ఉండే రోహిణికార్తె ముగిసి మృగశిర కార్తె వచ్చే సరికి వర్షాలు ప్రారంభమైతే మంచి సీజన్‌గా భావించి దుక్కులు దున్ని ఏరువాక పౌర్ణమి నుంచి పంటల సాగు చేపడతారు. అలాంటి సానుకూల వాతావరణం ఈ ఏడాది కనిపిస్తోంది. రోహిణి కార్తెలో రెండు, మూడు రోజులు మినహా పెద్దగా ఇబ్బంది పెట్టే రీతిలో ఎండలు లేకపోవడం కొంత ఊరట కలిగించింది. దీంతో పాటు వర్షాలు కూడా పడ్డాయి.

ఈనెల తొలివారంలోనే మంచి వర్షాలు

రోహిణికార్తె శుక్రవారంతో ముగిసి మృగశిర కార్తె ప్రారంభమైంది. ఈనెల తొలివారంలో జిల్లాలో మంచి వర్షాలే పడ్డాయి. జూన్ సాధారణ వర్షపాతం 58.09 మి.మీ కాగా, తొలివారంలోనే సుమారు 32.40 మి.మీ వర్షపాతం నమోదైంది. గరిష్ఠంగా త్రిపురాంతకం మండలంలో 124.49 మి.మీ కురిసింది.

పుల్లలచెరువు మండలంలో 90.8, తర్లుబాడులో 96.20, హనుమంతునిపాడులో 78.60, కురిచేడులో 78.40, టంగుటూరులో 65.0, పీసీపల్లిలో 51.2, వైపాలెంలో 48.3, వెలిగండ్లలో 45.20 మి.మీ వర్షపాతం నమోదైంది. పలు ఇతర మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. మృగశిర కార్తె వచ్చిన శుక్రవారం కూడా జిల్లాలో జల్లులు పడ్డాయి.

వాగులు, వంకల్లో జలకళ

తాజా వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకల్లోకి నీరుచేరి జలకళ కనిపిస్తోంది. కొన్నిచోట్ల భూములు బాగా పదునెక్కాయి. దీంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈనెల 22న ఏరువాక పౌర్ణమి కాగా అదే రోజు ఆరుద్రకార్తె కూడా రానుంది. దీంతో ఏరువాక పౌర్ణమి నుంచి మరింత విస్తారంగా పంటలు సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌పై రైతులు ఒకింత ఆశగా కనిపిస్తున్నారు. ఇదిలా ఉండగా పామూరు మండలం చిలంకూరులో పశువుల పాకపై పిడుగు పడి గంధం థామస్ (55)తోపాటు మూడు గేదెలు మృతి చెందాయి.

ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి

» రాష్ట్రంలోనే జిల్లాలో అత్యధిక శాతం ఓటింగ్
» కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు (కలెక్టరేట్), జూన్ 7 : జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని స్పందన హాలులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఈనెల 4వతేదీ కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు ఎన్నికల నిర్వహణలో వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు, భాగస్వామ్యం మరువలేనిదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాలో 88.52శాతం పోలింగ్ నమోదైందన్నారు. సీ విజిల్ ద్వారా 1,157 ఫిర్యాదులు రాగా 97శాతం మేర పరిష్కరించామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో రూ.7.22 కోట్ల విలువైన నగదు, వివిధ వస్తువులను సీజ్ చేశామన్నారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగిసిందని చెప్పారు.

నిష్పక్షపాతంగా పనిచేశాం: ఎస్పీ సుమిత్

పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని శాఖల అధికారులు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ఎస్పీ గరుడ సుమిత్ అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పోలీసు శాఖలో ఉన్న హోంగార్డు నుంచి వివిధ స్థాయిల్లో అధికారుల వరకూ అందరూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్నివర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

డీబీటీ ద్వారా ఉపకారవేతనం

ఒంగోలు(విద్య), జూన్ 7: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైన విద్యార్థులకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో విద్యార్థి బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు జమ అవుతుందని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2019, 2020, 2021, 2022 సంవత్సరాల్లో ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికై ప్రస్తుతం 9నుంచి ఇంటర్ వరకు చదువుతూ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో రెన్యువల్ చేసుకుని ఇంకా స్కాలర్‌షిప్ మొత్తాలు జమ కాని విద్యార్థులకు వారి మొబైల్ నెంబరును న్యూఢిల్లీలోని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నుంచి మేసేజ్‌లు పంపించారన్నారు. ఆ మేసేజ్‌లు పొందిన విద్యార్థులకు వెంటనే తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ సీడింగ్ చేయించుకొని డీబీటీ ద్వారా నగదు జమయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకపోతే నగదు జమ కాదని తెలిపారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల హెచ్ఎంలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాలో 6.3 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 7: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి మంచి వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 6.3మి.మీ వర్షపాతం నమోదైంది. టంగుటూరులో 65.0, తర్లుబాడులో 36.2, హనుమంతునిపాడులో 32.4, జరుగుమల్లిలో 22.8, వెలిగండ్లలో 20.0, పీసీపల్లిలో 17.2, ముండ్లమూరులో 14.2, సీఎస్‌పురంలో 10.2 మి.మీ వర్షం కురిసింది. మిగిలిన పలు మండలాల్లో మోస్తరు జల్లులు పడ్డాయి.

డ్వామా కార్యాలయం వద్ద ఫ్లెక్సీల కలకలం

» పీడీ శీనారెడ్డికి స్వాగతం అంటూ వెటకారంగా ఏర్పాటు
» వైసీపీ ప్రభుత్వంలో నేతల కన్నా ఆయనే ఎక్కువ పెత్తనం చేసినట్లు ఆరోపణలు



డ్వామా కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ

ఒంగోలు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్ద పూర్వపు పీడీ శీనారెడ్డికి స్వాగతం అంటూ శుక్రవారం వెలసిన ఫ్లెక్సీలు కలకలం రేపాయి. ఎన్నికల సమయంలో ఇక్కడి నుంచి ఆయన బదిలీ కాగా కోడ్ ఎత్తివేసిన మరుసటి రోజు రాత్రే పీడీగా బాధ్యతలు స్వీకరణకు వస్తున్న శీనారెడ్డికి స్వాగతం అంటూ వ్యంగ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. అందులోనూ శీనారెడ్డి (ప్రకాశం జిల్లా సజ్జల రామకృష్ణారెడ్డి) అంటూ పేర్కొనడం విశేషం. వైసీపీ ప్రభుత్వ కాలంలో దాదాపు నాలుగున్నరేళ్లు డ్వామా పీడీగా పనిచేసిన శీనారెడ్డి వైసీపీ ప్రజాప్రతినిధి కన్నా ఎక్కువగా వ్యవహరించారన్న ఆరోపణలు సర్వత్రా ఉన్నాయి. మద్దిపాడు మండలానికి చెందిన శీనారెడ్డి సహకారశాఖ ఉద్యోగి కాగా వైసీపీ అధికారంలోకి వచ్చాక డిప్యుటేషన్‌పై డ్వామా పీడీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో వైసీపీ కీలక నేత అయిన బాలినేని శ్రీనివాసరెడ్డికి అత్యంత సన్నిహితునిగా చెప్పుకొనే శీనారెడ్డి.. డ్వామా అధికారులు, ఉద్యోగులపై కర్ర పెత్తనం చేయడంతోపాటు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. అనతికాలంలో డ్వామాలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ ఈదర మోహన్ ఇటీవల కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీవీ), కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదున సీవీవీ విచారణకు కూడా స్వీకరించింది.

వైసీపీ నేతగా వ్యవహరించినట్లు ఆరోపణలు

వైసీపీ ప్రభుత్వ కాలంలో శీనారెడ్డి అధికారిగానే కాక, ఆ పార్టీ క్రియాశీలక నేతగా వ్యవహరించరన్న ఆరోపణలు ఇటు అధికారులు, ఉద్యోగులు అటు వైసీపీ నేతల నుంచి కూడా వచ్చాయి. బాలినేని వంటి ముఖ్యనేతలను తప్ప ఇతర ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలను కూడా లెక్క చేయకుండా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. కాగా ఎన్నికల సమయంలో జిల్లాలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై టీడీపీ నేత దామచర్ల జనార్దన్ ఫిర్యాదు నేపథ్యంలో శీనారెడ్డి ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. అయితే తిరిగి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని, నేనే మళ్లీ పీడీగా జూన్ 6న వస్తానని పలువురు డ్వామా ఉద్యోగులతో తాను రిలీవ్ అయి వెళ్లేముందు శీనారెడ్డి అన్నారు. ఆయనకు సన్నిహితులుగా గుర్తింపు ఉన్న కొందరు ఉద్యోగులు పదేపదే ఆ ప్రస్తావన ఇతర ఉద్యోగుల వద్ద చేస్తూ వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం డ్వామా కార్యాలయం వద్ద శీనారెడ్డికి స్వాగతం పేరుతో ఫ్లెక్సీలు వెలియడం చర్చనీయాంశమైంది. వాటిని ఎవరు ఏర్పాటు చేశారన్నది బహిర్గతం కాలేదు. కానీ కొద్దిసేపటికే అన్ని ప్రాంతాల్లోని డ్వామా ఉద్యోగులకు సమాచారం చేరింది. సోషల్ మీడియాలోనూ వైరల్ అయ్యింది. వైసీపీ ఘోర పరాజయంపాలై టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో శీనారెడ్డి వ్యవహార శైలిపై అసంతృప్తితో ఉన్న వారు ఇలా వ్యగ్యంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉండవచ్చన్న చర్చ సాగుతోంది. అదలా ఉంచితే ఒక అధికారి పేరుతో ఇలాంటి ఫ్లెక్సీలు వెలవడడాన్ని బట్టి చూస్తే వైసీపీ ప్రభుత్వ కాలంలో అధికారులు ఎంత బరితెగించి పనిచేశారన్నది స్పష్టమవుతోంది.

మార్టూరులో టీడీపీ విజయోత్సవ ర్యాలీ

మార్టూరు, జూన్7: తెలుగుదేశం కూటమి అభ్యర్థిగా పర్చూరు నియోజకవర్గం నుంచి మూడోసారి శాసనసభ్యునిగా ఏలూరి సాంబశివరావు పోటీచేసి విజయం సాధించడంతో మార్టూరు లోని పార్టీశ్రేణులు శుక్రవారం రాత్రి విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకార్యాలయం వద్ద నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నతర్వాత ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ డీజేలతో యువత కేరింతలు కొడుతుండగా గ్రామంలోని ప్రధాన కాలనీల్లో ఊరేగింపుచేశారు. తొలుత పార్టీకార్యాలయం నుంచి పెద్ద అండర్‌పాస్ ద్వారా సంపత్ నగర్ మద్దిసీతాదేవికాలనీ తర్వాత సర్వీసురోడ్డుగుండా అంబేడ్కర్‌నగర్, క్వారీగుంతలు అనంతరం కొణిదెన రోడ్ నుంచి గన్నవరం రోడ్ ద్వారా తూర్పుబజారు వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం బొడ్డురాయిసెంటరు నుంచి బలరాంకాలనీ, పడమర బజారు నుంచి నాగరాజుపల్లి సెంటరు ద్వారా పార్టీ కార్యాలయంవరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో నాయకులు కామినేని జనార్దన్, షేక్ రజాక్, కన్నెగంటి శ్రీనివాసరావు, జంపని శ్రీను, కమ్మ శివనాగేశ్వరరావు, గుర్రం శ్రీను, తాటి నాగేశ్వరరావు, తొండెపు ఆదినారాయణ,అద్దేటి అనిల్ కుమార్, తగెడ్ల అంజనేయులు, అరుణ్ కుమార్,షేక్ పరూక్ పోలూరి సింగయ్య మహిళలు ఉప్పుటూరి రమాదేవి శారద, రాధ, తదితరులు వందలాదిగా పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.


విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


ఇంకొల్లులో కురుస్తున్న వర్షం (ఇన్‌సెట్లో) రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ఇంకొల్లులో కుండపోత వర్షం

ఇంకొల్లు,జూన్ 7: ఇంకొల్లులో శుక్రవారం కుండపోత వర్షం కురిసింది. సుమారు గంటపాటు తెరిపిలేకుండా కురిసిన వర్షానికి రోడ్లు జలమయమైయ్యాయి. ఇస్లాంపేటలో మురుగునీరు, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు.డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. రోడ్లపై నీరు ప్రవహించడంతో వాహనదారులు సైతం ఇబ్బందులు పడ్డారు. పొలాల్లో కూడా నీరు నిలిచింది. రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడటంతో వ్యవసాయపనులు ప్రారంభించవచ్చుననే ఆశాభావంతో రైతులు ఉన్నారు.

వర్షంతో చల్లబడిన వాతావరణం

పంగులూరు :మండల కేంద్రమైన పంగులూరు పరిసర గ్రామాలలో శక్రవారం ఒక మోస్తరు వర్షం కురిసింది. వేసవి ఎండ వేడిమి, ఉక్కపోతతో తల్లడిల్లిన ప్రజలు వర్షంతో వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు. పంగులూరు, చందలూరు, కోటపాడు, కొప్పెరపాడు, తక్కెళ్ళపాడు, జనకవరం తదితర గ్రామాలలో ఉరుములతో కూడిన వర్షం కురిసింది. చందలూరులో కొన్ని గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.


చంద్రబాబు, కొండయ్య చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న హిజ్రాలు

చంద్రబాబుతో సామాన్యులకు భరోసా

చీరాలటౌన్, జూన్ 7 : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడితో సామాన్యులకు భరోసా ఉంటుందని పలువురు హిజ్రాలు అన్నారు. రాష్ట్రంలో విజయదుందుభి మోగించిన నారా చంద్రబాబునాయుడు, చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య చిత్రపటాలకు హిజ్రా సంఘాల ప్రతినిధులు శుక్రవారం స్థానిక గడియారస్తంభం కూడలిలో పాలభిషేకం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో సామాన్యులకు సంక్షేమాలు కరువయ్యాయని చెప్పారు. అరకొరగా బటన్ నొక్కారు కానీ వారిలోనే చాలామందికి నగదు జమ కాలేదన్నారు. ఆపార్టీ ప్రజలను తీవ్రంగా మోసగించినట్లు చెప్పారు. టీడీపీతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు కల్యాణి, రజని, జయ. సన, సుకన్య, ఆశా, అను, కవిత, ప్రియాంక, లత తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కొండయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న పలు విభాగాలకు చెందిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది

ఎమ్మెల్యే కొండయ్యకు అభినందనల వెల్లువ

చీరాల, జూన్ 7 : నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే కొండయ్యకు అభినందనలు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొండయ్యకు అభినందలు తెలిపేందుకు ఎన్డీఏ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పోటెత్తారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేయాలని తనను కలిసిన అధికారులు, సిబ్బందికి కొండయ్య సూచించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారిని పేరు,పేరున పలకరించారు. వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యాలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

ఏలూరికి నేతల అభినందనలు

- పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు

మార్టూరు, జూన్7: పర్చూరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఏలూరి సాంబశివరావుకు అభినందనలు, శుభాకాంక్షలను తెలియచేసేందుకు శుక్రవారం మండలంలోని ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయానికి వివిధ గ్రామాలనుంచి పార్టీనాయకులు,వివిధ విభాగాలకు చెందిన అధికారులు తరలివచ్చారు. మండలంలోని రాజుగారిపాలెం నుంచి మాజీ సర్పంచ్ ఉప్పలపాటి తిరుపతిరాజు, మాజీ ఉపసర్పంచ్ అచ్చిరాజు, చింతలపూడి శ్రీను, కొల్లేపల్లి శ్రీనివాసరాజులతోపాటు మార్టూరు గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షులు తగెడ్ల అంజనేయులు తదితరులు ఏలూరి సాంబశివరావుకు అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా రాజుపాలెం గ్రామంనుంచి అడుసుమల్లి నాగశ్రీహర్ష, అడుసుమల్లి శ్రీనివాసరావు, ఆళ్ల సాంబయ్యలతో పాటు ఏఎంసీ మాజీ చైర్మన్ జాష్టి వెంకటనారాయణ తదితరులు ఏలూరికి శుభాకాంక్షలను తెలిపారు. ఇక మార్టూరు మండల తహసీల్దారు సంధ్యశ్రీ,ఆర్ఐ రహమాన్ బాషా, ఎంపీడీవో నితిన్, హౌసింగ్ ఏఈ విజయానందలతోపాటు విద్యుత్ అధికారులు కిరణ్ వెలుగు ఏపీఎం రాజారత్నం తదితరులు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. అంతేగాకుండా మార్టూరు, యద్దనపూడి మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు, మురళి,లక్ష్మీ భాగ్యరాజా , హరిబాబు తదితరులు ఏలూరి సాంబశివరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వ్యవసాయ , వెలుగు , హౌసింగ్ అధికారులు తదితరులు క్యాంపు కార్యాలయానికి వచ్చి కలిశారు.

నేడు రేపు అందుబాటులో ఉండని ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శని, ఆదివారాలు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండరని, ఈ కారణంగా ఆయన్ను అభినందించడానికి వచ్చే పార్టీనాయకులు, కార్యకర్తలు గమనించాలని క్యాంపు కార్యాలయ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.


ఏలూరి సాంబశివరావుకు శుభాకాంక్షలను తెలియజేస్తున్న రాజుగారిపాలెం నేతలు


ఏలూరికి శుభాకాంక్షలు తెలుపుతున్న విజయ్ కుమార్

ఇసుకదర్శికి క్యూకట్టిన అధికారులు

పర్చూరు, జూన్ 7: మార్టూరు మండలం ఇసుకదర్శి ఏలూరి క్యాంపు కార్యాలయానికి అధికారులు, ఉద్యోగులు క్యూకట్టారు. పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించి ఏలూరి సాంబశివరావకు శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు పోటీపడ్డారు. దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అధికారులు అభిమానం చాటుకున్నారు. ఆరు మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు వెలుగు, పోలీసు, విద్యుత్‌శాఖ, పంచాయితీరాజ్‌శాఖ, వ్యవసాయశాఖ, హౌసింగ్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఏలూరిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాంపు కార్యాలయంలో అభిమానుల సందడి...

మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంపు కార్యాలయంలో తేదేపా కార్యకర్తలు నాయకులు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి హ్యాట్రిక్ విజేత ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో అభిమానులతో కార్యాలయం కిక్కిరిసింది.

నిరుపేదల్లో అన్నక్యాంటిన్‌లపై ఆశలు

గతంలో నిరంతరాయంగా సాగిన వైనం
రూ. 5 కే నాణ్యమైన భోజనం, అల్పాహారం
వైసీపీ రాకతో మూసివేత
నేడు టీడీపీ అధికారంతో మళ్లీ ఏర్పాటుపై ఆశాభావం

చీరాలటౌన్, జూన్ 7 : రాష్ట్రంలో టీడీపీ అఖండ మెజారిటీతో విజయం సాధించడంతో సామాన్యుల ఆశలు చిగురించాయి. అన్న క్యాంటిన్‌లకు తిరిగి పూర్వ వైభవం రానుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం నిరుపేద ప్రజల క్షుద్బాధ(ఆకలి కష్టాలు) తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.5కే అక్షయపాత్ర సహకారంతో నాణ్యమైన భోజనం, రూ. 5కే అల్పాహారం అందించింది. దీంతో చీరాలలో అప్పటి పాలకులు, అధికారులు పట్టణంలో అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అధిక సంఖ్యలో పార్సిల్ కార్యాలయాలు వాసవీ క్లాత్ మార్కెట్ సమీపంలో ఉండటంతో అటుగా లోడింగ్, అన్ లోడింగ్ చేసే కార్మికులు, రిక్షా పుల్లర్‌లు, అంతేకాకుండా సమీపంలో ఉన్న వస్త్ర వ్యాపారాల్లో పనిచేసే రోజువారి కూలీలు, యాచకులు, వృద్ధులకు అనుకూలంగా ఉండే విధంగా న్యాయ ఆలోచన చేశారు. వాసవీక్లాత్ మార్కెట్ సమీపంలో అత్యంత వైభవంగా భవనాన్ని ఏర్పాటు చేసి క్యాంటిన్‌లు ప్రారంభించారు. దీంతో అక్కడ నిత్యం సన్న బియ్యంతో భోజనం, కూర, పచ్చడి, సాంబారు, పెరుగు వంటివి ఎంతో నాణ్యమైన ఆహారం పేద కూలీలకు అందజేశారు. ఆ సమయంలో రోజూ నిత్యం సుమారు 500 మంది ఈ క్యాంటీన్‌లలో భోజనం చేసేవారు.అంతవరకు బాగానే ఉన్నా వైసీపీ అధికారంలోకి రావడంతో ఉన్నపాటుగా క్యాంటీన్‌లు మూతవేశారు. దీంతో రోజువారీ కూలీలు, యాచకులు, వృద్ధులు అన్నమో రామచంద్ర అంటూ రోదించారు. ప్రస్తుతం చీరాల ప్రాంతంలో భోజనం రూ.100, 110గా ఉంది. పైగా ఇక్కడికి యాచకులకు ఏమాత్రం అవకాశం ఉండదు. అంతేకాకుండా రోజువారీ కూలీ ఉదయం అల్పాహారానికి రూ.50, మధ్యాహ్న భోజనంకు రూ.100కు పైగా ఖర్చు చేస్తే ఇంటి భారం మరింత దయనీయంగా ఉండేది. అయితే


నాడు వైభవంగా ప్రారంభమైన అన్న క్యాంటిన్(ఫైల్)


నేడు సచివాలయంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం

టీడీపీ రాకతో అందరిలో ఆనందం
- అప్పల నాయుడు, రోజువారీ కూలీ



గతంలో బాడుగలు ఉన్నా లేకపోయిన రూ. 5కే నాణ్యమైన భోజనం చేశాం. తద్వారా ఎంతో ఆనందించాం. కానీ, వైసీపీ ప్రభుత్వం పూర్తిగా క్యాంటీన్‌లు మూసివేసి మా పొట్టకొట్టారు. ఆ సమయంలో కడుపు నింపుకునేందుకు నానా అవస్థలు పడ్డాం. టీడీపీ రాకతో క్యాంటీన్‌లకు పూర్వ వైభవం వస్తుంది. మాకు కడుపు నిండుతుంది.

అన్న క్యాంటిన్‌లతో కడుపు నింపుకున్నాం
- సత్యన్నారాయణ, రిక్షా పుల్లర్



నేను స్థానికంగా ఉన్న పార్సిల్ కార్యాలయంలో రోజువారీ కూలీగా పనిచేస్తున్నాను.ప్రస్తుతం కూలీ చేసుకుంటూ కనీసం రెండు పూటల కడుపు నింపుకునేందుకు జేబులు చూసుకుంటున్నాను. కానీ అన్నా క్యాంటీన్‌లు మళ్లీ వస్తాయనడంతో ఎక్కడ లేని ఆనందం వచ్చింది. అన్నా క్యాంటిన్‌లు సామాన్యులకు దేవాలయాలు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న వింజనంపాడు టీడీపీ నేతలు

యద్దనపూడి, (మార్టూరు) జూన్7: యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామానికి చెందిన టీడీపీ, తెలుగు యువత నాయకులు శుక్రవారం శ్రీశైలంలోని మల్లన్నను దర్శించుకున్నారు.పర్చూరు శాసనసభ్యుడిగా విజయం సాధించి హ్యాట్రిక్ గెలుపును పొంది పర్చూరు నియోజకవర్గంలో రికార్డు సృష్టించిన ఏలూరి సాంబశివరావుకు మల్లన్న ఆశీస్సులుఉన్నాయని, మల్లికార్జునస్వామికి స్వామి వారికి కృతజ్ఞతలు తెలియచేసేందుకు శ్రీశైలం వచ్చామని నాయకులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ పర్చూరు నియోజకవర్గం ఏలూరి సాంబశివరావు ఆ ధ్వర్యంలో అభివృద్ది చెందాలని మల్లికార్జునస్వామిని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు.


శ్రీశైలంలో వింజనంపాడు టీడీపీ నేతలు

మొక్కులు చెల్లించిన ఉప్పుమాగులూరు మాజీ సర్పంచ్

బల్లికురవ, జూన్ 7: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావడం, అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ గెలుపొందడంతో ఉప్పుమాగులూరు మాజీ సర్పంచ్ అమరనేని అంజనాదేవి, కాశీ వి శ్వనాథం పాదయాత్రగా వెళ్లి శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మకు మొక్కులు చెల్లించారు. బుధవారం సాయంత్రం ఉప్పుమాగులూరు గ్రామం నుంచి పాదయాత్రగా అనుచరులతో కలిసి వారు విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి చేరుకున్నారు. మార్గమధ్యంలో మంగళగిరి వద్ద యువనేత గొట్టిపాటి కమల కిషోర్(బాబి) పాదయాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలిపి అభినందించారు. ఈ పాదయాత్రలో గ్రామ టీడీపీ నాయకులు అమరనేని వినోద్ తదితరులు పాల్గొన్నారు.


విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ఉప్పుమాగులూరు మాజీ సర్పంచ్

మోకాళ్లపై గుణదల మేరీ మాత కొండపైకి..

మొక్కు తీర్చుకున్న టీడీపీ ఎస్సీ సెల్ నేత

అద్దంకి, జూన్7: టీడీపీ అధికారంలోకి రావటం, గొట్టిపాటి రవికుమార్ మరో సారి అద్దంకి ఎమ్మెల్యేగా గెలుపొందటంతో టీడీపీ ఎస్సీ సెల్ నేతలు మొక్కు తీర్చుకున్నారు. అద్దంకి పట్టణంలోని 18 వవార్డుకు చెందిన టీడీపీ ఎస్సీసెల్ నేత మున్నంగి పౌలు శుక్రవారం విజయవాడలోని మేరి మాత కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్లపై ఎక్కి మొక్కు తీర్చుకున్నారు.


మోకాళ్లపై విజయవాడలోని గుణదల మేరీ మాత కొండపైకి ఎక్కుతున్న అద్దంకి పట్టణ ఎస్సీ నేత

మిన్నెకల్లు నుంచి తిరుమలకు కాలినడకన ప్రయాణం

అద్దంకి, జూన్7: మొక్కు తీర్చుకునేందుకు ఏడుగురు భక్తులు మిన్నెకల్లు నుంచి తిరుమలకు కాలినడకన బయలుదేరారు. సంతమాగులూరు మండలం మిన్నెకల్లు కు చెందిన కోటేశ్వరరావు,అంకిరెడ్డి, గోపి,వెంకటరావు, వెంకటేశ్వర్లు, రవితేజ, అనిల్‌కుమార్‌లు శు క్రవారం ఉదయం గ్రామం నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి శింగరకొండకు చేరుకున్నారు. గత ఏడాది కూడా కాలినడకన వెళ్ళి మొక్కు తీర్చుకున్న భక్తులు ఈ ఏడాది కూడా కాలినడకన బయలుదేరారు. 10 రోజులలో తిరుమల చేరుకొని మొక్కు తీర్చుకోనున్నారు.


కాలినడకన తిరుమలకు వెళ్తున్న మిన్నెకల్లు భక్తులు

మనోహర్‌ను కలిసిన సాయి

అద్దంకి, జూన్7: జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం అద్దంకి పట్టణానికి చెందిన జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ మెంబర్ గోరంట్ల సాయి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


మనోహర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అద్దంకి జనసేన నేత సాయి

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పర్చూరు, జూన్ 7: విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా శనివారం 33/11 కేవీ ఎస్ఎస్ పర్చూరు, 33/11 ఎస్ఎస్ చెరుకూరు 33/11 అడుసుమల్లి పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలింకగా నిలుపుదల చేస్తునట్లు శుక్రవారం ఏడీఈ రమేష్ తెలిపారు. పర్చూరు మండలంలోని అన్నీ గ్రామాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు గుర్తించాలని ఆయన కోరారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చీరాలటౌన్, జూన్ 7 : పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి సుమతి ఆధ్వర్యంలో విత్తనాల ఇంటర్నల్ స్క్వాడ్ అద్దంకి అధికారి ధనరాజ్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా దుకాణాల్లో రికార్డులు పరిశీలించారు. దుకాణ దారులు కచ్చితంగా అనుమతులు పొంది ఉండాలన్నారు. అలాగే రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు రశీదులు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపితే చర్యలు కఠినంగా ఉంటాయని దుకాణ దారులకు హెచ్చరించారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మద్యం మత్తులో మామా అల్లుడిపై పలువురు దాడి

వేటపాలెం(చీరాలటౌన్), జూన్ 7 : మద్యం మత్తులో మేనమామ, అల్లుడిపై పలువురు తీవ్రంగా దాడిచేసి గాయపరచారు. ఈసంఘటన గురువారం రాత్రి వేటపాలెం వద్ద జాతీయ రహదారిలోని పెట్రోల్ బంకు వద్ద చోటుచేసుకుంది. వేటపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేటపాలెం పంచాయతీ కొత్తపాలెం గ్రామానికి చెందిన పులి రాఘవ కార్ డ్రైవర్. ఇతను రాత్రి సమయంలో ఇంటికి వెళుతూ జాతీయ రహదారిలోని పెట్రోల్ బంకు సమీపంలో నూడిల్స్ బండి వద్ద రాఘవ ఉన్నాడు. అదే సమయంలో వేటపాలెం మండలంలోని నాయినిపల్లికి చెందిన సాయి. పవన్, హరీష్, చీటు, మరో ముగ్గురు మద్యం మత్తులో బండి వద్దకు వచ్చారు. అదే సమయంలో అక్కడ ఉన్న రాఘవపై వాదనకు దిగారు. దీంతో రాఘవ అక్కడ నుంచి వెళ్లిపోయాడు. కొద్దిసేపటి తర్వాత దారికాచి రాఘవపై ఇనుప రాడ్డుతో తీవ్రంగా దాడి చేశారు. అంతేకాకుండా సమాచారం అందుకుని అక్కడికి వచ్చిన రాఘవ మేనమామ తిరుపతయ్యపై కూడా దాడిచేశారు. ఇద్దరికి శరీరం, తలపై రక్త గాయాలు అయ్యాయి.స్థానికులు వీరిని 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితులు చికిత్స పొందుతున్నారు. వేటపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.


చీరాల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మామా అల్లుడు రాఘవ, తిరుపతయ్య

మేదరమెట్లలో టీడీపీకి 5,341 ఓట్ల మెజారిటీ

మేదరమెట్ల , జూన్ 7 : మే 13న జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి రవి కుమార్‌కు గతంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీ వచ్చింది. కొరిశపాడు మండలంలో కొరిశపాడు, అనమనమూరు గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డికి మెజారిటీ వచ్చింది. మిగిలిన 13 పంచాయతీలలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు అధిక్యత లభించింది. ఎప్పుడూ లేని విధంగా మేదరమెట్లపై వైసీపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. అయినా మేదరమెట్లలో 843 ఓట్లు తెలుగుదేశం పార్టీకి అధిక్యత లభించింది. పమిడిపాడులో 1,154 ఓట్లు, రావినూతలలో 1,035, కుర్రవానిపాలెంలో 467, దైవాలరావూరు 613, తిమ్మనపాలెంలో 335, రాచపూడిలో 310, బొల్లవరప్పాడులో 250, ఎర్రబాలెంలో 214, బొడ్డువానిపాలెంలో 156, ప్రాసంగులపాడులో 177, తమ్మవరంలో 41 ఓట్లు తెలుగుదేశం పార్టీ మెజార్టీ సాధించింది. వైసీపీకి గతంలో వచ్చిన 850 ఓట్ల మెజారిటీకి స్వల్ప తేడాలు ఉంటాయని భావించినా స్థానిక పరిస్థితుల కారణంగా అది 350 ఓట్లకు పరిమితం అయింది. అనమనమూరులో 62 ఓట్లు వైసీపీకి వచ్చాయి. మండలం మొత్తం తెలుగుదేశం పార్టీకి 5,341 ఓట్లు మెజారిటీ వచ్చింది. గత ఎన్నికలలో 2,850 మెజారిటీ రాగా ఈ సారి 5వేలకు పైగా రావడంతో మండలంలోని తెలుగుదేశం నాయకులు అందరూ సంబరాలలో మునిగిపోయారు.

అద్దంకిలో మరో చోరీ

- నగదు, బంగారు ఆభరణాలు అపహరణ
- ఊటీ వెళ్లి తిరిగి వచ్చి చూడడంతో వెలుగులోకి..

అద్దంకిటౌన్, జూన్ 7: అద్దంకిలో మరో చోరీ వెలుగు చూసింది. రెండు రోజుల క్రితం అద్దంకిలో పలు ఇళ్లలో దొంగతనం జరిగిన రోజే మరో ఇంటిలో దొంగతనం జరిగింది. అయితే ఆ కుటుంబ సభ్యులు ఊటి వెళ్లి తిరిగి వచ్చి చూడడంతో ఇంటిలో జరిగిన దొంగతనం వెలుగు చూసింది. అందిన వివరాల మేరకు అద్దంకి పట్టణంలోని ఆయిల్ మిల్ రోడ్డులో నివాసం ఉండే బెల్లం రాజేష్‌బాబు తన కుటుంట సభ్యులతో కలిసి 15 రోజుల క్రితం ఊటి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఇంటిలో ఉంచిన రూ. 2.25 లక్షల నగదుతో పాటు వజ్రాలు, బంగారు అభరణాలు మొత్తం కలిపి 4 లక్షల రూపాయలు విలువైన ఆభరణాలు అపహరణకు గురయినట్లు గుర్తించారు. ఈ దొంగతనం కూడా రెండు రోజుల క్రితం పట్టణంలో జరిగిన రోజే జరిగి ఉంటుందని గుర్తించారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. రాజేష్‌బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

రహదారులను కమ్మేసిన చిల్లచెట్లు

ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోని వైనం


పర్చూరు, జూన్ 7: రహదారుల వెంబడి చిల్లచెట్లు, ముళ్ళ పొదలు పెరిగిపోయి వాహనదారులు ప్రమాదాలకు గురిఅవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఓ పక్క రహదారులు అధ్వానం, మరో పక్క రోడ్ల మార్జిన్‌లో చిల్లచెట్లు పేరుకుపోయి అడవులను తలపిస్తున్నా కనీసం వాటిని తొలగించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలను ముళ్ళ పొదల మాటున గుర్తించలేని చోదకులు ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. పర్చూరు నుంచి ఇంకొల్లు వెళ్ళే పాతమద్రాసు రోడ్డులో ముళ్లచెట్లు రోడ్డుపైకి విస్తరించటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే రహదారిలో ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. పర్చూరుకు చెందిన కాల్వ శ్రీనివాసరావు తన ద్విచక్రవాహంపై వస్తున్న తరుణంలో ముళ్ళపొదల మాటునుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీ కొనటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అలాగే పర్చూరు మండలం నూతలపాడుకు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇదే రహదారిలో మృతి చెందాడు. ఇలాంటి సంఘటనలు అనేకం చోటుచేసుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వెలుపల రోడ్డు మార్జిన్‌లు ముళ్ళ చెట్లతో నిండిపోయినా తొలగించిన సందర్భాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి రోడ్డుపై విస్తరించి ప్రమాద భరితంగా మారిన ముళ్లపొదలు, చిల్లచెట్లను తొలగించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.


పర్చూరు - ఇంకొల్లు మార్గంలో మలుపు వద్ద రోడ్డుపైకి చొచ్చుకు వచ్చిన చిల్లచెట్లు

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు

జిల్లా వార్తలు

శనివారం 8 జూన్ 2024

'ఏపీ రెసిడెన్షియల్'లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (విద్య) : జిల్లాలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ (మైనార్టీ)లో 5 నుంచి 8వ తరగతిలు, ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో (మైనార్టీ) నేరుగా ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులు దర ఖాస్తు చేసుకోవాలని విద్యా శాఖ ఏడీ గ్లోరీకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల లు, కళా శాలల ప్రిన్సిపాళ్లకు ఇప్పటికే అనుమతులు ఇచ్చామని, ఆయా విద్యాసం స్థల్లోనే నేరుగా కలిసి అడ్మిషన్లు పొందాలని సూచించారు. పాఠశాలల్లో ఈ నెల 12న, కళాశాలల్లో 18వ తేదీ వరకు అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు.

అన్నా.. గుర్తున్నానా!?

- ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్న అధికారులు
- టీడీపీ కార్యాలయాలు, ఇళ్లకు క్యూ
- ఆచితూచి వ్యవహరిస్తున్న శాసన సభ్యులు



నమస్తే అన్నా... నేను మీ శ్రేయోభిలాషిని. అప్పుడు మీరు ఫోన్ చేసినప్పుడల్లా వివరాలు ఇచ్చింది నేనే!

సర్ నేను గుర్తున్నానా!? మీ పైన కేసు పెట్టబోతుంటే ఆ సమాచారం మీకు ఇచ్చింది నేనే!

బాస్ బాగున్నారా!? మీ విజయం అద్భుతం. మీకు తిరుగులేదు. కాస్త నా సంగతి చూసుకోండి. మీకు విధేయుడిలా ఉంటా!.

ఇదీ అధికారుల వరుస. ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునేం దుకు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరుతున్న నేపథ్యంలో సాధారణ బదిలీలు జరిగే అవకాశం ఉండటంతో తమకు అను కూల పోస్టుల్లో తిష్ట వేసేందుకు ఆశావహులు టీడీపీ ఎమ్మెల్యేల కార్యాల యాలు, వారి ఇళ్ల వద్దకు చేరుతున్నా రు. తమకు అనుకూలమైన నేతలను రంగంలోకి దింపి పోస్టింగ్‌లు పొందేం దుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఐదేళ్ల పాటి ప్రతిపక్ష అనుభ వాలను నెమరువేసుకుంటున్న ఎమ్మెల్యేలు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

వైసీపీ అధికారాన్ని అనుభవించిన ఐదేళ్లలో అధికారులు టీడీపీ నేతలు, నాయకులకు కనీస గౌరవం ఇవ్వకపోగా, సగటు సమాచారం కూడా అందించలేదు. వైసీపీ ప్రజాప్రతి నిధుల ఆదేశాలను అనుసరిస్తూ టీడీపీ నాయకత్వాన్ని కార్యాల యాల దగ్గరకు కూడా రాని వ్వలేదు. ప్రస్తుత ఎన్నికల్లో అంచ నాలన్నీ తిరగబడి ఊహిం చని రీతిలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఈ నెల 12వ తేదీ న చంద్రబాబు అధ్యక్షతన కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుతీరనున్నది. ఈ నేపథ్యంలో అధికారుల బదిలీలు అనివార్య మని తెలుస్తోంది. ఇందుకు ముందుగానే సిద్ధమవుతున్న యంత్రాంగం తమకు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేసుకుంటు న్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించక ముందే ఎగ్జిట్ పోల్స్ వచ్చిన నాటి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యేల వద్దకు వాలిపోయారు. అంతేగాక తమకు అనుకూలంగా ఉన్న నేతల వద్దకూ క్యూ కడుతున్నారు.

- నెల్లూరు రూరల్

ఇప్పుడెలా!?

అవినీతి అధికారుల్లో వణుకు

- ప్రభుత్వం మారడంతో వారి గుండెల్లో రైళ్లు
- ఐదేళ్లుగా పలువురు విచ్చలవిడితనం
- వైసీపీ నేతల దోపిడీకి పూర్తి సహకారం
- ఇప్పుడు తప్పించుకు నేందుకు విశ్వప్రయత్నాలు
- టీడీపీ నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు



నెల్లూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : అవినీతి, అరాచకాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రజలు గడిచిన ఐదేళ్లలో చూశారు. చట్టాలు వర్తించవు.. నిబంధనలు పనికిరావు.. తాము ఏం చెబితే అదే శాసనం.. అన్నట్లుగా వైసీపీ నేతలు వ్యవహరించా రు. వీరికి పలువురు అధికారులు జత కట్టారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లుగా ప్రజాధ నాన్ని అటు వైసీపీ నేతలు, ఇటు అవినీతి అధికా రులు పంచుకున్నారు. భూముల రికార్డులు మార్చడం నుంచి మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా వరకు విచ్చలవిడిగా చేశారు.

కొన్ని శాఖల్లో అసలు పనులు చేయకుండానే బిల్లులు పెట్టుకొని తినేశారు. కొందరు అధికారులైతే మరీ బరితెగిం చారు. చేసిన తప్పులకు సంబంధించి ఆధారాలు బయటకు వచ్చినా జంకలేదు. అక్రమాలకు పాల్పడుతూనే వచ్చారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా వారి అరాచకాలకు బ్రేకులు వేయకుండా పరోక్షంగా సహకరించారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మార డంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. తమ అవినీతి, అక్ర మాలను ఎక్కడ బయటకు తీస్తారోనని వణికి పోతు న్నారు. గడిచిన మూడు రోజులుగా కొందరు అధికారుల ముఖాల్లో టెన్షన్ కనిపిస్తోందని ఆయా శాఖల ఉద్యో గులు చెబుతున్నారు. సరిదిద్దుకో లేని పాపాలు చేసిన ఈ అధికారులు.. ఇప్పుడు తప్పించుకునే మార్గాలను వెతుక్కుంటుండటం గమనార్హం.

కొందరు అధికారులు కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ ప్రద క్షిణలు చేస్తుండగా, మరికొందరు ఈ ఎమ్మెల్యేలకు మొహం చూపించలేక వారికి దగ్గరగా ఉండే టీడీపీ నేత లను ప్రసన్నం చేసుకుంటున్నారు. 'మేము మీ మనుషులం..' అని చెప్పు కునే ప్రయత్నాలు మొద లుపెట్టారు. ఇదే ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల్లో చర్చ నీయాంశంగా మారింది. అయితే టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు అవినీతి అధికారుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తున్నారు.

- ఇరిగేషన్ శాఖలో కూడా భారీగా అవినీతి జరిగినట్లు టీడీపీ నేతలు ఆధారాలతో సహా గతంలో బయటపెట్టారు. పనులు చేయకుండానే చేసినట్లుగా చూపించి బిల్లులు తినేసిన ఘటనలు కూడా ఉన్నాయి. ఒకే పనికి రెండు, మూడు సార్లు బిల్లులు డ్రా చేసిన ఉదంతాలు కూడా వెలుగులోకి వచ్చాయి. చెరువుల్లో విచ్చలవిడిగా గ్రావెల్, మట్టి తవ్వకాలు జరిగినా పట్టించుకోకుండా అధికార పార్టీ నేతల దోపిడీకి సహకరించారు.

- హౌసింగ్ శాఖలోనైతే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. జగనన్న లేఅవుట్లకు భూమి కొనుగోలుతో మొదలైన అక్రమాలు, ఇళ్లు నిర్మించ కుండానే బిల్లులు తినేసే వరకు జరిగాయి. ఇందు లోనే రూ.వందల కోట్ల అవినీతి జరిగినట్లు ఆరోపణలున్నాయి. కొన్ని వ్యవహారాలు గతంలో వెలుగులోకి కూడా వచ్చాయి. అయితే ఇందులో సూత్రధారులు వైసీపీ నేతలు, అధికారులే కావడంతో నాడు వైసీపీ ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. ఇప్పుడు హౌసింగ్‌పై విచారణ ప్రారంభమైతే అనేక మంది అధికారులు ఇళ్లకు వెళ్లడం ఖాయమని ఆ శాఖలోనే చెప్పుకుంటుండటం గమనార్హం.

భూ కుంభ కోణాలే అధికం

ప్రభుత్వ భూములను కూడా దొంగ రికార్డుల ఆధారంగా నిషేధిత జాబితాల నుంచి తొలగిం చారు. పేదలకు అసైన్‌మెంట్ భూముల పంపిణీ, ఇరవై సంవత్సరాలకు ఫ్రీహోల్డ్ హక్కుల పేరుతో భారీ అక్రమాలకు తెరలేపారు. చాలా మంది తహసీల్దార్లు, పలువురు ఆర్డీవోలు ఈ కుంభకోణంలో పాత్రధారాలుగా ఉన్నట్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ నేతలు ఆధారాలతో సహా ఆరోపిస్తూ వచ్చారు. అలానే ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా గ్రావెల్, మట్టి, తెల్లరాయి తవ్వకాలు జరిగినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ కుంభ కోణాలపై విచారణలు జరిగితే చాలా మంది అధికారులు, ఉద్యోగులు ఇరుక్కుపోయే అవకాశాలు ఉన్నాయి.

గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ శాఖ వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. వీఆర్వో దగ్గర నుంచి ఆర్డీవో స్థాయి అధికారి వరకు అనేక మందిపై ఆరో పణలు వెల్లువెత్తాయి. రెవెన్యూ రికార్డులు మార్చేయడం చాలా మండలాల్లో ఒక అలవా టుగా మారిపోయింది. ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరుపై మార్చేశారు. అందులోనూ ప్రభుత్వ భూముల విషయంలోనైతే విచ్చలవిడిగా వ్యవహ రించారు. కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను రెవె న్యూ అధికారులు ధారాదత్తం చేశారు. 22ఏలో ఉన్న



చెరువు కాదండోయ్... రోడ్డే!

ఇదేదో చెరువు అనుకోనేరు. రోడ్డేనండి ఇది. కావలిలోని ముసునూరు ఆటోనగర్ వద్ద ట్రంకురోడ్డు దుస్థితి ఇలా ఉంది. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన కొద్దిపాటి వర్షానికే ట్రంకురోడ్డులో నీళ్లు నిలిచిపోయాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొత్త ప్రభుత్వంలోనైనా ట్రంకురోడ్డుకు మోక్షం లభిస్తుందేమోనని పట్టణవాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

- కావలి (టౌన్)



రైతు భరోసా కేంద్రం వద్ద..

సచివాలయాలు, ఆర్బీకేలపై పసుపు జెండా రెపరెపలు

ఉదయగిరి అసెంబ్లీ పరిధిలోని జల దంకి మండలం జమ్మలపాలెం లోని సచివాలయం, రైతుభరోసా కేంద్రాల వద్ద ఎన్డీఏ కూటమి జెండాలు రెపరెపలాడాయి. ఈ భవనాలపై ఉన్న మాజీ సీఎం జగన్ చిత్రాలు తొలగించి వాటిస్థానంలో చంద్రబాబు, పవన్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫొటోలతో ఉన్న చిత్రాలను అంటించారు. ఆ తర్వాత భవ నాలపైకి ఎక్కి ఆయా పార్టీల జెండా లను చూతబట్టుకుని కేరింతలు కొట్టారు.

- జలదంకి




గ్రామసచివాలయం బోర్డు పక్కన చంద్రబాబు, పవన్ ఫొటోలు అతికించి టీడీపీ జెండాలతో యువత



జొన్నవాడలో ముగిసిన ఉత్సవాలు

- అశ్వవాహనంపై కామాక్షితాయి దర్శనం

బుచ్చిరెడ్డిపాళెం, జూన్ 7 : జొన్నవాడ క్షేత్రంలో జరుగుతున్న మల్లికార్జునస్వామి, కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఏకాంతసేవతో ముగిశాయి. చివరి రోజు ఉదయం ఆలయంలో పండితులు, పురోహితులు, అర్చకుల వేదమంత్రాల నడుమ ధ్వజావరోహణం చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు అలకలతోపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయం నుంచి అలిగివెళ్తున్న కామాక్షితాయిని, వారి తరపు పెద్దలను, పెళ్లికొడుకు మల్లికార్జునస్వామి, వారి తరపు పెద్దలు నచ్చజెప్పి ఆలయానికి తీసుకొచ్చే సన్నివేశం భక్తులను ఆకట్టుకుంది. రాత్రి అశ్వవాహనంపై ఆదిదంపతులు భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ వి.గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్లస్టర్ గేట్లకు దిగువున ఉన్న నీరు




డ్యాం ముఖద్వారం వద్ద పర్యవేక్షణ లేని దృశ్యం


కళావిహీనంగా సోమశిల

జిల్లా ఆయువుపట్టు సోమశిల జలాశయం నీరు లేక కళతప్పింది. ఉన్న నీరు పాతాళానికి చేరుకోవడంతో నీటి ఇబ్బందులు మొదలయ్యాయి. ఆశాజనకంగా వరికి ధర పలుకుతున్నా నీటి కొరతతో సాగులేక నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ఎగువ ప్రాంతం నుంచి నీరు రాక, డ్యాంలో ఉన్న నీటినే అవసరాలకు వదులుతు న్నారు. డ్యాం పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా శుక్రవారం నాటికి 7.272 టీఎంసీల నీరు ఉంది. దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. నీటిమట్టం దిగ జారుతూ అప్పట్లో మునిగిన గట్లు నేడు బయట పడుతున్నా యి. డ్యాం ప్రధాన ముఖద్వారం వద్ద పర్యవేక్షణ కోసం సిబ్బంది ఎవరూ లేరు. నీరు లేదు.. సాగులేదు.. వరద రావడం లేదు. ఇక మాకేం పని అన్నట్లు అధికారుల వ్యవహ రశైలి ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది.

- అనంతసాగరం



డ్యాంలో నీరు తగ్గి ఎగువున బయటపడ్డ గట్లు



జిల్లా వాసుల దాహం తీర్చేందుకు వదిలిన జలాలు

వివాదంలో వీఎస్‌యూ!

- అధికారుల తీరుపై విమర్శల వెల్లువ
- పూర్తికాని భవనాలకు ప్రారంభోత్సవాలు
- విచ్చలవిడిగా శిలాఫలకాల ఏర్పాటు
- టీడీపీ నాయకుల అభ్యంతరం



పాత తేదీతో ఉన్న శిలాఫలకాన్ని చూపిస్తున్న టీడీపీ నేత రాజా యాదవ్

వెంకటాచలం, జూన్ 7 : భవన నిర్మాణాలు పూర్తికాకనే రాత్రికి రాత్రే ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఏర్పాటు చేయడంతో విక్రమ సింహపురి యూని వర్సిటీ (వీఎస్‌యూ) అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది. కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూ ప్రాంగణంలో నిర్మాణ దశలో కొన్ని, రెండేళ్లలో నిర్మించిన భవనాలు ఉన్నాయి. అయితే, ఇటీవల జరిగిన వర్సిటీ స్నాతకోత్సవ వేడుకలకు చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. కానీ ఆ సమయంలో పూర్తయిన భవనాలను ప్రారంభించలేదు. అయితే రాత్రికి రాత్రే హడావుడిగా భవనాలకు వివిధ తేదీల్లో ప్రారంభోత్స వాలు జరిగినట్లు శిలాఫలకాలు ప్రత్యక్షమయ్యాయి. ఈ వ్యవహారంతో అధికారుల తీరు వివాదాస్పదంగా మారింది.

కోడ్ అమలులో ఉన్నా..

కోడ్ అమలులో ఉన్నప్పుడు ఎలాంటి ప్రారంభోత్సవాలు చేయకూడదు. అయితే, మే 6వ తేదీన ఒక భవనాన్ని ఉపకులపతి సుందరవల్లి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించినట్లు ఉంది. ఎన్నికల నియమావళిని సైతం పట్టించుకోకుండా శిలాఫలకం ఏర్పాటు చేయడం మరింత వివాదానికి దారి తీసింది. ఇక వర్సిటీ ప్రాంగణంలో ఉన్న భవనాలకు సైతం వైసీపీ రంగులు ఉన్నాయి. వీటిపై పలువురు ప్రశ్నిం చినా అధికారుల నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. అంతేగాక గడిచిన ఐదేళ్లలో వర్సిటీ వేదికగా వైఎస్ఆర్ వర్ధంతి, జయంతి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వర్సిటీ అధికారులు నిర్వహించారు. దీనిని విద్యార్థి సంఘాలు అడ్డుకు న్నా అధికారుల తీరు మారలేదు. ఉపకులపతి సుందరవల్లి, రిజిస్ట్రార్ పాముూరు రామచంద్రారెడ్డి చుట్టే వివాదాలు నడిచాయంటేనే వర్సిటీ రాజకీయా లకు వేదికగా మారిందో లేదో తెలుస్తుంది. కాగా, ఉపకులపతి సుందరవల్లి వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి సమీప బంధువు కావడం విశేషం.

విశ్వవిద్యాలయమా.. వైసీపీ కార్యాలయమా!?

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కాస్త వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ శిక్షణ కార్యాలయంగా మారిపోయిందని టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ విమర్శించారు. వీఎస్‌యూలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రికి రాత్రే ప్రారంభోత్సవ శిలాఫలకాలను ఏర్పాటు చేశారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువెళ్లారు. దీంతో సోమిరెడ్డి సూచనల మేరకు శుక్రవారం టీడీపీ మండలాధ్యక్షుడు రాజాయాదవ్ ఆధ్వర్యంలో వీఎస్‌యూకు వెళ్లిన నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా శిలాఫలకాలను తొలగించారు. భవన నిర్మాణాలు పూర్తికాకనే ఎలా ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఏర్పాటు చేస్తారని, కోడ్ అమలులో ఉండగా ఎలా సాధ్యమైందని, వర్సిటీలోని భవనా లకు వైసీపీ రంగులు ఉండటంపైనా అధికారులను నిలదీశారు. వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక వర్సిటీ అధికారులు నీళ్లు నమిలారు. చివరకు పోలీ సులు టీడీపీ సర్దిచెప్పడంతో వారు వెనుతిరిగారు.

గవర్నర్‌కు ఫిర్యాదు

వీఎస్‌యూలో రాత్రికి రాత్రే వివిధ తేదీల్లో ప్రారంభోత్సవ శిలాఫలకాలు ఏర్పాటు చేయడంపై రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని, భవన నిర్మాణాలు పూర్తయ్యాక ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసుకోవచ్చని, అంతా హడావిడిగా ఎందుకని ప్రశ్నించారు. దీనిపై గవర్నర్ వెంటనే స్పందించి వీసీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



శిలాఫలకం ఏర్పాటుకు జరుగుతున్న పనులను అడ్డుకున్న నాయకులు

బ'స్టాండింగ్'

- బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- రోడ్లపైనే నిరీక్షిస్తున్న వైనం
- నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే దుస్థితి



ఉదయగిరి ప్రధాన సెంటర్‌లో బస్‌షెల్టర్ లేక ఎండలో నిల్చున్న ప్రయాణికులు

ఉదయగిరి, జూన్ 7: నియోజవకర్గకేంద్రంతో పాటు దుత్తలూరు, వరికుంటపాడు మండల కేం ద్రాల్లో బస్‌షెల్టర్లు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుభకార్యాలు, ఇతర పనులకు బంధుమిత్రులతో కలిసి వెళ్లే వారు బస్సుల కోసం ప్రధాన రోడ్డులో నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈ గ్రామాల్లో బస్ షెల్టర్లు నిర్మించాలని పలు మా ర్లు స్థానికులు ఆందోళన చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని గ్రామ స్థులు వాపోతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన నర్రవాడకు ప్రతి ఆదివారం వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అలాగే ప్రతిఏటా జరిగే ఉత్సవాల్లో పాల్గొనేందుకు 4నుంచి 5లక్షల వరకు భక్తులు తరలివస్తారు. అలాంటి ప్రాంతాల్లోనే ఆర్టీసీ అధికా రులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని చెబుతున్నారు. సీతారామపురం నుంచి పోరుమామిళ్ల, బద్వేల్, సీఎస్ పురం వెళ్లే మార్గాల్లో బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు రోడ్డుపై వేచి ఉండాల్సి వస్తుంది. దుత్తలూరు సెంటర్‌లో బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు దుకాణాల ముందు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



బస్‌షెల్టర్ లేని దుత్తలూరు ప్రధాన రోడ్డు సెంటర్

ఉపాధి క్షేత్ర సహాయకుడి సస్పెన్షన్

- ఎన్నికల ఫలితాల అనంతరం చర్యలు

కలువాయి, జూన్ 7: చిన్నగోపవరం ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకుడు ఆదిరెడ్డి మహేంద్రరెడ్డిని ఉన్నతాధికారులు తాత్కాలికంగా విధుల నుంచి తొలగించారు. ఈ మేరకు మండల కార్యాలయానికి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, ఇతర కుటుంబాలకు చెందిన ఉపాధి జాబ్‌కార్డులతో పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు చెందిన వారి పేర్లు చేర్పించి వారంతా ఉపాధి పనులకు వెళుతున్నట్లు బోగస్ మస్టర్లు చేసుకుని నిధులు స్వాహా చేశారు. ఈ అవినీతి వ్యవహారంపై అందిన ఫిర్యాదు మేరకు మార్చి 27వతేదీ ఉపాధిహామీ పథకం అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి గ్రామానికి వచ్చి విచారణ జరిపారు. ఈ విషయమై ఏప్రిల్ 1వ తేదీ ఆంధ్రజ్యోతి దినపత్రికలో భారీగా ఉపాధి సొమ్ము దోపిడి శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుట్టు చప్పుడు కాకుండా ఎస్సీ, ఎస్టీ జాబ్‌కార్డులలో చేర్పించిన ఇతర ప్రాంతాలకు చెందిన పేర్లు తొలగించారు. అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెండునెలలు అనంతరం రాజకీయ పరిస్థితులు మారిపోవడంతో ఎట్టకేలకు ఈ చర్యలు తీసుకున్నారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.

లోకేష్‌ను కలిసిన చెంచలబాబు

ఉదయగిరి రూరల్, జూన్ 7: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శుక్రవారం గుంటూరు జిల్లా ఉండవల్లిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఐదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించుకొంటామని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం అన్నివిధాలా సహకరిస్తామని లోకేష్ తెలిపినట్లు చెంచలబాబు తెలిపారు.



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చెంచలబాబు

నీట్‌లో అగ్రహారం విద్యార్థిని సత్తా

అనంతసాగరం, జూన్ 7: బొమ్మవరం పంచాయతీలోని అగ్రహారంకు చెందిన అక్కులరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఉష దంపతుల కుమార్తె మానస్విత నీట్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటింది. బెంగుళూరు శ్రీచైతన్య విద్యాసంస్థలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతూ నీట్‌కు తర్ఫీదు పొందింది. 720మార్కుల్లో 700మార్కులు సాధించి ఆల్‌ఇండియా పరిధిలో 1689ర్యాంకు సాధించింది. భవిష్యత్తులో డాక్టరై పేదకు ఉచిత వైద్యసేవలు అందిస్తానని విద్యార్థిని తెలిపారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు మానస్వితను అభినందించారు.



మానస్వితను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంగంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

సంగం, జూన్ 7: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆస్పత్రి వైద్యాధికారి ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆస్పత్రి నుంచి బస్టాండ్‌సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యుడు అశోక్ మాట్లాడారు. ఇళ్ల వద్ద ఉన్న మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమల కాటుకు గురికాకుండా దోమతెరలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఖాదర్‌బాష, ఎంపీహెచ్‌ఈవో కొండయ్య, హెచ్‌ఈ ఆరోగ్య మేరీ, హెల్త్ సూపర్‌వైజర్ జలీల్ అహ్మద్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

సీతారామపురం, జూన్ 7: స్థానిక జెడ్పీహెచ్ పాఠశాలలో 1996-97 నుండి 2000-2001వ సంవత్సరం 6తరగతి నుంచి 10వతరగతి) వరకు చదివిన విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర స్మృతులు, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాల, పూలమాలలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షఫీ అహ్మద్, సుధాకర్, మారుతి,ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శ్యాంబాబు, అల్లూరు రాజు, మజ్జూరు చెన్నరాయుడు, ఏనుగుల మాలతి, నారాయణ, కిరణ్, వెంకటపతి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందిస్తాం



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

ఉదయగిరి రూరల్, జూన్ 7: మా ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తాం.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందజేస్తాం.. మీ పిల్లలను మా బడిలో చేర్పండంటూ శుక్రవారం దాసరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సాబిరాబేగం, ఉపాధ్యాయులు విద్య, వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను అడ్మిషన్స్ చేయించుకున్నారు.

ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

సంగం, జూన్ 7: స్థానిక గ్రంథాలయంలోని వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ముగిసింది. విద్యార్థులు ఇళ్ల వద్ద ఖాళీగా తిరగకుండా గ్రంథాలయాలకు వచ్చే అలవాటు చేయడంతో పాటు సృజనాత్మకత, విజ్ఞానం పెరుగుతుందని లైబ్రియన్ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గత నెల 15నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు కథలు చెప్పడం, రాయడం, స్పోకెన్ ఇంగ్లీషు అంశాలపై అవగాహన కల్పించామన్నారు. అలాగే విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామన్నారు.



బహుమతులతో సంగంలో విద్యార్థులు

ఉదయగిరి: స్థానిక గ్రంథాల య శాఖ కార్యాలయంలో వేసవిశి క్షణ తరగతులు ముగిశాయి. గ్రంథాలయ శాఖ అధికారి పజులుల్లా విద్యార్థులకు చిత్రలేఖనం, రాయడం, చదవడం, బొమ్మలు గీయడం, ఆటల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు బహుమతులు అందజేశారు.



ఉదయగిరిలో బహుమతులు అందజేత

వెంగమాంబ సన్నిధిలో వేలం



టెండర్ల బాక్సును పరిశీలిస్తున్న ఈవో ఉషశ్రీ

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), జూన్ 7: నర్రవాడ వెంగమాంబ పేరంటాలమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ అంశాలపై బహిరంగ వేలం, టెండర్లు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉషశ్రీ ఆధ్వర్యంలో కోవూరు గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహణాధికారి సీహెచ్ కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆయా అంశాల్లో తక్కువ కోడ్ చేసిన వారు టెండర్లు దక్కించుకొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇలారి నాగయ్య, ఆలయ ఉపప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద్దభద్రయ్య, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సంబరాలు

ఆత్మకూరు, జూన్ 7 : పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందూరు రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, సొసైటీ మాజీ చైర్మన్ చిట్టమూరి వెంకటేశ్వర్లురెడ్డి, నలిశెట్టి శ్రీనివాసులు, తోపటి వెంకటయ్య పాల్గొన్నారు.



విజయోత్సవ వేడుకల్లో టీడీపీ నాయకులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉదయగిరి రూరల్, జూన్ 7: పట్టణంలో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఖుద్దూస్‌బాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, చెట్ల తొలగింపు పనుల్లో భాగంగా ఈ చర్యలు తీసుకోనున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉదయగిరిలో మోస్తరు వర్షం

ఉదయగిరి రూరల్, జూన్ 7: మండలంలో శుక్రవారం ఓ మోస్తారు వర్షం కురిసింది. గండిపాళెంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గాలులకు గ్రామంలోని విద్యుత్ స్తంభం విరిగి ఓ ఇంటిపై పడింది.

సంగం: మండలకేంద్రంలో శుక్రవారం సాయంత్రం తేలికపాటి వర్షం కురిసింది.



గండిపాళెంలో ఇంటిపై పడ్డ విద్యుత్ స్తంభం

ఎట్టకేలకు నీటి సరఫరా

- అధికారుల హెచ్చరికతో దిగివచ్చిన వైసీపీ నేతలు
- నెలాఖరు వరకు కొనసాగింపునకు సుముఖత

కావలి, జూన్ 7: కావలి మున్సిపాలిటీలో అర్థాంతరంగా నిలిపి వేసిన తాగునీటి సరఫరా పునరుద్ధరించకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించడంతో బినామీ పేర్లతో ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని తోలుతున్న వైసీపీ నేతలు దిగివచ్చారు. ఈ నెలాఖరు వరకు నీటిసరఫరా కొనసాగించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. కావలి పట్టణంలో నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకర్లను అకస్మాత్తుగా నిలిపివేయడంతో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని స్థానికులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఇప్పటి వరకు నీరు తోలి అకస్మాత్తుగా ట్యాంకర్లు ఎలా నిలిపివేస్తారని ప్రశ్నించారు. దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు నీటిసరఫరా చేసే బినామీ కాంట్రాక్టర్లు అయిన వైసీపీ నేతలతో చర్చించి నీటి సరఫరా నిలిపివేస్తే చట్టపరంగా వచ్చే ఇబ్బందులను వివరించడంతో ఎట్టకేలకు శుక్రవారం నుంచి నీటి సరఫరా పునరుద్ధరించారు. కొత్త కాంట్రాక్టర్ వచ్చే వరకు నీటి సరఫరా కొనసాగించాలని అధికారులు చెప్పగా ఈ నెలాఖరు వరకు నీటి ట్యాంకర్లు కొనసాగిస్తామని వారు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే అప్పట్లోగా అధికారులు నీటి సరఫరాపై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోతే మళ్లీ ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉంది.



మంచి నీరు పరఫరా చేస్తున్న టీడీపీ నేతలు

- **కావ్య ట్రస్ట్ ద్వారా నీటి సరఫరా**

కావలిలో అకస్మాత్తుగా నీటి సరఫరా ఆపివేయడంతో పట్టణంలోని గిరిజన కాలనీలు, ఇతర స్లమ్ ఏరియాలలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడ్డారు. దీంతో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తన కావ్య ట్రస్ట్ ద్వారా అలాంటి ప్రాంతాలకు సొంత ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేయించారు.

ఇంటూరికి అధికారులు, నేతల శుభాకాంక్షలు

కందుకూరు, జూన్ 7 : కందుకూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావుని శుక్రవారం వివిధ శాఖల అధికారులు, నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులు డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బడేవారిపాలెంలోని నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయనకు పూల బోకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు కూడా నాగేశ్వరరావుని కలిసి శాలువాలతో సత్కరించారు. కందుకూరు ఏరియా ఆసుపత్రి డాక్టర్ల బృందం శుభాకాంక్షలు తెలిపారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల వారు నాగేశ్వరరావుని కలిసేందుకు పోటీ పడడంతో కోలాహలం నెలకొంది.



కందుకూరు :ఇంటూరిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ



వలేటివారిపాలెం : తిలకం దిద్దుతున్న మహిళ

- కందుకూరు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఇంటూరి నాగేశ్వరరావును స్థానిక టీడీపీ కార్యాలయంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావును శాలువాతో సత్కరించి పూల బొకే అందించారు.

వలేటివారిపాలెం : మండలంలోని లింగపాలెంకు శుక్రవారం వచ్చిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళలు అడుగడునా నాగేశ్వరావుపై పూలవర్షం కురిపించారు. నుదుట తిలకం దిద్ది గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు పట్టారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అలాగే వలేటివారిపాలెంనకు చెందిన పలువురు టీడీపీ శ్రేణులు మండలంలోని బడేవారిపాలెంలో నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు గొర్రెపాటి మాధవరావు, వడ్లమూడి శ్రీనివాసులు, కాకుమాను ఆంజనేయులు, వలేటి నరసింహం, పరిటాల భాస్కర్‌రావు, వలేటి మధుసూదన్‌రావు, కాకుమాను హర్షకుమార్, కొంకా రమేష్, కాకుమాను మాల్యాద్రి, కాకుమాను హర్ష, కూరపాటి మాధవరావు, గుత్తా మహేశ్వరరావు, కాకుమాను మల్యాద్రి, కొంకా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో...

గుడ్లూరు : కందుకూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావు మొదటిసారిగా మండలంలోని కొత్తపేటకు రావడంతో స్థానిక టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొత్తపేట గంగమ్మ ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. గంగమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించి నైవేద్యాలు సమర్పించారు. మండల నాయకులు ఇంటూరికి అభినందనలు తెలిపారు. అనంతరం ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన నుంచి విముక్తి లభించిందన్నారు. రానున్న కాలంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండేలా పాలన సాగుతుందని తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నాయకులు మూలేపాటి సుబ్బానాయుడు, జాజుల కొండయ్య, అమ్మనబ్రోలు గంగయ్య, శింగమనేని పద్మ, తాటిపర్తి రామకృష్ణ, పొదిలి వెంకటేశ్వర్లు, బంకా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కావ్యకు అభినందనల వెల్లువ

కావలి, జూన్ 7: కావలి ఎమ్మెల్యేగా గెలుపొందిన దగుమాటి వెంకట(కావ్య) క్రిష్ణారెడ్డిని శుక్రవారం ముసునూరులోని ఆయన నివాసంలో వివిధ శాఖల అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. గురువారం ఎన్నికల కోడ్‌ను తొలగించడంతో శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే ఇంటి వద్ద బారు లు తీరారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కావలి ఆర్డీవో శీనానాయక్, తెలంగాణ విద్యుత్ శాఖ సీఈ నందకుమార్, స్థానిక అధికారులు, మున్సిపల్ కమిషనర్ జీ.శ్రావణ్‌కుమార్, సిబ్బంది, ఇరిగేషన్, వ్యవసాయశాఖల అధికారులు, సిబ్బంది, ఎస్‌బీఐ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కావ్యను అభినందిస్తున్న మాలేపాటి



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న అధికారులు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాలేపాటి

కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు తన అనుచరులతో కలిసి వచ్చి ఎమ్మెల్యేను సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు.

అరాచక పాలనకు ముగింపు పలకడంలో జనసేన కీలకపాత్ర

లింగసముద్రం, జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని అరాచక పాలనకు ముగింపు పలకడంలో జనసేన పార్టీ కీలకపాత్ర పోషించిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంగుకూరి నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనేందుకు మూడు పార్టీల కూటమి కోసం జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో జనసేన ఓడిపోయినప్పటికీ పార్టీ అధ్యక్షుడు పార్టీ బలోపేతానికి కృషి చేసి నిరంతరం నాయకులకు అందుబాటులో ఉన్నారని తెలిపారు.దేశంలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యపడని విధంగా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన ఘనత జనసేన పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం మండలంలో జన సైనికులు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కొండాపురం, జూన్ 7: ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఖాదర్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 6, 7, 8, 9 తరగతులలో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఆధార్, ఫొటో, ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 12వ తేదీలోగా పాఠశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మండల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

హామీల అమలుకు కృషి చేస్తే సహకరిస్తాం

- వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

కందుకూరు, జూన్ 7 : ప్రజలు మార్పును కోరుకొని తెలుగుదేశం పార్టీకి ఘనం విజయం చేకూర్చుతూ ఇచ్చిన తీర్పుని స్వీకరిస్తున్నామని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు ఇచ్చిన హామీలకు కృషి చేస్తే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తోడ్పాటు అందిస్తామని వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కందుకూరులో విలేకర్లతో మాట్లాడుతూ కక్షలు, వేధింపులకు పాల్పడితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని, వైసీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో చేరుస్తామని టీడీపీ నాయకులు ఇచ్చిన హామీని విశ్వసించి అనేకమంది ఓట్లు వేశారని, ఆ హామీ అమలుకు తక్షణం చర్యలు చేపట్టాలని సూచించారు. కందుకూరు నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రలు తీసుకొస్తాన్న హామీని కూడా అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు.

ఎంపీ వేమిరెడ్డికి చేవూరి అభినందన



ఎంపీ వేమిరెడ్డిని అభినందిస్తున్న టీడీపీ నేత చేవూరి జనార్దన్‌రెడ్డి

జలదంకి, జూన్ 7: నెల్లూరు ఎంపీగా విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అమరావతిలో శుక్రవారం ఉదయం మండల టీడీపీ నేత చేవూరి జనార్దన్‌రెడ్డి కలసి అభినందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి కేంద్ర మంత్రి పదవి పొందాలని ఆకాంక్షించారు.

నైతిక విలువలుంటే రాజకీయ సన్యాసం చేయాలి

బిత్రగుంట, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ మండల నేతలు చేసిన సవాళ్ల మేరకు వారికి నైతిక విలువలు ఉంటే రాజకీయ సన్యాసం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, నేతలు కోడూరు వేంకటేశ్వర్లురెడ్డి, రావి విజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బోగోలు మండల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు కళ్లు నెత్తికెక్కి మండలంలోని పదహారు పంచాయతీల్లో ఏ ఒక్క పంచాయతీలోనైనా ఒక్క ఓటు టీడీపీకి మెజార్టీ వస్తే వైసీపీకి రాజీనామ చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటామని చేసిన సవాళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, రాజకీయాల్లో ఎవరికీ అధికారం శాశ్వతం కాదని తెలుసుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాండ్ర రఘురాం నాయుడు, యన్నాబత్తిన వేంకటేశ్వర్లు, యర్రం వెంకటేశ్వర్లురెడ్డి, పుట్టా సుబ్బారావు, బోగిరి ప్రభాకర్, ఆదిశేషయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహార పొట్లాల పంపిణీ

కావలిటౌన్, జూన్ 7: కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా 9వ వార్డు టీడీపీ మైనార్టీ నాయకులు మన్సూర్, ఎస్‌కే రఫీల ఆధ్వర్యంలో రైల్వే రోడ్డులోని జామియా మసీదులో శుక్రవారం పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు మేనేజింగ్ కమిటీ పూర్వ అధ్యక్షుడు ఎస్‌కే రియాజ్, టీడీపీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహీం, హజరత్, ఖమర్‌బాబు, సంధాని తదితరులు పాల్గొన్నారు.

మాలకొండకు టీడీపీ కార్యకర్తల పాదయాత్ర

వలేటివారిపాలెం/కందుకూరు, జూన్ 7 : కందుకూరు మండలం కొండకందుకూరు పంచాయతీలోని బోడిపాటివారి కొష్టాలకు చెందిన సుమారు 30 మంది టీడీపీ కార్యకర్తలు మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాని కి శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు విజయం సాధిస్తే మాలకొండకు పాదయాత్రగా వస్తామని మొక్కుకున్నట్లు వారు తెలిపారు. మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని కొబ్బరికాలు కొట్టి పూజలు చేశారు. కందుకూరు టీడీపీ కార్యాలయం వద్ద ఇంటూరి నాగేశ్వరరావును కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టీడీపీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి ఉన్నం భాస్కర్, నాయకులు ఈదర అరుణ, రెబ్బవరపు మాల్యాద్రి, చెంచురామయ్య, బోడపాటి సుధాకర్, సుబ్బారావు, మహేంద్ర, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మాలకొండకు పాదయాత్ర నిర్వహిస్తున్న బోడిపాటివారికొష్టాల టీడీపీ శ్రేణులు

టీడీపీ, జనసేన శ్రేణుల సంబరాలు

లింగసముద్రం, జూన్ 7 : కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు గెలుపొందడంతో లింగసముద్రంలో శుక్రవారం రాత్రి టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, ఉపాధ్యక్షుడు అడపా నర్సయ్య, నాయకులు కిలారి రమణయ్య, ఎస్ మహేష్, విష్ణు, యశ్వంత్ తదితరులు బాణాసంచా కాల్చుతూ, డీజే సౌండ్‌లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు రాజీ, గోపి, రవీంద్ర, బొజ్జా సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.